సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com
మంగళవారం | 19 నవంబర్ 2024 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 28
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

☞ APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, కార్తీక మాసం చవితి రా.9.00, ఆరుద్ర రా.7.00 వర్జ్యం లేదు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.24 నుంచి 9.09 వరకు తిరిగి రా.10.28 నుంచి 11.19 వరకు

## మణిపూర్‌కు మరో 50
# సీఆర్‌పీఎఫ్ కంపెనీలు

● ఈశాన్య రాష్ట్రంలో తారాస్థాయికి చేరిన ఉద్రిక్తతలు ● జాతుల ఘర్షణలో 200 మందికి పైగా మృతులు ● వేలాది మంది నిరాశ్రయులైనట్టు గుర్తింపు ● తాజా పరిస్థితిపై హెూం మంత్రి అమిత్‌షా సమీక్ష


6 లో

మణిపూర్‌లో మళ్లీ హింసాకాండ ప్రజ్వరిల్లడంతో అక్కడి పరిస్థితిపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా రెండో రోజైన సోమవారంనాడు కూడా అత్యున్నత స్థాయి భద్రతా సమావేశంలో సమీక్షిమించారు. ఈశాన్య రాష్ట్రంలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుతుండంతో భద్రతను పటిష్టం చేయాలని హోం శాఖ నిర్ణయించింది.

# మోడీ మాయలో పడొద్దు

● మహారాష్ట్రలో ఎంవీఏను గెలిపించండి ● తెలంగాణలో అమలవుతున్న పథకాలు ఇక్కడ అమలు చేపిస్తాం ● తెలంగాణలో మా ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపే 50వేల ఉద్యోగాలు ● రైతుల రుణ ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వేసి రుణ మాఫీ చేశాం ● గుజరాత్‌కు చెందిన ఇద్దరు మహారాష్ట్రను దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నారు ● మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా పుణేలో సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణలో యువతకు 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, ఎల్‌బీ నగర్ స్టేడియంలో స్వయంగా నేను నియామక పత్రాలు అందించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా పుణేలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పదకొండేళ్ల పాలన తర్వాత కూడా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక సక్సెస్ స్టోరీ లేదన్నారు.


3 లో

# బుల్డోజర్ సిద్ధంగా ఉంది


6 లో

● యోగి నోట మళ్లీ అదేమాట ● కాంగ్రెస్, జేఎంఎం నేతల ఇళ్లల్లో పెద్దఎత్తున నోట్లకట్టలు పట్టుబడ్డాయి ● ఈ సొమ్మంతా కాంగ్రెస్‌దా, ఆర్జేడీ లేదా జేఎంఎందా అని సూటి ప్రశ్న ● అందతా రాష్ట్రాభివృద్ధికి మోడీ పంపిన సొమ్ము ● రాష్ట్రాభివృద్ధి జరగాలంటే డబుల్ ఇంజన్ ప్రభుత్వం రావాలి ● జార్ఖాండ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్

జార్ఖాండ్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ప్రచారానికి చివరిరోజైన సోమవారంనాడు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మళ్లీ 'బుల్డోజర్' హెచ్చరికలు చేశారు. "బుల్డోజర్ సిద్ధంగా ఉంది" అంటూ వ్యాఖ్యానించారు. హేమంత్ సోరెన్ సారథ్యంలోని కూటమి సర్కార్ కేంద్ర నిధులను, సహజ వనరులను కొల్లగొట్టిందని, కొల్లగొట్టిన నిధులను రికవరీ చేయడానికి బుల్డోజర్ సిద్ధంగా ఉందని అన్నారు.


6 లో

## బైడెన్ చూపు మూడో ప్రపంచ యుద్ధం వైపు

● రష్యా డ్యూమా ప్రతినిధి బూటినా ● రష్యాపై దీర్ఘశ్రేణి ఆయుధాలు వాడేందుకు అమెరికా అనుమతి ● బైడెన్ కార్యవర్గం ప్రమాదకర నిర్ణయం తీసుకొందని విమర్శలు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## బీజేపీ అంటే ఏంటో ఈ
# ప్రభుత్వానికి చూపిస్తాం

● కాంగ్రెస్ వల్ల దిగజారిపోయిన రాజకీయాలు ● రాజకీయాలంటేనే అసహ్యం కలిగేలా రెండు పార్టీల తీరు ● బీఆర్ఎస్ పాలన ఎలా ఉందో.. ప్రస్తుతం కాంగ్రెస్ పాలన అలాగే ఉంది ● కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల వల్ల రాజకీయాలు దిగాజారిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో ఆయన ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ... రాజకీయాలంటే అసహ్యం కలిగేలా ఈ రెండు పార్టీల తీరు ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే తెలంగాణ సమాజం దిగజారుడు రాజకీయాలను సహించదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. గతంలో బీఆర్ఎస్ పాలన ఎలా ఉందో.. ప్రస్తుతం కాంగ్రెస్ పాలన అలానే ఉందన్నారు. బీఆర్ఎస్, బీజేపీలు ఒకటేనంటూ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. పదేళ్లు అధికారంలో ఉన్న వాళ్లకు సహకారం అందించిన వాళ్లు ఎవరంటూ ఆయన వ్యంగ్యంగా ప్రశ్నించారు.


3 లో

## సీఎం రేవంత్ సోదరుడి
# అరాచకాలు


3 లో

● పంథాలు వద్దు నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష ముఖ్యం ● 11 నెలలకే పేదల ఉసురు పోసుకుంటున్న కాంగ్రెస్ ● లగచర్ల బాధితులను వెంటనే విడుదల చేయాలని ● బీజేపీ ఎంపీ డీకే అరుణ డిమాండ్

## వచ్చే ఎన్నికల నాటికి
# బీఆర్ఎస్ ఉండదు

● తండ్రీ కొడుకులు తప్ప మరే నాయకుడు ఆ పార్టీలో ఉండరు ● టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్


3 లో

సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్య కర్తలు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో ఉన్న స్వేచ్ఛ ఏ పార్టీలో లేద న్నారు. సీఎం రేవంత్ ని వ్యతిరేకించిన అది పార్టీ కోసమే కానీ వ్యక్తి గతం కాదన్నారు.

## అంతా ఇంతే!




ఇంక మీకు హైడ్రాలో మార్పులు కనపడట్లేదా

# శ్రీవాణి ట్రస్ట్ రద్దు

● తొలి భేటీలో టీటీడీ పాలక మండలి కీలక నిర్ణయాలు ● తిరుమలలో రాజకియాలకు చెక్ ● టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన సమావేశం ● ఇకపై అన్య మతస్తులను తీసుకోరాదని టీటీడీ పాలక మండలి నిర్ణయం ● ఇప్పటికే ఉన్నవారికి వీఆర్ఎస్ లేదా ఇతర శాఖలకు బదిలీ


2 లో

టీటీడీ పాలక మండలి కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీవాణి ట్రస్టు ను రద్దు చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయం తీసుకుంది. టీటీడీ నూతన చైర్మన్ బీఆర్ నాయుడు నేతృత్వంలో సోమవారం నాడు పాలకమండలి తొలి సమావేశం జరి గింది. ఇందులో భాగంగా శ్రీవాణి ట్రస్టు రద్దు చేయాలని టీటీడీ నిర్ణయం తీసుకుంది. తిరుమలలో నేతలు రాజకీయ విషయాలు మాట్లాడటంపై నిషేధం విధించారు.

## ముగిసిన మహా ప్రచారం



6 లో

● చివరిరోజు యాడ్ వార్ ● హెూరాహెూరీగా సాగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెర

మహారాష్ట్రలో హోరాహోరీగా సాగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారం.. చివరి రోజు మరింత వేడెక్కింది. ప్రత్యర్థుల వైఫల్యాలు ఇవేనంటూ అధికార, విపక్షాలు వార్తాపత్రికల్లో ఇచ్చిన ప్రకటనల రూపంలో వార్ కొనసాగింది.

## నాగాలాండ్ అభివృద్ధిపై
# బండి సంజయ్ సమీక్ష

● విద్య, వైద్యం, వ్యవసాయం, విద్యుత్, సంక్షేమం, రవాణా, జల్ శక్తి రంగాలపై సమీక్ష ● ఎయిమ్స్ ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసి కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించాలని ఆదేశం ● పీఎం విశ్వకర్మ పథకం పట్ల ప్రజల్లో అవగాహన ● ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి ప్రధాని మోడీ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ : బండి సంజయ్

నాగాలాండ్ రాష్ట్రంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పర్యటిస్తున్నారు. నాగాలాండ్‌లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలవుతున్న కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను అధికారులతో కలిసి బండి సంజయ్ సమీక్షించారు.


వివరాలు-3లో



## మాదిగ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉండవల్లి శ్రీదేవి ప్రమాణ స్వీకారం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇంటి నుండి ర్యాలీగా బయలుదేరి మార్గమధ్యంలో భారీ జన సంద్రోహం మధ్య డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాలకు పూలమాలతో అలంకరించి నివాళులర్పించారు . అనంతరం కార్యాలయంలో పూజా కార్యక్రమం నిర్వహించి ప్రమాణ స్వీకారం చేశారు. విచ్చేసిన ప్రముఖులు మరియు కూటమి కార్యకర్తలు ఇతర తన సామాజిక వర్గ నాయకుల నుండి శుభాకాంక్షలు అందుకుని కోలాహలంగా గడపడం జరిగింది.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాల పదవీకాలంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను వివిధ పథకాలకు నవరత్నాల పేరుతో ఎస్సీలకు రావలసిన పథకాలను పూర్తిగా ఎత్తివేసి వారిని ఆర్థికంగా ఎదుగుదల లేకుండా చేశారని ప్రస్తుతం ఏర్పడిన కూటమి ప్రభుత్వం పూర్తి సహయ సహకారాలు అందించి సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా ఆయా వర్గాలకు చేరేలా నాపై నమ్మకం ఉంచి మాదిగ కార్పొరేషన్ చైర్మన్ పదవి అనే పెద్ద బాధ్యతను నా బుజ స్కందాలపై ఉంచి అట్టడుగు జీవిస్తున్న నా జాతి బిడ్డలకు ఆర్థిక భరోసా కల్పించేలా ముందు ముందు రాబోవు రోజులలో ప్రతి గ్రామాన్ని సందర్శించి న్యాయం చేస్తానని తెలిపారు.

# తప్పుడు నివేదికలు ఇచ్చిన అధికారులపై చర్యలు

- జగనన్న కాలనీలపై అసెంబ్లీలో చర్చ ● అధికారుల నివేదికలకు, వాస్తవాలకు తేడా ఉంది
- పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని స్పీకర్ సూచన ● ఇళ్ల నిర్మాణాలపై సభ్యులు తీవ్ర అసంతృప్తి ● ప్రాధాన్యత కలిగిన బిల్లుల అమోదం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జగనన్న కాలనీల్లో పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు కోరారు. అధికారుల నివేదికలకు, వాస్తవ పరిస్థితులకు చాలా తేడా ఉందని అన్నారు. తప్పుడు నివేదికలు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ సూచించారు. ఒక అధికారిపై చర్యలు చేపడితే మిగిలిన అధికారులు ఇలా చేయరని.. అధికారులు ఇలాంటి పద్ధతులు వెంటనే మానుకోవాలని ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు హెచ్చరించారు.

అసెంబ్లీ సమావేశాల ఆరో రోజైన నేడు ప్రశ్నోత్తాల కార్యక్మంలో జగనన్న కాలనీ అక్రమాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి కొలుస పార్ధసారధి సమాధానం ఇచ్చారు. ఈ సంద్భంగా జోక్యం చేసుకున్న్క్ర్ అధికారుల్పై చ్య్ తీసుకోవాల్ని ఆదేశించారు.. దీనిపై మంత్రి పార్ధ సారథి మాట్లాడుతూ...జగనన్న హౌసింగ్ ఇళ్లల్లో పూర్తి విచారణ చేయాలని సీఎం చంద్రబాబు ఇప్పటికే ఆదేశించారని తెలిపారు. జగనన్న కాలనీల్లో డిపార్ట్‌మెంట్..విజిలెన్స్ విచారణ కొనసాగుతుందని చెప్పారు. అవసరమైతే సభ్యులు సూచనలు ఇస్తే కాంట్రాక్టర్లను మార్చేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.

హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలు ముందుకు సాగడం లేదని ఎమ్మెల్యే గణ్బాబు అన్నారు. లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. హౌసింగ్ ఇళ్లా నిర్మాణాలపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

**అధ్వాన్నంగా జగనన్న కాలనీల నిర్మాణాలు: ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి**

జగనన్న కాలనీల నిర్మాణాలు అధ్వాన్నంగా ఉన్నాయని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి చెప్పారు. చిన్న వర్షాలకు ఇల్లు కూలిపోయేలా ఉన్నాయని తెలిపారు.జగనన్న కాలనీల్లో కాంట్రాక్టర్లు భారీగా అక్రమాలు జరిగాయని ఆరోపించారు. కోట్లాది రూపాయల ప్రజాధనం కాంట్రాక్టర్లు దండుకున్నారని మండిపడ్డారు.

ఏపీఎస్ ఆర్టీసీలో డ్రైవర్లు 1,275, కండక్టర్లు 789 మంది కొరత ఉందని తెలిపారు ఏపీ రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి.. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో సమాధానంగా మాట్లాడిన ఆయన ఏపీఎస్ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులు తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నాం అన్నారు.. ఈహెచ్ ఎస్ ద్వారా సదుపాయాలు అన్నీ అందడం లేదని, రిఫరల్ సరిగా జరగడం లేదని త్మ్ దృష్టికి వచ్చిందని వివరించారు.. అయితే, ఉద్యోగుల మెడికల్ ఫెసిలిటీల విషయంలో చర్యలు తీసుకుంటాం అన్నారు.. కానీ, గత ప్రభుత్వంలో బస్టాండులకు నిధులు ఇవ్వకపోవడంతో నిర్వహణ కష్టతరం అయ్యిందని.. రాబోయే రోజుల్లో బస్టాండులు ఆధునికీకరణకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.ఇక, ఆన్ కాల్ డ్రైవర్లు సరైన విధానం కాదన్నారు బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు.. ఆర్టీసీ డ్రైవర్లుగా అనుభవం లేని వారిని తీసుకురావడం వల్ల ప్రమాదాలు జరిగాయని గుర్తుచేశారు.. మరోవైపు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ గుడివాడ బస్టాండును




పునర్నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.. వర్షం కురిసిందంటే చాలు గుడివాడ బస్టాండ్ నీటమునిగిపోతోందని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన.. ఆ ఇబ్బంది మళ్లీ రాకుండా బస్టాండ్‌ను పునర్నిర్మించాలని శాసన సభలో విజ్ఞప్తి చేశారు. స్పో వివిధ అంశాల్పై స్వ్ఖలిక చ్ర జ్రిగింది.. డివిజినల్ రైల్వే యూసర్స్ కన్సల్టేటివ్ కమిటీలో ప్రతినిధిగా ఎంఎల్ఏలలో ఒకరిని ఎన్నుకోవడానికి వీలుగా అసెంబ్లీ లో ప్తిపాద్న ఉంచారు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.. దీనిపై చ్ర జ్రిపి ఓకే చెప్పారు

ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పంచాయితీరాజ్ డిమాండ్ కింద 11,846.92 కోట్ల గ్రాంట్.. గ్రామీణాభివృఎద్ధి గ్రాంట్ కింద 7949.87 కోట్ల గ్రాంటు.. అటవీ, సాంకేతిక, నైపుణ్య, పర్యావరణం కింద 687.58 కోట్ల గ్రాంట్స్ సభ ముందు ఉంచారు. దీనిపై ఎటువంటి చ్ర లేకుండానే ఆమోద ముద్ర వేశారు.

# వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రసక్తే లేదు



- గత ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థలో లక్షా 29 వేల కోట్లు అప్పులు చేసింది ● పీపీఏలు రద్దు చేయవద్దని కేంద్రం చెప్పినా ప్రభుత్వం పెడచెవిన పెట్టింది ● పీపీఏల రద్దు వల్ల పెట్టుబడులు వెనక్కి వెళ్తాయన్నా గత సర్కారు వినలేదు
- వైసీపీ హయాంలో మోగావాట్ విద్యుత్ కూడా ఉత్పత్తి చేయ్లేదు ● విద్యుత్ వ్యవస్థను గాడిన పెట్టేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది ● గృహ విద్యుత్ వినియోగదారులపై అదనపు భారంపై మండలి ప్రశ్నోత్తరాల సమయంలో సమాధానం ఇచ్చిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వ్యవసాయం మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రసక్తే లేదని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. మండలి ప్రశ్నోత్తరాల సమయంలో దీనిపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడారు. గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల కారణంగా విద్యుత్ రంగ సంస్థలపై సుమారు రూ. 1.29 లక్షల కోట్ల భారం పడిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత పీపీఏ ల రద్దు అంశం చాలా వివాదాస్పదం అయినట్లు మంత్రి పేర్కొన్నారు. కేవలం పీపీఏ ల రద్దు కారణంగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన పారిశ్రామికవేత్తలు ఇతర రాష్ట్రాలకు తరలిపోయినట్లు పేర్కొన్నారు. నాడు జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం సరైనది కాదని కేంద్ర ప్రభుత్వం స్వయంగా లేఖ రాసిన విషయాన్ని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. ప్రతీ ఏడాది వినియోగదారుల సంఖ్య 5 నుంచి 6 శాతం పెరుగుతున్నా కానీ జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో కొత్తగా ఒక్క మెగా వాట్ విద్యుత్ ను కూడా ఉత్పత్తి చేసిన పాపన పోలేదని విమర్శించారు. విద్యుత్ వ్యవస్థను గాడిన పెట్టేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కూటమి ప్రభుత్వం గ్రీన్ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఇందు కోసం ఏకంగా రాష్ట్ర ప్రభుత్వం పాలసీ తీసుకొచ్చిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఏపీ తీసుకొచ్చిన పాలసీ కారణంగా రాష్ట్రానికి పెట్టుబడులు క్రమంగా వస్తున్నాయని అన్నారు.

గత ప్రభుత్వం తీసుకుని వచ్చిన చట్టం లోని లోపాలను సరిదిద్దే ప్రయత్నంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం (రెండో సవరణ), 2024 బిల్లు తీసుకువస్తున్నాట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఈ సవరణ వల్ల వినియోగదారులపై కొత్తగా అదనపు భారం గానీ, విద్యుత్ సుంకం కానీ విధించడం లేదని స్పష్టం చేశారు. ఈ బిల్లును వైసీపీ ప్రభుత్వం 2021 లోనే తీసుకుని వచ్చినా... సుంకం విధించే విషయంపై ఎక్కడా స్పష్టత ఇవ్వలేదని పేర్కొన్నారు.

2014లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టే నాటికి విద్యుత్ అంతరాయాలు ఏపీలో ఎక్కువగా ఉండేవని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. విద్యుత్ వినియోగానికి జరిమానాలు వేసిన విష సంస్కృతి నాడు ఉండేదని దుయ్యబట్టారు. తిరిగి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తరువాత నుంచి ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీలు పెంచకుండా పాలించిన ప్రభుత్వం తమదని మంత్రి పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు అధికారం నుంచి దిగిపోయే నాటికి ఈఆర్సీకి కేవలం రూ. 3 వేల కోట్ల మాత్రమే అప్పు ఉన్నట్లు మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత 2022-23 ఏడాదికి రూ. 6 వేల కోట్లు అప్పు ఉన్నట్లు చూపించారని పేర్కొన్నారు. దీనితో పాటు 2023-24 ఏడాదికి కూడా ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు స్పష్టం చేశారు. మొత్తంగా రూ. 17 వేల కోట్లు ప్రజలపై భారం వేయాలని వైసీపీ ప్రభుత్వం ప్రయత్నించిందని మండిపడ్డారు. వైసీపీ పాలనలో విద్యుత్ రంగం సర్వనాశనం అయ్యిందని నమ్మిన ప్రజలు వారిని 11 సీట్లకే పరిమితం చేసినట్లు విమర్శించారు.

# ఇద్దరికంటే ఎక్కువ పిల్లలున్నా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అర్హత

- పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిబంధనలు మారుస్తూ చట్ట సవరణ ● ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ చట్టాల సవరణ బిల్లు 2024 కు అసెంబ్లీ ఆమోదం ● జనాభా వృద్ధి రేటు పెంపుదలలో భాగంగానే చట్టంలో మార్పులు
- అసెంబ్లీలో బిల్లు ఆమోదం కోసం ప్రతిపాదించిన మంత్రి పొంగూరు నారాయణ




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇకపై ఇద్దరి కంటే ఎక్కువమంది పిల్లలున్నా పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే ఛాన్స్ ఉంటుంది..దీనికి సంబంధించి గతంలో ఉన్న చట్టాల్లో సవరణ చేస్తూ అసెంబ్లీ ఆమోదం తెలిపింది...ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ చట్టాల సవరణ బిల్లు 2024 కు అసెంబ్లీ ఆమోదం తెలిపింది...ఈ బిల్లును నాలుగు రోజుల క్రితమే మంత్రి నారాయణ సభలో ప్రవేశపెట్టారు..తాజాగా సోమవారం బిల్లు ఆమోదం కోసం మంత్రి నారాయణ ప్రతిపాదించిన తర్వాత ఎలాంటి చర్చా లేకుండానే ఆమోదం పొందింది...

**ఏమిటి ఈ సవరణ బిల్లు(ఏపీ మున్సిపల్ లాస్ సవరణ బిల్లు 2024)**

1960 దశకంలో జనాభా నియంత్రణలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుటుంబ నియంత్రణ పథకాలు ప్రవేశపెట్టాయి..కుటుంబ నియంత్రణలో భాగంగా తీసుకున్న నిర్ణయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో భాగంగా పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలున్న వారిని అనర్హులుగా చేస్తూ చట్టంలో సవరణలు చేసారు.1955 మున్సిపల్ కార్పొరేషన్ల చట్టంలోని సెక్షన్ 21 బి,అలాగే 1965 మున్సిపాల్టీల చట్టం లోని సెక్షన్ 13 బి లను చొప్పిస్తూ ఏపీ మున్సిపల్ శాసనాల సవరణ బిల్లు 1994ను తీసుకొచ్చారు...1994లో జరిగిన ఈ సవరణల ప్రకారం ఇద్దరికంటే ఎక్కువ మంది సంతానం కలిగిఉన్న వారు పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులు.అప్పటి నుంచి ఇదే విధానం కొనసాగుతూ వస్తుంది. అయితే గత మూడు దశాబ్దాలలో జనాభా నియంత్రణ కొరకు తీసుకున్న చర్యలతో సంతానోత్పత్తి సామర్థ్యం రేటు బాగా తగ్గిపోయింది..2001లో 2.6 నుంచి 1.5కు తగ్గిపోయింది.జనన,మరణాల నిష్పత్తిలో ఆంధ్రప్రదేశ్ బాగా వెనుకబడిపోయింది.తద్వారా జనాభా వృఎద్ధి రేటు బాగా తగ్గిపోయింది. ఇదే సమయంలో వృద్ధుల జనాభా రేటు ఎక్కువగా ఉంది...మారుతున్న సామాజిక,ఆర్థిక పరిస్థితుల దృఎష్ట్యా జనాభాను పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న ఉద్దేశంతోనే చట్టంలో సవరణలు చేయాల్సి వచ్చింది. దీని ప్రకారం గతంలో ఆయా చట్టాల్లో చేసిన సవరణలకు సంబంధించిన సెక్షన్ లను తొలగిస్తూ ఏపీ మున్సిపల్ శాసనాల చట్ట సవరణకు అసెంబ్లీ ఆమోదముద్ర వేసింది.

## వైసీపీ ఉనికిని కాపాడుతున్న
# శాసన మండలి

- నాడు వద్దన్నారు-నేడు అదే ఆధారమైంది ● అధికార పార్టీకి ధీటుగా నిలుస్తున్న వైసీపీ ● శాసన సభ కంటే మండలిలోనే రసవత్తరంగా చర్చలు
- ప్రజల సమస్యలకు లభిస్తున్న పరిష్కారం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపి ఉనికిని శాసన మండలి కాపాడుతోంది. అధికారంలో ఉన్న సమయంలో శాసన మండలి రద్దుకు అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రయత్నించారు. శాసన సభలో ఎంతో మంది మేధావులు, వైద్యులు, లాయర్లు, రైతులు, జర్నలిస్టులు ఉన్నారు. ఇంత మంది మేధావులు ఇక్కడే ఉన్నప్పుడు శాసన మండలి అవసరమా అని ప్రశ్నించారు. మండలి కోసం దాదావు రూ.60 కోట్లు ఖర్చు పెడుతున్నాం. అనవసరంగా ఖర్చు ఎందుకని మండలి రద్దుకు తీవ్రంగా ప్రయత్నించారు. అయితే ఆ తరువాత ఆయనే ఈ ప్రయత్నాన్ని విరమించు కున్నారు. అయితే అదే ఇప్పుడు ఆధారమైంది. ఒక రకంగా పార్టీ ఉనికిని కాపాడుతోందని చెప్పవచ్చు. మొన్నటి ఎన్నికలో వైసీపీ 11 అసెంబ్లీ స్థానాల్లోనే గెలిచింది. తనకు ప్రతిపక్ష హోదా ఇస్తానంటేనే సభకు వస్తానని జగన్ మొండికేశారు. మిగిలిన సభ్యులూ సభకు వెళ్లడం లేదు. దీంతో అక్కడ ప్రజల వాయిస్ వినిపించే అవకాశం లేకుండా పోయింది. దీనితో వైసీపీ సభ్యులు ప్రజల సమస్యలను పూర్తిగా వివరించడానికి మండలి ఒక వేదికగా తీసుకున్నారు. మండలిలో మొత్తం 58 సీట్లకుగాను వైసీపీకి 38 మంది ఎమ్మెల్సీలు ఉన్నారు. టీడీపీకి 8 మంది, నలుగురు ఇండిపెండెంట్లు, పీడీఎఫ్ నుంచి ఇద్దరు సభ్యులు ఉన్నారు. ఆరు సీట్లు ఖాళీగా ఉన్నాయి. సంఖ్యా బలం అధికంగా ఉండటంతో వైసీపీ ఇప్పుడు అధికార పార్టీకి ధీటుగా నిలుస్తున్నది. ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియ చేస్తోంది. ఎన్నికల సమయంలో ప్రజల కు ఇచ్చిన హామీల అమలులో జరుగు తున్న జాప్యానికి కారణా లేమిటని ప్రశ్నిస్తుంది. బడ్జెట్ లోని అంకెల గారడీని, శాంతి భద్రతల విషయంలో



ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతోంది. దిశ యాప్ ని రద్దు చేశారా? లేక కొనసాగిస్తున్నారా? మహిళలను కాపాడే విషయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు అనే అంశాలపై అధికార పార్టిని ప్రశ్నిస్తున్నారు. మండలి సమావేశాలు హాట్ హాట్ గా జరుగుతున్నాయి. సోమవారం నాటి సమావేశంలో దిశ యాప్ గురించి జరిగిన చర్చలో వైసీపీ సభ్యులకు సమాధానం చెప్పడానికి హోంమంత్రి వంగల అనిత అలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అదే విధంగా బెల్ట్ షావులు, ఇసుకు రీచ్ లు, ఇసుక అమ్మకాల విషయంలో వైసీపీ సభ్యులు గట్టిగానే ప్రశ్నిస్తున్నారు.

**ధీటుగా టీడీపీ :**

సంఖ్య బలం ఎక్కువుగా ఉండటంతో వైసీపీ సభ్యులు కొన్ని ప్రశ్నలు సంధించడంలో, అధికార పార్టీని ఇరకాటంలో పెట్టడంలో కొంత వరకు సఫలం అవుతున్నారు. అయితే టీడీపీ మంత్రులు సబ్జెట్ పరంగా గట్టిగానే ఉండటం, ముందుగానే ప్రిపేరు అయి రావడంతో వైసీపీ సభ్యులకు గట్టిగానే సమాధానం చెవుతున్నారు.

# శ్రీవాణి ట్రస్ట్ రద్దు

- తొలి భేటీలో టీటీడీ పాలక మండలి కీలక నిర్ణయాలు ● తిరుమలలో రాజకీయాలకు చెక్ ● టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన సమావేశం
- ఇకపై అన్య మతస్తులను తీసుకోరాదని టీటీడీ పాలక మండలి నిర్ణయం
- ఇప్పటికే ఉన్నవారికి వీఆర్ఎస్ లేదా ఇతర శాఖలకు బదిలీ

తిరుపతి: టీటీడీ పాలక మండలి కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీవాణి ట్రస్టు ను రద్దు చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయం తీసుకుంది. టీటీడీ నూతన చైర్మన్ బీఆర్ నాయుడు నేతృఎత్వంలో సోమవారం నాడు పాలకమండలి తొలి సమావేశం జరి గింది. ఇందులో భాగంగా శ్రీవాణి ట్రస్టు రద్దు చేయాలని టీటీడీ నిర్ణయం తీసుకుంది. తిరుమలలో నేతలు రాజకీయ విషయాలు మాట్లాడటంపై నిషేధం విధించారు. తిరుమలకు టూరిజం ప్యాకేజీలన్నీ రద్దు చేస్తూ పాలకమండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. బీఆర్ నాయుడు చైర్మన్‌గా ఇటీవల 25 మందితో టీటీడీ నూతన పాలక మండలిని కూటమి ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసింది. నూతన పాలక మండలి టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన అన్నమయ్య భవనంలో సోమవారం సమావేశ మైంది. అనంతరం టీటీడీ పాలక మండలి తీసుకున్న నిర్ణయాలను బీఆర్ నాయుడు వెల్లడించారు. తిరుమలలో రాజకీయ అంశాలు మాట్లాడ కుండా చర్యలు తీసుకు ంటాం. శ్రీనివాస సేతు వంతె నకు గడుణ వారధిగా నామక రణం చేయనున్నాం. తిరుమల దంపింగ్ యార్డులోని చెత్తను వచ్చే మూడు నెలల్లో తొలగించే ందుకు చర్యలు తీసుకుంటాం.



శారదాపీఠం లీజును రద్దు చేసి స్థలాన్ని టీటీడీ స్వాధీనం చేసుకుంటుంది. శ్రీవారి భక్తులకు 2 నుంచి 3 గంట ల్లోగా సర్వదర్శనం కల్పించేలా చర్యలు తీసుకుంటామని బీఆర్ నాయుడు తెలిపారు. టీటీడీలో కేవలం హిందు వులు మాత్రమే ఉండేలా చర్య లు తీసుకుంటామ న్నారు. టీటీడీలో ఉన్న అన్య మతస్తులను రాష్ట్ర ప్రభు త్వానికి అప్పగిస్తామని టీటీడీ చైర్మన్ చెప్పారు. తిరుపతి స్థానికులకు ప్తి నెలా మొద్తి మంగ్వారం శ్రీవారి దర్శ నం కల్పిం చాలని నిర్ణయం. శ్వాణి ట్రస్టు పేరును మార్చేందుకు సాధ్యాసా. ధ్యాలను పరిశీలించి వచ్చే సమావే శంలో ఒక రిపోర్టు ఇవ్వాలని ఆదేశిం చారు. నిత్య అన్న ప్రసాద భవనం మెనూలో అదృనంగా మ్రో ప్ద్దార్ధాన్ని చేర్చాలని నిర్ణ్యం. ప్రైవేటు బ్యాంకుల్లో డిపా జిట్లను వెనక్కు తీసుకుని పబ్లిక్ సెక్టార్ బ్యాంకు ల్లో డిపాజిట్ చేయా లని నిర్ణయం. ఈ అంశంపై వచ్చే సమావే శంలో చర్చిస్తామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. ఇతర రాష్ట్రాలకు చెందిన టూరిజం కార్పో రేషన్లు, ఏపీఎస్ ఆర్టీసీ , టీఎస్ ఆర్టీసీ లకు టీటీడీ కేటాయించిన శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనం (రూ.300/-) టికెట్లకు సంబంధించి అవకతవకలు జరిగా యని ఫిర్యా దులు రావడంతో పూర్తిగా పరిశీలించిన అనంతరం ఆ సంస్థలకు కోటాను రద్దు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

## కూటమివి ఆర్భాటపు ప్రకటనలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు అరికట్ట డంలో పదేళ్లుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విఫలం అవుతోందని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. గడిచిన పదేళ్లల్లో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2 లక్షల కేసులు నమోదు అయ్యాయంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చని ఆమె మండిపడ్డారు. శాసన మండలిలో ఇవాళ జరిగిన చర్చే ఇందుకు నిదర్శనమని షర్మిల అన్నారు. పదేళ్లుగా మహిళలకు రక్షణ కల్పించడంలో టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని వైఎస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో 2014 -19 మధ్య మహిళలపై దాడులు జరిగిన ఘటనల్లో 83,202 కేసులు, 2019 -24 మధ్య 1,00,508 కేసులు నమోదు అయ్యాయని శాసన మండలి సాక్షిగా ప్రజాప్రతినిధులే చెబుతున్నారని ఆమె అన్నారు. తమ పాలనలో కంటే వైసీపీ హయాంలోనే 20 శాతం ఎక్కువ కేసులు నమోదయ్యాయని టీడీపీ నేతలు చెబుతుంటే.. లేదు లేదు కూటమి అధికారం చేపట్టిన తర్వాతే రోజుకు సగటున 59 అత్యాచారాలు జరుగుతున్నాయని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారని షర్మిల చెప్పుకొచ్చారు. కూటమి, వైసీపీ నేతలు మహిళల మానప్రాణాల మీద రాజకీయాలు చేస్తున్నారని షర్మిల ధ్వజమెత్తారు. గడిచిన పదేళ్లల్లో 2 లక్షల కేసులు నమోదు అయ్యాయంటే మహిళలకు రక్షణ ఉందా? అంటూ ఆమె ప్రశ్నించారు. ఆడవాళ్లకు భద్రత కల్పించడంలో ఏపీ రాష్ట్రం ఎక్కడుందో అర్థమవుతోందని మండిపడ్డారు. మహిళలపై నేరాలు అరికట్టలేని వైసీపీ, టీడీపీలు దొందూ.. దొందేనని షర్మిల అన్నారు. ఇది నిజంగా సిగ్గుపడాల్సిన విషయమని చెప్పారు. నిర్భయ, దిశ లాంటి చట్టాలు పేరుకే తప్ప అమలుకు నోచుకోలేదని ఆమె ఆరోపించారు. చట్టాలను అమలు చేసిన దాఖలాలు ఎక్కడా కనిపించలేదంటూ ధ్వజమెత్తారు. మహిళల భద్రతకు పెద్దపీట అని ఆర్భాటపు ప్రచారాలు తప్ప..10 ఏళ్లలో ఏ ఒక్క నేరస్థుడికీ కఠిన శిక్ష పడలేదని షర్మిల విమర్శించారు. కేసులు ఛేదించాల్సిన పోలీసులను కక్ష్యసాధింపు రాజకీయాలకు వాడుకుంటున్నారని ఆమె ఆరోపించారు. పోలీసులను ఈ రెండు పార్టీలు ఏనాడూ వారి విధులు నిర్వర్తింపజేయనివ్వలేదని మండిపడ్డారు.

### నారా వారి పల్లె నుంచి తిరుగు ప్రయాణమైన
## సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లు మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు అంత్య క్రియల కార్యక్రమాల తరువాత సోమవారం



సాయంత్రం 4 గంటలకు విమానాశ్రయం నుండి తిరుగు పయనమయ్యారు. జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్, డిఐజీ షిమోషి బాజ్ పాయ్, ఎస్పీ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, చంద్రగిరి, శ్రీకాళహస్తి, పలమనేరు ఎమ్మెల్యేలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్ రెడ్డి, అమర్నాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తదితర అధికారులు , ప్రజా ప్రతినిధులు వీరికి వీడ్కోలు పలికారు.

## రామ్ గోపాల్ వర్మకు బెయిల్ నిరాకరణ



చంద్రబాబు, నారా లోకేష్, బ్రహ్మణి లపై అనుచిత పోస్టులపై ఫిర్యాదు ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సినీ దర్శకులు రామ్ గోపాల్ వర్మకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బెయిల్ నిరాకరించింది. ప్రకాశం జిల్లా మద్దిపాడులో నమో దైన కేసును కొట్టివేయాలని కోరుతూ ఆయన పిటిషన్ దాఖలు చేశారు. సోమవారం నాడు ఈ పిటిషన్ ను కొట్టివేసింది ఏపీ హైకోర్టు. అరెస్ట్ పై ఆందోళన ఉంటే బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకోవాలని హైకోర్టు సూచించింది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని మద్దిపాడు పోలీస్ స్టేషన్ లో ఆయనపై ఈ నెల 11న కేసు నమోదైంది. 2024 మార్చిలో వ్యూహం సినిమా ప్రమోషన్ లో భాగంగా చంద్రబాబు, నారా లోకేష్, బ్రహ్మణి లపై అనుచిత పోస్టులు పెట్టారని ఆరోపిస్తూ టీడీపీ మండల కార్యదర్శి రామ లింగం ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.ఈ కేసుకు సంబంధించి మద్దిపాడు పోలీసులు హైద్రాబాద్ లో వర్మకు ఈ నెల 13న నోటీసులు అందించారు. ఈ నెల 19న విచారణకు రావాలని ఆ నోటీసులో కోరారు.

### వెంకట రెడ్డి బెయిల్‌పై
## కూటమి నేతలు విస్మయం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అవినీతి అనకొండగా పేరుగాంచిన గనుల శాఖ మాజీ డైరెక్టర్ వెంకట రెడ్డికి అనతికాలంలోనే బెయిల్ లభించడం పట్ల అన్ని వర్గాలు విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. వైసీపీ ప్రభుత్వంలో ఏ అధికారిపైన



ఇంత అవినీతి ఆరోపణలు రాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆయన పరారీ అయ్యారు. పోలీస్ శాఖ ప్రత్యేక టీమ్ లుగా ఏర్పడి ఆయన్ను పట్టుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించాయి. ఎట్టకేలకు ఆయన దొరికారు. అయితే ఇప్పట్లో ఆయనకు బెయిల్ రాదని అటు కూటమి నేతలు, ఇటు అధికారుల్లోనే చర్చ జరిగింది. అయితే అనూహ్యంగా 50 రోజుల్లోనే ఆయనకు బెయిల్ లభించడం ఆసక్తికరంగా మారింది. వైసీపీ ప్రభుత్వంలో గనుల శాఖలో జరిగిన అక్రమాల వెనుక వెంకట రెడ్డి కీలకంగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తొలిగా గురి పెట్టింది వెంకట రెడ్డి పైనే. భారీ స్థాయిలో అభియోగాలు ఉన్నా.. బెయిల్ విషయంలో అభ్యంతరం చెప్పకపోవటం ఇప్పుడు ఆసక్తికరంగా మారుతోంది. ఆయనకు కండీషన్లతో బెయిల్ లభించింది. మైనింగ్ శాఖలో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అంశంలో భారీగా అవినీతికి పాల్పడ్డారనే అభియోగాలతో ఏసీబీ వెంకటరెడ్డిని అరెస్ట్ చేసింది. సెప్టెంబర్ 26న వెంకటరెడ్డి హైదరాబాద్ లో అరెస్ట్ అయ్యారు. విచారణ సమయంలో వెంకటరెడ్డి సహకరించలేదనే వార్తలు వచ్చాయి. అయినా 50 రోజుల్లోనే ఆయనకు బెయిల్ రావటం.. బయటకు వచ్చేయటం పైన ఇప్పుడు కూటమి నేతల్లో చర్చ జరుగుతోంది. తీవ్ర ఆరోపణలు ఉన్న వ్యక్తికి బెయిల్ విషయంలో న్యాయస్థానంలో అభ్యంతరం చెప్పటం.. వాదనలు వినిపించటంలో ఏం జరిగిందనేది కూటమి నేతలు ఆరా తీస్తున్నారు. బెయిల్ – విడుదల వెంకటరెడ్డి ఆరోగ్య పరమైన కారణాలతో తనకు బెయిల్ ఇవ్వాలని న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. వెంకటరెడ్డి గనుల శాఖ డైరెక్టర్ గా ఉన్న సమయంలో ఎవరి ప్రమేయం లేకుండా రూ 160 కోట్లను మళ్లించినట్లు విచారణ అధికారులు నిర్ధారించారు. వెంకటరెడ్డి చేసిన అవినీతి పైన విచారణ అధికారులు ఆధారాలు సేకరించారు. అయితే, బెయిల్ విచారణ సమయంలో వీటిని న్యాయస్థానం లో ముందుంచి బెయిల్ రాకుండా వాదనలు వినిపించటంలో విఫలమయ్యారా అనే సందేహం కూటమి నేతలు వ్యక్తం చేస్తున్నారు. వెంకటరెడ్డికి బెయిల్ మంజూరు చేయాలని పిటిషన్ దాఖలైనప్పటి నుంచి బలంగా కౌంటర్లు దాఖలు చేయలేక పోయారనే వాదన ఎక్కువగా వినిపిస్తోంది.

# రేపు వేముల వాడకు సీఎం రేవంత్

● వేములవాడ రాజన్న క్షేత్రం అభివృద్ధికి రూ.127.65 కోట్లు ● శ్రీ రాజరాజేశ్వర ఆలయ కాంప్లెక్స్ విస్తరణ, ● భక్తులకు అవసరమైన అధునాతన సదుపాయాలకు రూ.76 కోట్లు ● ఆలయం నుంచి మూలవాగు బ్రిడ్జి వరకు రోడ్ల విస్తరణకు రూ.47.85 కోట్లు ● మూలవాగులోని బతుకమ్మ తెప్ప నుంచి జగిత్యాల కమాన్ జంక్షన్ వరకు డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణానికి రూ.3.8 కోట్లు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాజన్న సిరిసిల్ల జిల్లా. ఈ నెల 20 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని వేములవాడ పట్టణాభివృద్ధికి వరాల జల్లు కురిపించనున్నారు. అదే రోజు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారు. ముఖ్యంగా వేములవాడ రాజరాజేశ్వర క్షేత్రం అభివృద్ధి కోసం రూ.127.65 కోట్లు మంజూరు చేసి, ఉత్తర్వులు జారీ చేసింది. వీటిలో శ్రీ రాజరాజేశ్వర ఆలయ కాంప్లెక్స్ విస్తరణ, భక్తులకు అవసరమైన అధునాతన సదుపాయాలకు గాను రూ.76 కోట్లు, ఆలయం నుంచి మూలవాగు బ్రిడ్జి వరకు రోడ్ల విస్తరణకు రూ.47.85 కోట్లు, మూలవాగు బతుకమ్మ తెప్ప నుంచి జగిత్యాల కమాన్ జంక్షన్ వరకు డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణానికి రూ.3.8 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేస్తారు, అలాగే కలెక్టరేట్ సమీపంలో నిర్మించిన ఎస్పీ కార్యాలయాన్ని వర్చువల్ ద్వారా ప్రారంభిస్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో వేములవాడలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



# మోడీ మాయలో పడొద్దు

● మహారాష్ట్రలో ఎంవీఏను గెలిపించండి ● తెలంగాణలో అమలవుతున్న పథకాలు ఇక్కడ అమలు చేపిస్తాం ● తెలంగాణలో మా ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపే 50వేల ఉద్యోగాలు ● రైతుల రుణ ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వేసి రుణ మాఫీ చేశాం ● గుజరాత్‌కు చెందిన ఇద్దరు మహారాష్ట్రను దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నారు ● మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా పుణేలో సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో యువతకు 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, ఎల్‌బీ నగర్ స్టేడియంలో స్వ యంగా నేను నియామక పత్రాలు అందించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా పుణేలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పదకొండేళ్ల పాలన తర్వాత కూడా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక సక్సెస్ స్టోరీ లేదన్నారు. ఈ పదకొండేళ్లలో కేంద్ర ప్రభుత్వానికి, ఇక్కడ మహారాష్ట్రలోని మహాయుతి ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక్క విజయగాథ లేదని తెలిపారు. ప్రతిసారి బాంబు పేలుళ్లు.. ఇతర కొత్త కొత్త అంశాలను ప్రధానమంత్రి మోదీ.. బీజేపీ ఎన్నికల ముందుకు తెరపైకి తెస్తున్నాయి.. చెప్పు కోవడానికి ఏం లేకనే వాటిపై ఆధారపడుతున్నారని తెలిపారు. 2014 ఎన్నికలకు ముందు రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, 2002కు ముందే దేశంలోని ప్రతి పేదవానికి ఇల్లు నిర్మిస్తామని నరేంద్ర మోడీ హామీ ఇచ్చార న్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేయకపోగా వారికి వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు. 16 నెలల పాటు రైతులు ధర్నాలు, ఆందోళనలు చేశారన్నారు. ఆ సమయంలో 700 మందికిపైగా రైతులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. దేశంలోనే అత్య ధికంగా మహారాష్ట్రలోనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటు న్నారు ఈ విషయంపై ప్రధానమంత్రి మాట్లాడరు..? అని ప్రశ్నిం చారు. నేను ఎంపీగా ఉన్నప్పుడు 2 కోట్ల ఉద్యోగాలపై లోక్‌సభలో ప్రశ్నించా అన్నారు. కేవలం 7.50 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని సమాధానం ఇచ్చారు అంటే పదకొండేళ్ల పాలనలో ఒక్క శాతం ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. రైతులు, పేదలు, ఉద్యోగాల విషయంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇచ్చిన హామీలంటిన్నిలో విఫలమైన నరేంద్ర మోదీ తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ ల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హామీలపై ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి హోదాలో తాను సవాల్ విసురుతున్నా అన్నారు. కేంద్ర మంత్రి లేదా కేంద్ర ఉన్నతాధికారి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసి తెలంగాణకు పంపాలని తెలిపారు. వాళ్లకు వివరాలు ఇస్తాం.. అవసరమైతే వారి విమాన ఖర్చులు మేమే భరిస్తామన్నారు. మేము 50 రోజుల్లో రైతుల రుణ ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వేసి రుణ మాఫీ చేశాం ప్రతి రైతు ఖాతా వివరాలు అందిస్తామన్నారు. తెలంగాణలో యువతకు 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. ఎల్‌బీ నగర్ స్టేడియంలో స్వయంగా నేను నియామక పత్రాలు అందించా అన్నారు. తెలంగాణలో మహిళలు ఎక్కడి నుంచైనా ఎక్కడి వరకైనా ఉచితంగా ప్రయణించే అవకాశం కల్పించాలన్నారు. ఇప్పటికే కోట్లాది మంది మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారని తెలిపారు. 2004లో సోనియా గాంధీ సూచన మేరకు దీపం పథకం కింద రూ.400 కే గ్యాస్ సిలిండర్..స్టవ్ కేంద్ర ప్రభుత్వం అందజేసిందన్నారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత రూ.400 గ్యాస్ సిలిండర్‌ను రూ.1200కు పెంచారన్నారు. సిలిండర్ ధర పెంపు ద్వారా పేద మహిళలు రూపాయి రూపాయి వంటింట్లో దాచుకున్న డబ్బును మోడీ చోరీ చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో పేద మహిళలకు రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం%౫% 50 లక్షల కుటుంబాలు రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం.. కావాలంటే ఆ వివరాలు అందిస్తామన్నారు.

రైతులకు 24 గంటలు ఉచిత కరెంట్ సరఫరా చేస్తున్నాం.. పట్టణాలు, పల్లెల్లో పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇస్తున్నామన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ రాష్ట్రంలోనూ రానంత ధాన్యం దిగుబడి తెలంగాణలో ఈ సారి వచ్చిందన్నారు. మొత్తం 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండింది.. ఎమ్మెస్పీకి అదనంగా రైతులకు ప్రతి క్వింటాకు మా ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తోందన్నారు. పేదలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందించేందుకు గానూ సోనియా గాంధీ నేతృత్వంలో దేశంలోనే మొదటి సారిగా రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఇప్పుడు దానిని తెలంగాణలో మేం రూ.10 లక్షలకు పెంచాం పేదల వైద్యానికి ఇప్పటి వరకు రూ.50 వేల కోట్లు తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. మా గ్యారంటీలు కచ్చితమైన గ్యారంటీలు.. మోదీ గ్యారంటీలు కాదు.. భారతీయ జుటా పార్టీ గ్యారంటీలు కాదన్నారు. తెలంగాణ ఇస్తానని సోనియా హామీ ఇచ్చారు.. ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ దెబ్బతింటదని తెలిసినా ఇచ్చారన్నారు. ఈ రోజుతో ఎన్నికల ప్రచారం ముగుస్తున్నందున మోడీ.. బీజేపీ నాయకులు రేపు హైదరాబాద్ వస్తే సచివాలయంలో కూర్చోబెట్టి నేను చెప్పిన ప్రతి అంశం వివరాలు అందజేస్తా%౫%అందులో ఏమైనా తప్పు ఉంటే క్షమాపణలు చెబుతా అన్నారు. మోడీకి పదకొండేళ్ల కాలంలో దేశంలోనూ, మహారాష్ట్రలోనూ విజయగాథలు (సక్సెస్ స్టోరీలు) ఏం లేవన్నారు.

ముంబయి దేశానికి ఆర్థిక రాజధాని%౫% మహారాష్ట్రలో రాజకీయంగా దేశంలో రెండో పెద్ద రాష్ట్రం..అటువంటి రాష్ట్రాన్ని మోదీ కోవర్ట్ ఆపరేషన్లు.. విద్రోహుల అడ్డాగా మార్చారన్నారు. చిన్న కార్యకర్త శిందేను బాలాసాహెబ్ మంత్రి వరకు తీసుకువస్తే ఆయనను ఉద్ధవ్ ఠాక్రేకు వ్యతిరేకంగా మోదీకి గులాంగా మారారని తెలిపారు. శరద్ పవార్ సొంత బిడ్డను కాదని సోదరుని కుమారుడు అజిత్ పవార్‌ను మంత్రి పదవులు ఇస్తే ఆయనను మోడీకి గులాంగా మారారని మండిపడ్డారు. అశోక్ చవాన్‌ను కాంగ్రెస్ ముఖ్యమంత్రి చేస్తే ఆయన మోదీకి గులాంగా మారారని కీలక వ్యాఖ్యలు చేశారు. ముంబయిలోని ధారావిని కబ్జా చేసేందుకు విద్రోహులైన శిందే, అజిత్ పవార్, అశోక్ చవాన్‌ను వినియోగించుకుంటున్నారని తెలిపారు. రూ.12 కోట్ల మహారాష్ట్ర ప్రజలకు ఒకటి విజ్ఞప్తి చేస్తున్నా అన్నారు. ఇది ఎన్నిక కాదు.. ఇదో యుద్ధం.. గుజరాత్‌కు చెందిన ఇద్దరు మహారాష్ట్రను దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర ప్రజలు ఆలోచించి వచ్చే ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీకి (ఎంవీఏ) ఓటు వేయాలన్నారు.

మహారాష్ట్రలో ఎంవీఏను గెలిపిస్తే తెలంగాణలో అమలవుతున్న అన్ని హామీలు మహారాష్ట్రలో అమలవుతాయన్నారు. విలేకరుల ప్రశ్నలకు సీఎం రేవంత్ రెడ్డి జవాబులు అన్నారు. మైనారిటీ రిజర్వేషన్లు చట్టపరంగా చేయాల్సినవి తెలంగాణలో మేం 4 శాతం అమలు చేస్తున్నాం.. ఇక్కడ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇక్కడ చర్చించి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. మోడీకి కేంద్రంలో పదకొండేళ్లలో విజయ గాథ లేదు.. గుజరాత్‌లోనూ లేదు.. చరిత్రలో మహారాష్ట్ర గురించి శివాజీ.. అంబేడ్కర్ తదితరుల గొప్పతానాన్ని చదువుకున్నారని తెలిపారు.ఇప్పుడు మీరు షిండే.. అజిత్ పవార్ గురించి ఏం చెప్పాలనుకుంటున్నారు..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ లో విభేదాలంటూ బీజేపీ వాట్సాప్ యూనివర్సిటీ తప్పుడు ప్రచారం చేస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలోనూ జూనియర్లు.. సీనియర్లు అని ప్రచారం చేశారన్నారు. కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్‌లోనూ అలానే ప్రచారం చేశారని తెలిపారు. చివరకు ఏమైంది..? సంక్షోభ సమయంలోనే పార్టీలోనైనా.. దేశంలోనైనా జెండా పట్టుకునేందుకు నూతన నాయకత్వం బయటకు వస్తుందన్నారు. సంక్షోభం లేకుండా మీకు కొత్త నేత రారని తెలిపారు. మోడీ.. అంబానీ, అదానీ కోసం పని చేస్తారన్నారు. ఇప్పుడు అంబానీ కూడా లేరు.. అదానీ ఒక్కరి కోసమే పని చేస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.

అదానీకి మహారాష్ట్రను పూర్తిగా దోచిపెట్టేందుకు వారు ప్రయత్నిస్తున్నారని అన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో 95 శాతానికిపైగా ప్రజలు హిందువులు.. వారు బీజేపీకి ఓటు వేయలేదు.. కాంగ్రెస్‌కు వేశారు. మహారాష్ట్రలోనూ కాంగ్రెస్‌ను ఆదరిస్తారన్నారు. మోడీ ప్రధానమంత్రి అయ్యాక కార్పొరేట్ కంపెనీల అప్పులు రూ.16 లక్షల కోట్లు మాఫీ చేశారన్నారు. అదే మేం రైతులకు రుణమాఫీ చేస్తే బీజేపీ నేతలు ప్రశ్నిస్తున్నారని తెలిపారు. పేద మహిళలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తే ఎందుకు చేస్తారని ప్రశ్నిస్తున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. పేద మహిళలకు అందించే సంక్షేమం, సహాయం తిరిగి మార్కెట్‌లోకి వస్తుందని, అది ఖర్చు కాదు పెట్టుబడి అని రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

## బీజేపీ అంటే ఏంటో
# ఈ ప్రభుత్వానికి చూపిస్తాం



● కాంగ్రెస్ వల్ల దిగజారిపోయిన రాజకీయాలు ● రాజకీయాలంటేనే అసహ్యం కలిగేలా రెండు పార్టీల తీరు ● బీఆర్ఎస్ పాలన ఎలా ఉందో.. ప్రస్తుతం కాంగ్రెస్ పాలన అలాగే ఉంది ● కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

తెలంగాణ బ్యూరోప్రతినిధి: కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల వల్ల రాజకీయాలు దిగజారిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో ఆయన ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ... రాజకీయాలంటే అసహ్యం కలిగేలా ఈ రెండు పార్టీల తీరు ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే తెలంగాణ సమాజం దిగజారుడు రాజకీయాలను సహించదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. గతంలో బీఆర్ఎస్ పాలన ఎలా ఉందో.. ప్రస్తుతం కాంగ్రెస్ పాలన అలానే ఉందన్నారు. బీఆర్ఎస్, బీజేపీలు ఒకటేనంటూ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. పదేళ్లు అధికారంలో ఉన్న వాళ్లకు సహకారం అందించిన వాళ్లు ఎవరంటూ ఆయన వ్యంగ్యంగా ప్రశ్నించారు. తనపై ఆరోపణలు చేస్తున్న వారి మాటలకు తాను స్పందించనన్నారు. లగచర్ల ఘటనపై తమ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తాను భారతీయులకు మాత్రమే గులామ్‌ను అని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. డిసెంబర్ 1 నుంచి 5 వ తేదీ వరకు బీజేపీ అంటే ఏంటో ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చూపిస్తామన్నారు. తెలంగాణలో మీ పని తీరుపై ప్రజలతోనే మాట్లాడుతామని చెప్పారు. మరోవైపు గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో.. కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలు గుప్పించింది. ఆ క్రమంలో వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ఆ పార్టీ ప్రకటించింది. కానీ వాటిని అమలు చేయడంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఘోరంగా విఫలమైందని బీజేపీ ఆరోపిస్తుంది. అందుకు నిరసనగా డిసెంబర్ 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీ నిరసన తెలపాలని నిర్ణయించింది. అందులోభాగంగా పాదయాత్రల ద్వారా నిరసన తెలపాలని పార్టీ అగ్ర నాయకత్వం స్పష్టం చేసింది. దీంతో డిసెంబర్ 1 నుంచి అన్ని నియోజకవర్గాల్లో నిరసన పాదయాత్రలు చేపట్టనున్నారు. అలాగే మూసీ పరివాహక ప్రాంతాల్లో రాత్రి వేళల్లో బస చేయాలని బీజేపీ నిర్ణయించిన విషయం తెలిసిందే. లగచర్లలో రేవంత్ రెడ్డి కుటుంబ ప్రభుత్వం నడుస్తుందని బీజేపీ ఎంపీ డీ.కే.అరుణ మండిపడ్డారు. ఒకసారి సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు వెళ్లి బెదిరించి వస్తాడన్నారు. మరోసారి రేవంత్ రెడ్డి నేరుగా బెదిరిస్తాడని చెప్పారు. పరిశ్రమకు భూములు ఇవ్వకుంటే.. జైళ్లలో ఉంటారంటూ రైతును భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు. స్వయంగా ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలోనే శాంతి భద్రతలు లేవని ఆమె పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు బిక్కుబిక్కు మంటూ ఉంటున్నారన్నారు. అయితే వారిందరికీ బీజేపీ అండగా ఉంటుందని ఎంపీ డీకే అరుణ హామీ ఇచ్చారు.

## వచ్చే ఎన్నికల నాటికి
# బీఆర్ఎస్ ఉండదు

● తండ్రీ కొడుకులు తప్ప మరే నాయకుడు ఆ పార్టీలో ఉండరు ● టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్య కర్తలు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో ఉన్న స్వేచ్ఛ ఏ పార్టీలో లేద న్నారు. సీఎం రేవంత్ ని వ్యతిరేకించిన అది పార్టీ కోసమే కానీ వ్యక్తి గతం కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కొంత నారాజ్ ఉన్నారని.. తాము మీకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. మన ప్రభు త్వంలో చేస్తున్న అభివృద్ధి పనులను ప్రతి ఒక్క కార్యకర్త ప్రజలకు వివ రించాలని సూచించారు. జనవరిలో కొంతమంది పార్టీ నాయకులకు పదవులు ఇస్తామని చెప్పుకొచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా చాటాలని అన్నారు. అధికారంలోకి వచ్చి 11 నెలల్లోనే ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీపై కుట్ర పన్నుతున్నాయన్నారు. కార్యకర్త కూడా సీఎంను కలిసే వెసులుబాటు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉందని వ్యాఖ్యానించారు. కార్యకర్తలు నారాజ్ అయితే తాము కుర్చీ దిగాల్సిందేనన్నారు. మరోసారి మనం అధికారంలోకి రావాలి.. ఢిల్లీలో రాహుల్ గాంధీ ప్రధాని కావాలి అని కామెంట్స్ చేశారు. కేసీఆర్ రాష్ట్రాన్ని ఆగం చేస్తే కాంగ్రెస్ పార్టీ రిపేర్లు చేస్తుందన్నారు. బంగారు తెలంగాణ అంటే కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారుమయం అయ్యిందని సెటైర్లు వేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో బీటలు బారుతున్నాయని.. కాంగ్రెస్ పార్టీ కట్టిన ప్రాజెక్టు 70 ఏళ్లయిన చెక్కు చెదరలేదని అన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావుకి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. మీరు పదేళ్లలో ఎంత అభివృద్ధి చేశారో చెప్పండి..మేము 11 నెలల్లో ఎంత అభివృద్ధి చేశామో చూపిస్తామని ఛాలెంజ్ చేశారు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణలో బీఆర్ఎస్ ఉండదని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# సీఎం రేవంత్ సోదరుడి అరాచకాలు

● పంతాలు వద్దు నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష ముఖ్యం ● 11 నెలలకే పేదల ఉసురు పోసుకుంటున్న కాంగ్రెస్ ● లగచర్ల బాధితులను వెంటనే విడుదల చేయాలని బీజేపీ ఎంపీ డీకే అరుణ డిమాండ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః సీఎం రేవంత్‌రెడ్డికు ఫార్మా కంపెనీలపై అంత ప్రేమ ఎందుకని బీజేపీ ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. సోమవారం సంగా రెడ్డి జిల్లాలోని సెంట్రల్ జైలు వద్దకు వెళ్లి లగచర్ల కేసులో జైలులో ఉన్న 16 మందితో బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, ఆ పార్టీ కీలక నేత లు ములాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ.. లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీకి భూమి ఇవ్వబోమని 8 నెలలుగా ఆందో ళన చేస్తున్నారని అన్నారు. బలవంతంగా భూములు లాక్కుంటామని అధికా రులు చెప్పడంతో రైతులు ఆగ్రహానికి గురయ్యారని చెప్పారు. రైతులు ప్రజాబి .ప్రాయ సేకరణను బహిష్కరించారని అన్నారు. వాస్తవంగా ప్రజాభిప్రాయ సేకరణకు రాకపోతే వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక్కరే ఎందుకు వెళ్లారని నిలదీశారు. పోలీసుల వైఫల్యంతోనే ఈ ఘటన జరిగిందని చెప్పారు. సీఎం రేవంత్ సోదరుడు అక్కడ ఉన్న రైతులను బయపెట్టారని అన్నారు. భూములు ఎలాగైనా గుంజుకుంటామని చెప్పారన్నారు. ఈ ఘటన తర్వాత రాత్రి గ్రామాల్లోకి వచ్చి పోలీసులు ఇష్టం వచ్చినట్టుగా దాడి చేశారని అన్నారు. గొడవ జరిగిన ఘటనలో కాంగ్రెస్ పార్టీ వారిని వదిలేసి మిగతా వారిని అరెస్ట్ చేశారని మండిపడ్డారు. భూములు ఇవ్వమని చెబితే సీఎం రేవంత్ స్వయంగా వెళ్లి వారిని కలిసి మాట్లాడితే బాగుండేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. కానీ ఇవన్నీ చేయకుండా భయపెట్టి దాడులు చేయించి ఇలా చేయడం కరెక్టు కాదని హితవు పలికారు. సీఎం సోదరుడు అక్కడికి వెళ్లవచ్చు కానీ తనను అక్కడికి వెళ్లకుండా ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. రైతులతో దౌర్జ న్యంగా బెదిరించి సంతకాలు పెట్టించుకుంటున్నారని ఆరోపించారు. రేవంత ్రెడ్డి సీఎం అయితే తమ నియోజకవర్గం బాగుంటుందని అనుకుంటే మీరేమో జనాలపై కక్ష కట్టారని ధ్వజమెత్తారు. ఓటేసి గెలిపించిన జనాల కంటే మీకు ఫార్మా కంపెనీ ముఖ్యమా అని ప్రశ్నించారు. సీఎం కొడంగల్ వాసి కాదు వలస వచ్చారని విమర్శలు చేశారు. మీకు నచ్చిన వారికి కంపెనీలు అప్పజెప్పడానికే ఫార్మా కంపెనీలు పెడుతున్నారా అని నిలదీశారు. వెంటనే లగచర్ల బాధితులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పంథాలు వద్దు నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష ముఖ్యమని తెలిపారు. పేదల ఉసురు పోసుకున్న కేసీఆర్ ఇంటికి పోయారని.. మీరు 11 నెలలకే పేదల ఉసురు పోసుకుంటున్నారని విమర్శించారు. సీఎం రేవంత్ అహంకారం వీడాలి.. రైతులను ఒప్పించి భూములు తీసుకోవాలని డీకే అరుణ కోరారు.

# కేసీఆర్ వల్లే పెరిగిన సాగు విస్తీర్ణం

● మాజీ ఎంపీ వినోద్ కుమార్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి పెరగడానికి, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధం లేదని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నాడని మాజీ ఎంపీ వినోద్ కుమార్ అన్నారు. ప్రాణహిత నీళ్లను వాడుకునే అవకాశాలను కాళేశ్వరం ప్రాజెక్టు కల్పిస్తోందని.. ఎల్లంపల్లి, మిడ్ మానేరు పంపింగ్ కాళేశ్వరం ప్రాజెక్టులో భాగం కాదా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏ మాత్రం అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తట్టెడు మన్ను తీయని రేవంత్ పండిన ధాన్యాన్ని తన ఖాతాలో వేసుకునే హక్కు లేదన్నారు. పంట విస్తీర్ణం భారీగా పెరగడమే ధాన్యం దిగుబడి పెరగడానికి కారణమని అన్నారు. కేసీఆర్ తీసుకున్న రకరకాల రైతాంగ అనుకూల విధానాలు సాగు విస్తీర్ణం పెరగడానికి కారణమని పేర్కొన్నారు. కేసీఆర్ కాళేశ్వరం కట్టిండు.. తమకు ఏనాడైనా నీళ్లు వస్తాయనే ధైర్యంతో రైతులు వ్యవసాయం పెంచారని అన్నారు. రేవంత్ రెడ్డి అనాలోచితంగా మాట్లాడుతున్నాడని.. మూసీకి నీళ్లు తెస్తానంటున్న రేవంత్ కాళేశ్వరం నీళ్ళే కదా తెచ్చేది అని కామెంట్స్ చేశారు. 1990 నుంచి 2014 వరకు తగ్గిన వరి పంట విస్తీర్ణం 2014 తర్వాత ఎందుకు పెరిగింది?..కేసీఆర్ రైతు అనుకూల పాలన వల్ల కాదా? అని అన్నారు. కేసీఆర్ తెచ్చిన రైతు బంధు వల్లనే రైతు లో విశ్వాసం పెరిగిందన్నారు. రైతు బంధే రైతులో ధైర్యాన్ని పెంచిందని.. యాభై యేండ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ వ్యవసాయంలో వెనక బడిందని విమర్శలు గుప్పించారు. కేసీఆర్ పదేండ్ల పాలనలోనే రైతు బాగుపడ్డారని అన్నారు. 24 గంటల కరెంటు కేసీఆర్ ఇచ్చారు కనుకే ధాన్యం దిగుబడి పెరిగిందని.. అది కొనసాగుతోందని వ్యాఖ్యానించారు. రైతు పండించిన పంటను నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేయడం కేసీఆర్ మొదలు పెట్టి రైతులో విశ్వాసం పెం చారన్నారు. గులాబీ జెండా వల్లే రైతుకు భరోసా ఇచ్చిం దన్నారు. మేడిగడ్డ బ్యారేజి ఇంత వర్షాకాలం లోనూ నిలబడిందని.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటే కుంగిన మేడిగడ్డ పిల్లర్ ను ఇప్పటికే బాగు చేసే వాళ్ళమని పేర్కొన్నారు. బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఒక్కసారైనా మేడిగడ్డ రిపేర్ గురించి కేంద్ర పెద్దలను అడిగారా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎంపీలు పది మందిని గెలిపించి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదని అన్నారు.

**ప్రజా వంచన వారోత్సవాలు :** బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ..మంత్రి సీతక్క ప్రజా పాలనా విజయోత్సవాలు జరుపుతామంటున్నారని అయితే ప్రజా వంచన వారోత్సవాలు జరుపుకోవాలని సూచించారు. లగచర్లలో గిరిజనులపై దౌర్జన్యాలు జరిగితే స్పందించని సీతక్క లేని గొప్పలు చెప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్యారంటీలు అమలు చేయనందుకు సీతక్క ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.


## CHLOROPHYLL ORGANICS

In Pursuance to the Order No 2900(E) Dated 24th October 2015 Issued by Department of Agriculture, Co-operation and Farmers Welfare Ministry of Agriculture, Govt of India. CHLOROPHYLL ORGANICS hereby notifies that it intends to introduce and sell commercially its new 100 percent Water Soluable Mixture of Fertilizers as per the specifications given below:

**LIST OF THE PRODUCTS**

| S.No | Name of the Fertiliers | Brand Name |
|---|---|---|
| 1 | 5:10:35 | IKON ARAVALI |
| 2 | 6:40:10 | IKON NILGIRI |
| 3 | 8:06:30 | IKON UDAYGIRI |
| 4 | 8:11:25 | IKON SHIVALIK |
| 5 | 9:17:21 | IKON NANDA |
| 6 | NPKS : 10:8:34:2 | IKON KAMET |
| 7 | 10:06:32 | IKON KANCHANJANGA |
| 8 | 10:09:30 | IKON KASI |
| 9 | 11:00:37 | IKON ANANYA |
| 10 | 11:33:10 | IKON TATTVA |
| 11 | 12:08:26 | IKON SHAHTRA |
| 12 | 12:10:18 | IKON UTSAV |
| 13 | 12:12:22 | IKON VAIDYA |
| 14 | 12:18:10 | IKON RITU |
| 15 | 13:40:13 | IKON GANGA |
| 16 | 15:08:27 | IKON KRIPA |
| 17 | 19:19:19 | IKON EQUAL |
| 18 | Calcium nitrate with boron 15.5:0:0:02-0.3 | IKON AHAAR |
| 19 | 0:09:46 | IKON DOODHGANGA |
| 20 | 0:40:39 | IKON VASANTH |
| 21 | 6:00:18 | IKON GRISHMA |
| 22 | 6:05:32 | IKON VARSHA |
| 23 | N10.60 :P9.30: K16.30 :MgO1.60 :CaO 13.20 | IKON SHARAD |
| 24 | 11:44:11 | IKON DAMINI |
| 25 | 13:40:11 | IKON HEMANTH |
| 26 | 14:48:00 | IKON SHITA |
| 27 | NPK 14:8:34 +4C+TE | IKON YUKTHI |
| 28 | 15:10:25 | IKON KRISHI |
| 29 | 15:22:10 | IKON VANA |
| 30 | 23:15:06 | IKON VRUKSHA |
| 31 | 5.00: 28.00: 13.00 | IKON BEEJA |
| 32 | 6.50: 12.90: 25.50 | IKON PRAKRUTI |
| 33 | 10:06:24 | IKON HARIYALI |
| 34 | 20:20:20:0.03B | IKON DHARTI |
| 35 | 30:10:10:0.03B | IKON SASYAM |
| 36 | 30:30:05:0.03B | IKON SHYAMA |
| 37 | 12:45:12:0.03B | IKON VRUTI |
| 38 | 06:24:06:0.03B | IKON PUSHTI |
| 39 | 17:08:25:0.03B | IKON SURABHI |
| 40 | 05:35:35:0.03B | IKON KSHEMA |
| 41 | 05:05:42:0.03B | IKON UDAYA |
| 42 | 10:15:30:0.03B | IKON KSHETRA |
| 43 | 25:25:25:5Mgo | IKON JEEVAKA |
| 44 | 17:30:30:5Mgo | IKON PRAANA |
| 45 | 17:17:17:3Mgo :0.03B | IKON OUSHADHI |
| 46 | 11:0.37:Zn 0.7 (B) 0.3 | IKON PRANSHAKTI |
| 47 | 16:16:16 | IKON TARAKA |
| 48 | 8:05:29 | IKON KRISHNAMRUTHA |
| 49 | 9:40:09 | IKON VARDHINI |
| 50 | 11:00:14 | IKON POSHAKA |
| 51 | 18:18:18 | IKON JEEVANU |
| 52 | 15:15:15 | IKON DHARAPOSH |
| 53 | 14:14:14 | IKON AMRUTDHARA |
| 54 | 0:28:28 | IKON UDBHAV |
| 55 | 6.5:44.6:6.5 | IKON KARSHIKA |
| 56 | 24.24.0 | IKON MARUTHI |
| 57 | 0:00:50 | IKON CHENAB |
| 58 | 0:00:52 | IKON RIDDHI |
| 59 | 00:24:15+1 | IKON SHIKAR |
| 60 | 0:37:37 | IKON TRISHUL |
| 61 | 00:40:20 +1Mg | IKON VINDHYA |
| 62 | 00:42:47 +Fe | IKON SATPURA |
| 63 | 00:43:30 +1Mg | IKON KAILASH |
| 64 | 0:48:47 | IKON DODABETTA |
| 65 | 0:52:34 | IKON GUMTI |
| 66 | NPK 00:60:20 | IKON PRANHITHA |
| 67 | 01:00:30 +1Mg | IKON KUDREMUKH |
| 68 | 03:00:40 +1Mg | IKON PALANI |
| 69 | 3:37:37 | IKON CHANDRASHILA |
| 70 | 5:15:33 | IKON MIKIR |
| 71 | NPK 06:12:36 +4S+0.3B+TE Cotton | IKON KARPASA |
| 72 | 8:32:16 | IKON AMRA |
| 73 | 08:16:24 +10CaO | IKON KADAMBA |
| 74 | 8:16:39 | IKON ASHOKA |
| 75 | 08:24:16 +10CaO | IKON JAMBU |
| 76 | 08:24:24 +4MgO+6S | IKON BILVA |
| 77 | 9:28:14 | IKON VATA |
| 78 | 09:08:28 +1Mg | IKON PALASHA |
| 79 | 0:16:16 | IKON ARJUNA |
| 80 | NPK 10:05:26 | IKON SAPTAPATRNA |
| 81 | NPK 10:08:30 | IKON TINDUKA |
| 82 | 10:05:30 | IKON DHAVA |
| 83 | NPK 10:05:40+2.5S+0.2B+TE Potato | IKON ALOOKAMIKON |
| 84 | NPK 10:30:20 +0.1B +TE Sugarcane | IKON IKSHU |
| 85 | 10:26:26 | IKON ASHVATTA |
| 86 | 10:40:10+ QPS | IKON BAKULA |
| 87 | 10:54:10 | IKON CHANDAN |
| 88 | 10:54:10 +1Mg | IKON SHAKA |
| 89 | 12:06:22+12CaO | IKON HORTI III |
| 90 | 12:08:24 :10CaO | IKON KSHIRA |
| 91 | 12:11:18 | IKON PRAKASHA |
| 92 | 12:11:18 +1Mg | IKON TRIDOSHA |
| 93 | NPK 12:61:00 | IKON VISHWAJEET |
| 94 | 13:12:19 | IKON TOMATO II |
| 95 | 14:35:14 | IKON SATTHA |
| 96 | 15:28:06 | IKON TRIRASA |
| 97 | 15:05:10 +1Mg | IKON SWASTHYA |
| 98 | 15:05:30 +3MgO | IKON VAYUMAYA |
| 99 | 15:08:35 | IKON RITUSHAKTI |
| 100 | NPK 15:10:30+4S+TE Solanacae | IKON MARICHIKA |
| 101 | 15:15:30 | IKON FRUTTA |
| 102 | 15:25:10+0.1B+8S | IKON CANE II |
| 103 | 16:15:00 | IKON SAMPANNA |
| 104 | 17:14:09 | IKON TOMATO I |
| 105 | 18:46:00+1Mg | IKON VARDHAN |
| 106 | 20:00:30 | IKON HASTHINA |
| 107 | 20:15:11 | IKON ANU |
| 108 | 20.20.20 | IKON SAMANA |
| 109 | 21:07:14 +3MgO | IKON PALLAVA |
| 110 | 21:21:21 +1Mg | IKON PADMA |
| 111 | 24:24:16 | IKON PRABHA |
| 112 | 28:28:28 | IKON URJA |
| 113 | 28:28:00 | IKON MAYA |
| 114 | 30:10:10 | IKON PENNA |
| 115 | NPK 6:0.37:16 | IKON AKARSANA |
| 116 | 6:34:16 | IKON JANANA |
| 117 | 07:11:37 +3MgO | IKON SADHAKA |
| 118 | 9.8.28 | IKON VIPAKA |
| 119 | 20:20:20:0.02B | IKON SVASANA |
| 120 | 13:40:13:0.02B | IKON DRAVANA |
| 121 | 0:37:37:0.02B | IKON VILYANA |
| 122 | 30:10:10:0.02B | IKON BALA |
| 123 | 10:54:10:0.02B | IKON VAHNI |
| 124 | 05:15:45:0.02B | IKON ATMIKA |
| 125 | 15:05:30:2Mg :0.02B | IKON NAVAJIVA |
| 126 | 08:44:08:03Mg :4.8S | IKON ASHWA |
| 127 | 16:00:09:19S | IKON GANDHAK |
| 128 | 15:25:10:8S :0.1B | IKON DATHUMANI |
| 129 | 0:44:29:2S:0.3B | IKON PUSHPADATHU |
| 130 | 06:12:36:01Zn | IKON TAMRAKA |
| 131 | 12:0:35:01Zn :0.3B | IKON DHATU |
| 132 | 12-0-42-0.7Zn -0.3B | IKON SARIKA |
| 133 | 10:40:20+TE | IKON NARMADA |
| 134 | 10:20:40+TE | IKON TAPI |
| 135 | 10:00:40+TE | IKON SINDHU |
| 136 | 03:00:40+TE | IKON MAHI |
| 137 | 0:24:18 | IKON PURNA |
| 138 | 00:24:15+TE | IKON YAMUNA |
| 139 | 15:05:30+TE | IKON KAVERI |
| 140 | 09:27:18+7.5S+TE | IKON FLORE |
| 141 | 10:54:10+TE | IKON DURGA |
| 142 | 05:15:45+TE | IKON SUTLEJ |
| 143 | 13:01:00 | IKON MEGHNA |
| 144 | 13:00:45 | IKON SURMA |
| 145 | 17:44:00 | IKON KAMLA |
| 146 | 00:40:20+TE | IKON KOSI |
| 147 | 00:20:40+TE | IKON DHATRI |
| 148 | 21:21:21+TE | IKON BAGMATI |
| 149 | 12:12:36+TE | IKON GODAVARI |
| 150 | 15:45:10+TE | IKON KRISHNA |
| 151 | 10:15:10+TE | IKON SARADA |
| 152 | 03:20:40+TE | IKON SABARI |
| 153 | 00:00:50+17.5S | IKON KALIUM |
| 154 | 12:11:18+TE | IKON ARANI |
| 155 | 18:00:07+TE | IKON BHIMA |
| 156 | 00:43:30+TE | IKON MANJRA |
| 157 | 15:05:10+TE | IKON RANGOLI |
| 158 | 01:00:30+TE | IKON INDRAVATI |
| 159 | 10:08:34 | IKON MANU |
| 160 | 10:05:36 | IKON WYRA |
| 161 | 15:25:10+TE | IKON CANE I |
| 162 | 09:08:28+TE | IKON TOMATO III |
| 163 | 11:36:24 | IKON KALI |
| 164 | 08:24:24+4MgO+6S | IKON CHLORIS |
| 165 | 16:11:32 | IKON HORTI I |
| 166 | 21:12:16+2S | IKON SOL –I |
| 167 | 14:05:32+2S | IKON SOL –II |
| 168 | 16:08:32 | IKON YAGACHI |
| 169 | 09:27:18+3MgO+3S | IKON MANDOVI |
| 170 | 1:00:20 | IKON PRALAYA |
| 171 | 0:44:44 | IKON HYKE |
| 172 | 13:05:37+3CaO | IKON HORTI II |
| 173 | 10:06:35 | IKON KUNTI |
| 174 | 15:25:10 | IKON VERDURE |
| 175 | 5:55:17 | IKON PAMPA |
| 176 | 14:00:48 | IKON VARADA |
| 177 | 0:24:00 | IKON SARYU |
| 178 | 4:28:00 | IKON MULIKA |
| 179 | 11:44:11+TE | IKON ALAKANANDA |
| 180 | 0:40:40 | IKON FENI |
| 181 | 00:00:22+18MgO+20S | IKON MAGNESIO |
| 182 | 9:19:19 | IKON BHADRA |
| 183 | 20:16:17 | IKON BANANA I |
| 184 | 11:18:23 | IKON BANANA II |
| 185 | 12:00:38 | IKON BANANA III |
| 186 | 3:14:08 | IKON CHILLI I |
| 187 | 20:17:17 | IKON CHILLI II |
| 188 | 15:15:13 | IKON CHILLI III |
| 189 | 10:05:31 | IKON CHILLI IV |
| 190 | 17:00:32 | IKON CHILLI V |
| 191 | 8:20:16 | IKON CITRUS I |
| 192 | 22:05:18 | IKON CITRUS II |
| 193 | 5:05:30 | IKON CITRUS III |
| 194 | 8:21:21 | IKON POME I |
| 195 | 6:45:06 | IKON POME II |
| 196 | 8:06:38 | IKON POME III |
| 197 | 20:20:20 +0.1Zn | IKON VIKAS |
| 198 | 14:00:35 | IKON UNNATI |
| 199 | 12:50:12+0.2B | IKON ANKURA |
| 200 | 00:37:37 +0.2B | IKON PRATIPHAL |
| 201 | 18:46:00+1MgO+1S | IKON ADHAR DAP |

In all the Grades mentioned above (a) Moisture is Maximum 0.5 per cent (by weight); (b) Total Chloride is less than 0.5 per cent (by weight); (c) Matter insoluable in water is less than 0.5 per cent (by weight); (d) Lead is less than 0.003 per cent (by weight); (e) Cadmium is less than 0.0025 per cent (by weight); (f) Arsenic is less than 0.01 per cent (by weight).

Regd. & Corporate Office
**CHLOROPHYLL ORGANICS**
Plot No:5/A/1, Sy No:148, Automotive Park, Kallakal(Vi), Manoharabad(Mdl), Medak(Dist), Telangana-502336.
e-Mail: chlorophyll.organics@gmail.com ,Customer Care: 9100164474
Visit us at: www.chlorophyllorganics.com

సూర్య
హైదరాబాద్
మంగళవారం
19 నవంబర్ 2024






suryaeditpage@gmail.com

పురుషాధిక్య సమాజంలో మనం ఉన్నాం. పురుషుల నాయకత్వంలో స్త్రీలోకం వంటింటికుందేలుగానే ఇంటికి మాత్రమే పరిమితం అవుతున్నది. అన్ని రంగాల్లో పురుషులు మాత్రమే అత్యధిక సంఖ్యలో ముందంజలో ఉంటున్నారు. వార్డు మెంబర్ నుంచి దేశ ప్రధానులు, అధ్యక్షుల వరకు పురుషులే ఉంటున్నారు. ఉద్యోగాలు, ఉపాధుల్లో కూడా పురుషులదే సింహభాగం ఉంటున్నది. పురుషులే కుటుంబం నుంచి పౌర సమాజం వరకు అంతటా మగ మహారాజులే కనిపిస్తున్నారు. సమాజం ఎదుర్కొంటున్న లింగ అసమానతలు, మహిళకు స్వేచ్ఛ ఇవ్వకపోవడం లాంటి కొన్ని సమస్యలకు ప్రధాన కారణం పురుష సమాజమే అవుతున్నపుడు వారి కోసం ఒక దినోత్సవం జరపడం సోచనీయమంటూ వాపోతున్న వారు కూడా ఉన్నారు. ఈ విచిత్ర పరిస్థితుల్లో పురుషులకంటూ ఒక దినోత్సవం కేటాయించడం కొంత ఆశ్చర్యకరంగా ఉన్నది. ప్రకృతిలో సగమైన, మన జన్మలకు కారణమైన మహిళాలోకం అసమానతల విషవలయంలో చిక్కి కొట్టుమిట్టాడుతున్న వేళ అంతర్జాతీయ పురుషుల దినం పాటించడం అసమంజసంగా ఉందని అభిప్రాయపడేవారు ఉన్నారు. ఏది ఏమయినా నవంబర్ 19న ప్రతి ఏట ప్రపంచ దేశాలు "అంతర్జాతీయ పురుషుల దినోత్సవం లేదా ఇంటర్నేషనల్ మెన్ డే" పాటించడం 1999 నుంచి ఆనవాయితీగా మారింది. అంతర్జాతీయ పురుషుల దినం వేదికగా ప్రపంచ పురుష/బాలుర సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించడం, సమాజాభివృద్ధిలో వారి

## పురుష జాతికి సమస్యలు ఉన్నాయా !

పాత్రను కొనియాడడం, వారు కుటుంబ/సమాజ/వృత్తి సంబంధ బాధ్యతలను భుజాన ఎత్తుకున్న ఎదుర్కొంటున్న కష్టనష్టాలను గుర్తు చేసుకోవడం, పలు రంగాల్లో రాణించిన పురుషులను అభినందించడం, పురుషుల ఆరోగ్య సమస్యలు, మానసిక రుగ్మతలు, అసమానతలను/వివక్షలను రూపుమాపడం, సానుకూల మేల్ రోల్ మాడల్స్‌ను సన్మానించడం, లింగ-ఆధార హింసలు లాంటి అంశాలను వివరించడం జరుగుతున్నది. ఒక తండ్రి, భర్త, ఉద్యోగి, అన్న, గురువు, మెంటర్, సైనికుడు, పైలెట్, వ్యాపారి, వినియోగదారుడు, శ్రామికుడు లాంటి అనేక పాత్రల్లో పురుష సమాజం నాయకత్వం వహించడం చూస్తున్నాం. అంతర్జాతీయ పురుష దినోత్సవం-2024 థీమ్‌గా "సానుకూల ఆదర్శ పురుషులు లేదా పాజిటివ్ మేల్ రోల్ మాడల్స్" అనబడే అంశాన్ని తీసుకు న్నారు. అంతర్జాత పురుష దినం వేదికగా ఆరు ప్రధాన అంశాలను తీసుకొని చర్చించడం జరుగుతున్నది. పురుష ఆదర్శ మూర్తులను ప్రోత్సహించడం, సమాజాభివృద్ధిలో పురుషుల పాత్రను గుర్తించడం, పురుషుల ఆరోగ్యం/శ్రేయస్సుపై దృష్టి పెట్టడం, పురుషుల/బాలుర పట్ల వివక్ష లేదా అసమానతలను రూపుమాపడం, లింగ సమానత్వాన్ని సాధించడం, ప్రపంచం ఒక సురక్షిత ప్రదేశంగా మార్చడం అనబడే ఆరు మూల స్తంభాలను ఈ వేదికగా తీసుకోవడం జరుగుతోంది. ఈ రోజున పురుషులు, మగతనం, పురుషత్వం లాంటి అంశాల గూర్చి సానుకూల సంభాషణలు ప్రచారం చేయడంతో పాటు మనకు ఇష్టమైన నాన్న, భర్త లేదా సోదరుడికి శుభాకాంక్షలు తెలియజేయడం ఆనవాయితీగా వస్తున్నది. అంతర్జాతీయ పురుషదినం రోజున సామాజిక మాధ్యమాల్లో మెన్స్‌హెల్త్, జెండర్ ఈక్వాలిటీ, మేల్‌రోల్‌మాడెల్స్, మెంటల్‌హెల్త్ లాంటి హాష్‌ట్యాగ్‌లను వాడుతూ ప్రచారం నిర్వహించవచ్చు. 1999లో ట్రినిడాడ్‌కు చెందిన జెరోమ్ తీలుక్ సింగ్ ప్రారంభించిన ఒక చిన్న కార్యక్రమం నేడు ప్రపంచ దేశాలు పాటించే స్థాయికి చేరడం హర్షదాయకం, అభినందనీయం. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో పురుషులు కుటుంబ పెద్దలుగా అనేక బాధ్యతను మోస్తూ, కష్టనష్టాలను భరిస్తూ, మానసికంగా కుంగిపోతూ, చివరకు ఆత్మహత్యలకు సహితం పూనుకోవడం చూస్తున్నాం. ఇలాంటి సంసార, ఉద్యోగ, ఉపాధి, వ్యాపార, వృత్తి, పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయడం లాంటి అనేక బాధ్యతను తన భుజాన వేసుకొని శ్రమిస్తున్న మగ మహారాజులను అభినందిస్తూ, కృతజ్ఞతలు తెలియజేద్దాం.

# అపార్ తో ఉపాధ్యాయులపై పని ఒత్తిడి

భారత కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఒకటవ తరగతి నుంచి 12వ తరగతి వరకు గల విద్యార్థులకు అపార్ నెంబర్లను కేటాయించడం కోసం ఆన్లైన్ నందు వివరాలు సేకరించే కార్యక్రమాన్ని చేపట్టింది. ఇప్పటికే విద్యార్థులకు ఆధార్ నెంబర్, ప్రభుత్వం కేటాయించిన విద్యార్థి గుర్తింపు నెంబరు, పెన్ నెంబరు కేటాయించినప్పటికీ, దేశవ్యాప్తంగా విద్యార్థికి అపార్ పేరుతో మరో నెంబర్ కేటాయించే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతున్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అపార్ నెంబర్ల కేటాయింపు కోసం తుది గడువును 2025 మార్చి 31 వరకు ఇవ్వడం జరిగింది. కానీ రాష్ట్ర వ్యాప్తంగా హడావుడి చేస్తూ అపార్ నెంబర్లు అర్జంటుగా కేటాయించాలని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్ పై అధికారులు తీవ్రమ్మైన ఒత్తిడి తెచ్చి ఆందోళనకు గురి చేస్తున్నారు. విద్యార్థులకు అపార్ నెంబరు ఆన్లైన్లో కేటాయించాలంటే విద్యార్థి జనన ధ్రువీకరణ పత్రంలో గల వివరాలకు, ఆధార్ నందు ఉన్న వివరాలకు, పాఠశాల అడ్మిషన్ రికార్డులో గల వివరాలకు సరిపోవాలి. ఈవిధంగా మూడింటి వివరాలు సరిగ్గా సరిపోతేనే అపార్ నెంబర్లు జనరేట్ అవుతున్నాయి. ఈ మూడింట్లో విద్యార్థుల వివరాలు సరిపోనప్పుడు ఆ విద్యార్థికి ఆన్లైన్లో అపార్ నెంబరు కేటాయింపబడటం సాధ్యం కావడంలేదు. అసలు సమస్య అంతా ఇక్కడే ఏర్పడుతున్నది. ఈ సమస్యలను ఆన్లైన్ సాఫ్ట్వేర్ నందు సరిదిద్దవలసిన రాష్ట్ర విద్యాశాఖ ఆ పని చేయకుండా కిందిస్థాయి మండల విద్యాశాఖ అధికారులు, ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ పై ఒత్తిడి తెస్తున్నది. బోధనా సమయాన్ని వీటికోసం వెచ్చించడంతో విద్యార్థుల బోధనకు ఆటంకం ఏర్పడుతున్నది. విద్యార్థులు తరగతి బోధనకు దూరమై గ్రామ సచివాలయాలు, ఆధార్ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. వీరితో పాటు ఉపాధ్యాయులను కూడా పాఠశాలలు నుంచి సచివాలయాలకు వెళ్లి పుట్టిన రోజు ధృవపత్రాలు వచ్చే విధంగా చూసే బాధ్యతను విద్యా శాఖ అధికారులు ఉపాధ్యాయులపై పెట్టారు. ఒకవైపు పదవ తరగతి పరీక్షల నామినల్ రోల్స్ తయారీలో ప్రధానోపాధ్యాయులు బిజీగా ఉన్నారు. మరోవైపు అపార్ తో అపారమైన లాభాలు ఉన్నాయని అధికారులు చెబుతుండటంతో రాత్రి పగలు తేడా లేకుండా అదే పనిగా పనిచేస్తున్నారు. ఇవేవీ పట్టించుకోని జిల్లా,రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ప్రధానోపాధ్యాయులతోనూ, మండల విద్యాశాఖ అధికారులు తోను వెబెక్స్ మీటింగులు పెట్టి ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులుపై తీవ్ర ఒత్తిడి చేయడం జరుగుతున్నది. ఇదంతా విద్యాబోధనకు ఆటంకంగా మారింది. దీన్ని తగ్గించాలని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేయడం జరుగుతున్నది. ఒకవైపు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బోధనేతర పనులను ఉపాధ్యాయులకు అప్ప చెప్పమని చెబుతున్న, జిల్లా రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఇటువంటి బోధనేతర పనులు ఉపాధ్యాయులకు అప్పగించడం జరుగుతూనే ఉంది. ప్రస్తుత నియమ నిబంధనల ప్రకారం ముందుగా జనన ధ్రువపత్రంలో గల తప్పులను సరి చేయడానికి ఆయా విద్యార్థులు గ్రామ సచివాలయంలో నాన్ అవైలబిలిటీ సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. దానిని మండల స్థాయిలో తహసీల్దార్, డివిజన్ స్థాయిలో ఆర్డిఓ అనుమతి ఇవ్వాలి. తదుపరి సరి చేయబడిన జనన ధ్రువపత్రం గ్రామ సచివాలయంలో పొందడం జరుగుతుంది. దీని ఆధారంగా ఆధార్ లోని తప్పులను సరి చేయడం జరుగుతుంది. ఇదంతా జరగడానికి 15-20 రోజుల కాలం పడుతుంది. ఈ రెండింటి ఆధారంగా పాఠశాల రికార్డులను సరిచేసి అపార్ నెంబర్ పొందవచ్చు. ఇప్పటికైనా జిల్లా రాష్ట్ర విద్యాశాఖ అధికారులు కిందిస్థాయి సమస్యలను పరిశీలించి, తరగతి బోధనకు ఆటంకం లేని విధంగా తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి.

- వాసిలి సురేష్, 9494615360

# ఎడతెగని సంఘర్షణ నడుమ మణిపూర్ ప్రజలు

■ ఘర్షణలలో తప్పిపోతున్న మహిళలు, చిన్నారులు ■ సరిహద్దు నదిలో శవాలుగా తేలుతున్నవారెందరో
■ పలువురు ఎమ్మెల్యేల నివాసాలపై నిరసనకారుల దాడి ■ పలు జిల్లాలో కొనసాగుతున్న జిల్లాలలో కర్ఫ్యూ
■ ఇరవై నెలలుగా అతలాకుతలమవుతున్న ఈశాన్య రాష్ట్రం

డా. ముచ్చుకోట. సురేష్ బాబు
9989988912

నవంబర్ 11 నుంచి తప్పిపోయిన మహిళలు మరియు పిల్లలుగా భావిస్తున్న ఆరుగురు వ్యక్తుల మృతదేహాలు రాష్ట్ర సరిహద్దులోని నది నుండి స్వాధీనం చేసుకున్నట్లు ధృవీకరించని నివేదికల తర్వాత మణిపూర్‌లోని ఇంఫాల్ లోయ శనివారం భయంకర వాతా వరణం నెలకొంది. రాష్ట్ర రాజధాని ఇంఫాల్‌లో నిరసనకారులు వీధుల్లోకి వచ్చి, వాహనాలను తగులబెట్టి, పలువురు ఎమ్మెల్యేల నివాసాలపై దాడి చేయడంతో, గిరిజనేతర మైటీస్ ఆధిపత్యంలో ఉన్న లోయలోని ఏడు ప్రభావిత జిల్లాల్లో ప్రభుత్వం ఇంటర్నెట్ మరియు మొబైల్ డేటా సేవలను తాత్కాలికంగా నిలిపివేసింది. మరియు గిరిజన కుకీ-జోలు ఎక్కువగా ఉండే చుట్టుపక్కల కొండలు. ఇంఫాల్ ఈస్ట్, ఇంఫాల్ వెస్ట్ మరియు బిష్ణుపూర్ మూడు లోయ జిల్లాలలో కూడా కర్ఫ్యూ బిగించబడింది. మృతదేహాలను స్వాధీనం చేసుకోవడం, కర్ఫ్యూ విధించడం, మొబైల్ ఇంటర్నెట్ సస్పెండ్ చేయడంతో మణిపూర్‌లో హింస చెలరేగింది ఇంఫాల్‌లోని ముఖ్యమంత్రి మరియు ఎమ్మెల్యేల ఇళ్లపై నిరసనకారులు దాడి చేశారు, 'మహిళలు మరియు పిల్లలను చంపేవారిని' శిక్షించలేకపోతే నిష్క్రమించాలని కోరారుబీ ఇంఫాల్ ఈస్ట్, ఇంఫాల్ వెస్ట్, బిష్ణుపూర్‌లో కర్ఫ్యూ విధించారు. ఇటీవలి మణిపూర్‌లో హింసాత్మక ఘర్షణలు మరియు రక్తపాతం కొనసాగడం తీవ్రంగా కలవరపరిచే అంశం, ప్రపంచమంతా తిరిగొచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ మణిపూర్ రాష్ట్రాన్ని సందర్శించి అక్కడ శాంతిని పునరుద్ధరించే పని చేపట్టకపోవడం దిగ్భ్రాంతిని కలిగించే అంశం. .

ఇరవై నెలలుగా ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌లో వివాదం నెలకొంది. 2023 మే ప్రారంభం నుంచి, హింస, స్థానభ్రంశం, ప్రాణ నష్టం, జీవనోపాధి మరియు ఆస్తి నష్టం వంటివి సాధారణ స్థితిని దారుణంగా మార్చాయి. మే 3, 2023న, రాష్ట్ర రాజధాని ఇంఫాల్‌కు దగ్గరగా ఉన్న మణిపూర్‌లోని చురచంద్‌పూర్ పట్టణంలో మైతేయ్ కమ్యూనిటీ మరియు కుకీ తెగ మధ్య హింస చెలరేగింది. షెడ్యూల్డ్ తెగ హోదా కోసం గిరిజనేతర మైటీ ప్రజల డిమాండ్ కారణంగా ఘర్షణలకు తక్షణ కారణం చెప్పబడింది. మెయిటీస్ మరియు కుకీలు సంక్లిష్టమైన చరిత్ర,సంక్లిష్టమైన సంబంధాన్ని పంచుకుంటారు. మెయిటీలు కుకీలను బయటి వ్యక్తులు, మాదకద్రవ్యాల వ్యాపారులుగా చూస్తారు, కుకీలు రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పరిపాలనా స్థానాలను కలిగి ఉన్న మైటీలచే తమను తాము అట్టడుగున ఉంచుకున్నట్లు చూస్తారు. కొన్నేళ్లుగా రెండు వర్గాల మధ్య అనేక గొడవలు జరుగుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా విస్తరించిన ప్రస్తుత అల్లర్లు ప్రజల ఆరోగ్యం, జీవనోపాధి, విద్యపై తీవ్ర పరిణామాలను కలిగి ఉన్నాయి. 20 నెలలపాటు రక్తసిక్తమైన సంఘర్షణలో చిక్కుకున్న రాష్ట్రంలో హింస మళ్లీ పుంజుకుంది. జాతి ఉద్రిక్తతలు మణిపూర్‌ను బహిరంగ యుద్ధ ప్రాంతంగా మార్చాయి. అశాంతిని అరికట్టడానికి పోరాడుతున్న అధికారులు కర్ఫ్యూ, ఇంటర్నెట్ బ్లాక్‌అవుట్‌ను మళ్లీ విధించారు. ఇరవై నెలలు కొనసాగింపు రెండు రోజులుగా మణిపూర్‌లో ఘోరమైన జాతి హింస పుంజు కుంది. అశాంతిని అణిచివేసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ ఉద్యోగాల కేటా యింపు మరియు భూమిని కొనుగోలు చేసే హక్కుకు హామీ ఇచ్చే ప్రత్యేక హోదాను అందుకుంటామని మైతేయి వాదనపై మైతీ మరియు కుకీ అనే రెండు గ్రూపుల మధ్య వివాదం రాజుకుంది. అశాంతిలో 300 మందికి పైగా మరణించారు మరియు కనీసం 80,000 మంది నిరాశ్రయులయ్యారు. హింస చెలరేగడంతో, గ్రామాలు తగులబెట్టడం లైంగిక వేధింపుల నివేదికలు విస్తృతంగా వ్యాపించడంతో, భారత సైన్యం ప్రవేశించి, రాష్ట్రాన్ని రెండు గ్రూపుల మధ్య పహారా కాస్తుంది.

"ప్రజల అభిరుచులను" రెచ్చగొట్టడానికి సోషల్ మీడియాను ఉపయోగించగల "వ్యతిరేక ఎలిమెంట్స్" అడ్డుకోవడానికి ఇంటర్నెట్ సదుపాయాన్ని నిలిపివేసినట్లు మణిపూర్ ప్రభుత్వం తెలిపింది. మణిపూర్ జనాభాలో 53 శాతం ఉన్న ప్రధానంగా మణిపూర్ లోయలో నివసించే మెయిటీ కమ్యూనిటీని ఎస్టీ జాబితాలో చేర్చాలనే డిమాండ్ అశాంతిని నెలకొల్పింది. కానీ అది కారణం మాత్రమే. అంతర్లీనంగా ఉన్న కోపం, చాలా కాలం పాటు తెగల మధ్య వైరుధ్యం అన్నీ కలిసి మణిపూర్‌లో రావణకాష్ఠంకి దారితీసింది. రాష్ట్రంలోని కొండ ప్రాంతాలలో రిజర్వ్ చేయబడిన రక్షిత అడవులపై ప్రభుత్వం యొక్క నిర్బంధానికి మాత్రమే కాకుండా, కుకీల హింసకు



గురవుతున్న భావనతో కూడా ముడిపడి ఉంది. మయన్మార్‌లోని సరిహద్దుకు ఆవల ఉన్న ఒకే జాతికి చెందిన అనేక మంది చిన్‌లు, హింస నుండి పారిపోతూ భారతదేశంలోకి ప్రవేశించారు అక్రమ వలసదారులు అని పిలవబడే వారిపై ప్రభుత్వం కఠినమైన వైఖరి కుకీలకు కోపం తెప్పించింది, వారి బంధువులు. మణిపూర్‌లోని కొండల్లోని రిజర్వ్‌డ్ రక్షిత అటవీ ప్రాంతాలను గిరిజన సంఘాలు ఆక్రమించడాన్ని వ్యతిరేకిస్తూ బిజెపి ముఖ్యమంత్రి కఠినమైన వైఖరి వివిధ కారణాల వల్ల వచ్చింది, కొండల్లో అనేక ఎకరాల భూములు గసగసాల సాగుకు ఉపయోగించబడుతున్నాయి. కుకి ప్రజలందరికీ వ్యతిరేకంగా "డ్రగ్ లార్డ్స్" అనే పదాన్ని ఉపయోగించడాన్ని కూడా తప్పుబట్టింది. మణిపూర్‌లో భూమిపై తీవ్రమైన ఒత్తిడి ఉంది. గిరిజన గ్రామాలలో జనాభా పెరగడంతో, వారు తమ చారిత్రక మరియు పూర్వీకుల హక్కుగా భావించే చుట్టుపక్కల అటవీ ప్రాంతాలకు వ్యాపిస్తున్నారు. దీన్ని ప్రభుత్వం వ్యతిరేకిస్తోంది. అదే సమయంలో, లోయలలో నివసించే మెయిటీలు, కొండ ప్రాంతాలలో స్థిరపడటానికి లేదా భూమిని కొనుగోలు చేయడానికి అనుమతించనందున కోపంతో ఉన్నారు, గిరిజన ప్రజలు లోయలలో భూమిని కొనుగోలు చేయవచ్చు. కొత్త గ్రామాలను ఎలా గుర్తించాలనే దానిపై ప్రభుత్వానికి అసలు విధానం లేదు. అలాగే మణిపూర్‌లో పారదర్శకమైన అటవీ విధానం లేదు. దీంతో సొంత పార్టీలోనే దుమారం రేగింది. ఇంఫాల్ లోయలోని తిరుగుబాటుదారులు శిబిరాల్లో చేరితే మైతీ, గిరిజన వర్గాల మధ్య పూర్తిస్థాయి సాయుధ పోరాటంగా సంక్షోభం తీవ్రరూపం దాల్చుతుందనే భయాల మధ్య సైన్యం, అస్సాం రైఫిల్స్ ఫ్లాగ్ మార్చ్‌లను కొనసాగించడంతో శనివారం యుద్ధవాతావరణం నెలకొంది. ఇదే సమయంలో భారత్-మయన్మార్ సరిహద్దుల్లో అస్థిర పరిస్థితి నెలకొంది. మణిపూర్‌లో సాధారణ స్థితిని పునరుద్ధరించడానికి జరుగుతున్న ప్రయత్నాలకు ఇది హానికరం అని భద్రతా వర్గాలు వెల్లడించాయి. మైతీలైనా, కుకీలైనా అందరూ ఒకే రాష్ట్రానికి చెందిన వారు. శాంతి నెలకొంటేనే సమాజం ముందుకు సాగుతుంది

# నాయకులు మాట్లాడే మాటల పద్దతి మారాలి

■ ప్రత్యర్థులను ఇష్టమొచ్చినట్లు బూతులు తిడుతున్న నేతలు ■ మీడియాలో ప్రసారం అవుతుందని తెలిసినా ఆగని నోటి దురదలు ■ శాసనసభలలోనూ శృతి మించుతున్న పదజాలాలు
■ రాయలేని భాషలో మాట్లాడటం ఆందోళన కరం
■ వ్యక్తిగత దూషణలు, అవాకులు, చవాకులు నిత్య కృత్యం

డాక్టర్. ఎస్. విజయ భాస్కర్.,
9290826988

మన దేశంలో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో అధికార, ప్రతిపక్ష నాయకులు మాట్లాడే పద్ధతిని మార్చుకోవాలి. ప్రజలు ఎన్నికల ద్వారా ఎన్నుకొని చట్టసభలకు పంపితే నాయకులు తమ ప్రత్యర్థులను ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు. శాసనసభలో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా విలేకరుల సాక్షిగా ప్రత్యేక ప్రసారం అవుతుందని తెలిసినా శాసన సభ సభ్యులు, మంత్రులు, పూర్వ మంత్రులు అని చూడకుండా శాసన సభ సమావేశాలలో ప్రసంగిస్తూ ఒకరు ఆఫ్ నాలెడ్జ్ అనడం కేకలు వేయడం బల్లలు చరచడం గొడవ చేయడం వెంటనే మరొకరు అసలు నాలెడ్జే లేదనడం ఆందోళన కరమైన విషయం. సాలె,డొక్లే , ఢిల్లీ గులాం,చీటర్, కబ్జాదారుడు, బ్రోకర్ జోకర్ సన్యాసి, బొందపెడతం, తాట తీస్తా ,పొరంబొకు వెధవలు,సైతానులు నరకుతం,చంపుతం, మేమెంటో తెలిసేలా చేస్తాం, బస్తీ మే సవాల్, .అంటూ తొడలు కొట్టడం, భుజాలు చరచడం, చూపుడు వేలు చూపిస్తూ సవాళ్లు విసరడం, పదిహేను నిమిషాల సమయం ఇస్తే ఒక వర్గం వారిని అంతం చేస్తాం, సనాతన ధర్మం మేం తలచుకుంటే పది నిమిషాలు చాలు అంతం చేయడానికి, ఇంకా ప్రజాస్వామ్యంలో మాట్లాడుకోలేని, ప్రజాస్వామ్య పద్ధతిలో రాయలేని భాషలో మాట్లాడటం ఆందోళనకరమైన విషయం. అధికార, ప్రతి పక్ష నాయకులు విలేకరుల సమావేశాలలో, ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, పాదయాత్రలు,ఊరెగింపులలో ఇంకా అనేక అభివృద్ధి, ఆందోళన కార్యక్రమాలలో వాడే భాష సభ్యసమాజం తలదించుకునేలా ఉంది. నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు అన్న రీతిలో మాట్లాడుతున్నారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు.

భారత దేశం సంస్కృతి, సంప్రదాయాలు కలిగిన దేశం మన ప్రజాస్వామ్యంను ప్రపంచంలోని అనేక దేశాలు ఆనుసరిస్తున్నాయి. మన దేశంలో ముఖ్యంగా తెలుగు షరాష్ట్రాలలో నాయకులు అయినంత మాత్రాన ఏమి మాట్లాడిన నడుస్తుందనే ధోరణితో వ్యవహరిస్తున్నారు. పోలీసులతో, అధికారులతో దురుసుగా మాట్లాడుతున్నారు. పోలీసులు నాయకుల మీద చర్యలు తీసుకోవడానికి జంకుతున్నారు. ధైర్యం చేసి కేసులను నమోదు చేసి దర్యాప్తు కొనసాగించాలనుకుంటే తమ పలుకుబడిని ఉపయోగించి కేసులు నమోదు కాకుండా చూసుకుంటున్నారు. కేసులు నమోదు అయిన కోర్టు ల ద్వారా బెయిల్ మంజూరు చేసుకుంటున్నారు. తర్వాత షరా మామూలే. మన దేశంలో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో రాజకీయ నాయకులే కాకుండా శాసనసభ సభ్యులు, శాసనమండలి సభ్యులు, పార్లమెంటు సభ్యులు, మంత్రులు వాడే భాష ఆందోళన కరమైన భాషగా ఉంటుంది. వ్యక్తిగత దూషణలు, ఒకరిపై ఒకరు అవాకులు, చవాకులు విసరడం, ఆరోపణలు చేసుకోవడం నిత్య కృత్య వ్యవహారం గా మారుతుంది. విమర్శ ఉండాలి. కాని సద్విమర్శ ఉండాలి. విమర్శలో కూడా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలి. గత కొంత కాలంగా నాయకులు మాట్లాడే భాష,యాసలు భీభత్సకరంగా,భయోత్పతంగా ఉంటున్నాయి. నాయకులు మాట్లాడే పద్ధతి ఈ విధంగా ఉంటే వారి అనుచరులు ఇంకా రెచ్చిపోతున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు అంతరాయం కలిగించకుండా నాయకులు మాట్లాడే పద్ధతిని మార్చుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**బూతు మాటలు మాట్లాడితేనే నాయకులా ? :** అధికార, ప్రతిపక్ష నాయకుల్లో బూతు మాటలు మాట్లాడితేనే నాయకులం అనే భ్రమలో గడుపుతున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు అనే తేడా లేకుండా బూతు మాటలు మాట్లాడితూ రాజకీయం అంటే విద్యా వంతులు, మేధావులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయులు, స్వచ్ఛందంగా ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన ఉన్నవారు అధికార, ప్రతిపక్ష నాయకులు మాట్లాడే మాటలు వాడే భాష ను చూసి భయభ్రాంతులకు గురి అవుతున్నారు. నీవు నేర్పిన విద్యే నిరుజాక్షి అంటూ మీరు మాట్లాడితే తప్పు లేదు మేము మాట్లాడితే తప్పా ! అని రెచ్చిపోయి బూతుపురాణం చదువుతున్నారు. అనేక మంది అధికార ప్రతిపక్ష పార్టీల నాయకుల మాటలు విని వాడే భాష ను అసహ్యించుకుంటున్నారు.

**ఓడిపోయిన ప్రజలదే తప్పు:** -శాసనసభ సభ్యులు గా, పార్లమెంటు




సభ్యులుగా ఓడిపోతే వారు చేసిన తప్పులను సరి చేసుకోకుండా ప్రజలు తప్పు చేశారని తమను గెలిపిస్తే సమస్యలే ఉండేవి కావని అంటున్నారు. ప్రజలు తమ పరిపాలన వలన విసిగి వేసారి కొత్త నాయ కులను ఎన్నుకున్నారనే విషయాన్ని గుర్తించలేకపోతున్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలను కార్మిక కర్షక సంఘాలను విద్యార్థి యువజన సంఘాలను ఏనాడూ కలవని నాయకులు ఇప్పుడు ఏదో అన్యాయం జరిగిందని మొసలి కన్నీరు కారుస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక,విద్యార్థి, యువజన సంఘాలకు దగ్గర అయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు. అధికార పక్షం ఏది చేసినా విమర్శన దృష్టితో చూస్తున్నారు తప్ప అధికార పక్షం చేసే ఏ పనికి మద్దతు ఇవ్వడం లేదు. ప్రజలు అధికార పక్షం ఏమి చేస్తుంది ప్రతిపక్ష పార్టీల పోషిస్తున్న పాత్రను కూలంకషంగా పరిశీలిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేయడం,దుర్భష ఉపయోగించడం, మార్ఫింగ్ చేసి లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న నాయకులపై కేసులను నమోదు చేసి జైళ్లకు పంపుతున్నారు. మహిళలపై దుర్భాషలాడిన అనుచిత వ్యాఖ్యలు చేసిన జైలు ఊచలు లెక్క పెట్టాల్సిందే అంటూ కేసులు నమోదు చేయడంతో నాయకులు గతంలో మాదిరి కాకుండా ఆచితూచి మాట్లాడుతున్నారు. నాయకులను చూసి తెలంగాణ రాష్ట్రంలోని ఒక విద్యా శాఖాధికారి విద్యా శాఖ ఉన్నతాధికారులపై బూతు మాటలు మాట్లాడితే సస్పెండ్ చేశారు. విద్యాశాఖకు పనికి రాడంటూ టర్మినెట్ ప్రమ్ ద సర్వీస్ అంటూ విధుల నుండి దూరం చేశారు. అతని బూతు పురాణం తాగుబోతు ల కంటే కూడా దిగజారుడు గా ఉండేది. ఇప్పటి నుండైనా అధికార, ప్రతిపక్ష నాయకులు మాట్లాడే మాటలు వాడే భాష ను మార్చుకొని రేపటి నాయకులకు ముఖ్యం గా విద్యార్థులకు ప్రజలకు ఆదర్శంగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# అఘాయిత్యాలు ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ

- బుగ్గన మధుసూదనరెడ్డి
9000369660

ఈ మధ్య కాలంలో అన్యం పున్యం ఎరుగని బాలికలపై అత్యాచారాల పరంపర నిరాటంకంగా కోనసాగిపోతుండటం ఈ ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ,తీవ్ర కళంకం వంటిది. మొన్నటికీ మొన్న తిరుపతి జిల్లాలో మూడున్నరేళ్ళ బాలికపై అత్యాచార ఘటనను మరువక ముందే సోమవారం నాడు మరో మైనర్ బాలికపై ఓ అత్యంత దారుణమైన ఘట్టం చోటు చేసుకోవడం అనేది ఎంతైనా తీవ్ర ఆందోళన కలిగించే విషయం. తిరుపతి జిల్లా యర్రావారిపాలెం మండలం యల్లమంద దళితవాడకు చెందిన జెడ్పి హైస్కూల్ లో పదవ తరగతి చదువుతున్న 14 ఏళ్ల బాలిక పాఠశాల ముగిసిన తరువాత ఇంటికి నడుచుకుంటూ బయలుదేరిన సందర్భంలో వెనుక వైపు నుంచి పల్సర్ బైక్ పై వచ్చిన ఇద్దరు దుండగులు బాలికను అడ్డగించడమే కాదు ఆ బాలికను పొట్టపై కాలితో తన్ని,అపై చాకుతో దాడి చేసి మత్తు మందు కలిపిన నీటిని ఆ బాలికతో తాగించి ఆ తర్వాత ముళ్లపొదల్లోకి తీసుకెళ్లి ఆ బాలికపై లైంగిక దాడికి పాల్పడటం అనేది ఎంతటి దుర్మార్గపు,కిరాతక చర్యో తలుచుకుంటేనే ప్రతి మానవతావాది హృదయం తరుక్కుపోతుంది,వారి గుండెలు జలదరిస్తాయి అనే మాట ఎవ్వరూ కాదనలేని నగ్న సత్యం. అయితే ఈ ఘోర ఉన్మాద ఘటన జరిగిన విషయం ఏమి తెలియని ఆ బాలిక తండ్రి పాఠశాల వదిలి సాయింత్రం అవుతున్న తమ కూతురు ఇంటికి రాక పోవడంతో అతను కంగారుపడి ఆ బాలిక కోసం పాఠశాల అంతా గాలించి ఎక్కడ లేకపోవడంతో వెతకడం ప్రారంభించి చివరకు గ్రామానికి సమీపంలోని ముళ్లపొదల్లోంచి మూలుగు వినిపించడం



తోనే ఏదో కీడు తమ బాలికకు జరిగిందని అనుమానించి తక్షణమే లోనికి వెళ్ళి చూసేసరికి ఆ బాలిక తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో ఉండటాన్ని చూసి ఆ బాలిక తండ్రి అత్యంత తీవ్రంగా చలించిపోయిన తీరుతెన్నులు,ఓ తండ్రిగా ఆయన పడిన ఆవేదన,ఆ బాలికకు ఎదురైనా కడు దయనీయ పరిస్థితి మరే ఆడపిల్ల తండ్రికి కూడా రాకూడదు అనే మాటలో ఎంతో వాస్తవం దాగి వుంది. అదేమాదిరి అన్యం పున్యం ఎరుగని ఆ బాలికపై ఏ మాత్రం జాలి, దయ,కరుణఅనేవి ఏ మాత్రం చూపకుండా అత్యంత అమానుషంగా, రాక్షసత్వంతో ఓ క్రూర మృగం కంటే హీనంగా వ్యవహరించిన ఆ ఇద్దరు నరరూప రాక్షసులను, కామాందులను తక్షణమే అరెస్టు చేసి అత్యంత కఠినంగా శిక్షించాల్సిన గురుతర బాధ్యత అటు పోలీసు డిపార్ట్మెంట్ వారిపై, ఇటు న్యాయ శాఖ వారి భుజస్కందాలపై ఎంతైనా వుంది.

ఏదిఏమైనా మన కేంద్ర ప్రభుత్వం వారు, న్యాయ శాఖ వారు మైనర్ బాలికలపై నిత్యం జరుగుతున్న ఇలాంటి అమానుష అత్యాచార ఘటనలకు,లైంగిక దాడులకు ఎలాగైనా చెక్ పెట్టడానికి,చరమ గీతం పాడేందుకు ఎన్ని కఠినమైన చట్టాలు అమలులోకి తెస్తున్న అవి బూడిదలో పోసిన పన్నీరుగా మారిపోతుండటం ఈ యావత్ సమాజానికి సంబంధించి చాలా బాధాకరమైన విషయం. ఇలా జరుగడానికి ప్రదాన కారణం చట్టాలలో వున్న బలహీనతలు, లొసుగులే. ఎందుకంటే వీటిని ఆధారంగా చేసుకొని రేపిస్టులు తమకున్న రాజకీయ పలుకుబడి,పరపతి,డబ్బును ఉపయోగించి తమకు పడే శిక్షల నుంచి తప్పించుకొని యదేచ్ఛగా బయటపడుతుండటం కూడా ఇలాంటి క్రూర లైంగిక దాడులు పదే పదే జరుగడానికి కారణభూతమవుతున్నాయి అనే మాట అక్షర సత్యం. ఏమైనా ఇప్పటికయినా మన కేంద్ర ప్రభుత్వం వారు,పోలీసు,న్యాయ శాఖ వారు మరింతగా అప్రమత్తంగా,అత్యంత బాద్యతాయుతంగా వ్యవహరించి బాలికలపై లైంగిక దాడులకు పాల్పదే వారిలో ఏ ఒక్కరూ కూడా చట్టం నుంచి తప్పించుకోకుండా వారికి కఠిన కారాగార శిక్షలు అమలు అయ్యేలా అత్యంత చిత్తశుద్ధితో,ఎనలేని అంకిత భావంతో వారు అవిరళ కృషి చేయాల్సిన సమయం ఆసన్నమైంది. అలా చేయకపోతే మాత్రం ఆడపిల్లలను కన్న ప్రతి తల్లిదండ్రులు కూడా బడి ఈడు వచ్చిన తమ బాలికలను పాఠశాలలకు పంపించాలంటేనే తీవ్ర భయాందోళనకు గురయ్యే పరిస్థితులు ఉత్పన్నం అవ్వడం తథ్యం అనే మాట సత్య దూరం కాదు. ఎందుకంటే బాలికలపై ఇలాంటి కిరాతక,పైశాచిక చర్యలు పదే పదే జరుగడం మూలాన ఆంధ్రప్రదేశ్ రాష్టంలోని యావత్తు ప్రజలు ఇది ప్రజాస్వామ్యమా? లేక ఆరాచకస్వామ్యమా? అని తమలో తాము ప్రశ్నించుకుంటారు అనడంలో ఎలాంటి సందేహానికి తావులేదు. మానవత్వం వర్ధిల్లాలి! రాక్షసత్వం నశించాలి!జైహింద్!

## ఐటీ స్టాక్స్‌లో అమ్మకాలు.. ఏడో రోజూ నష్టాల్లో సూచీలు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నష్టాల్లో ముగిశాయి. బలహీన త్రైమాసిక ఫలితాలు, విదేశీ మదుపర్ల అమ్మకాలతో సూచీలు మరోసారి అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ముఖ్యంగా ఇన్ఫోసిస్, టీసీఎస్ వంటి ఐటీ స్టాక్స్ సూచీలను పడేశాయి. దీంతో సెన్సెక్స్ ఓ దశలో 600 పాయింట్లు కోల్పోయింది. తర్వాత కాస్త కోలుకుంది. నిఫ్టీ 23,450 వద్ద ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 77,863.54 (క్రితం ముగింపు 77,580.31) తొలుత లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 76,965.06 వద్ద కనిష్ఠాన్ని తాకింది. ఓ దశలో కాస్త లాభాల్లోకి వచ్చినప్పటికీ.. లాభాల స్వీకరణతో మళ్లీ సూచీ నష్టాలు తప్పలేదు. చివరికి 241.30 పాయింట్ల నష్టంతో 77,339 వద్ద ముగిసింది. నిఫ్టీ 78.90 పాయింట్ల నష్టంతో 23,453 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.40గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టీసీఎస్, ఇన్ఫోసిస్, ఎన్టీపీసీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. టాటా స్టీల్, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 71.67 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2596 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.




## ఎన్ఎండిసి లిమిటెడ్ డైరెక్టర్ (ప్రొడక్షన్)గా జోయ్‌దీప్ దాస్‌గుప్తా



హైదరాబాద్ : ఉక్కు మంత్రిత్వ శాఖ కింద నవరత్న హోదా కలిగిన సెంట్రల్ పీ ఎస్ యూ (ప్రభుత్వ ఎంటర్‌ప్రైజ్) ఎన్ఎండిసి లిమిటెడ్‌కు డైరెక్టర్ (ప్రొడక్షన్)గా జోయ్‌దీప్ దాస్‌గుప్తా బాధ్యతలు స్వీకరించారు. మూడు దశాబ్దాలకు పైగామైనింగ్ పరిశ్రమలో అద్వితీయమైన విశిష్టమైన కెరీర్ ఉన్న జోయ్‌దీప్ దాస్‌గుప్తా బొకారో స్టీల్ ప్లాంట్ కింద సెయిల్ జార్ఖండ్ గ్రూప్ ఆఫ్ మైన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (మైన్స్)గా పనిచేశారు, అక్కడ అతను సిస్టమ్ బలోపేతం, ఐఎస్ఓ ఆడిట్‌లు మరియు సామర్థ్య విస్తరణ ప్రాజెక్టుల విజయవంతమైన అమలులో క్లిష్టమైన కార్యక్రమాలకు నాయకత్వం వహించాడు. ఇంటర్నేషనల్ కోల్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్గా మొజాంబిక్‌లో ఐసివిఎల్ మైనింగ్ కార్యకలాపాలను పర్యవేక్షించారు, భారతీయ ప్రమోటర్ కంపెనీల సెయిల్-ఆర్ఐఎన్ఎల్‌కు కోకింగ్ బొగ్గు మరియు థర్మల్ బొగ్గు ఎగుమతి అయ్యేలా చూసుకున్నాడు. ఆస్ట్రియాలో ప్రత్యేక సాంకేతిక శిక్షణతో పాటు పారిస్‌లో అడ్వాన్స్ గ్లోబల్ టెక్నో-మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్ ద్వారా తన నైపుణ్యాన్ని మరింత మెరుగుపరుచుకున్నారు. శ్రీ జోయ్‌దీప్ దాస్‌గుప్తా యొక్క విస్తృతమైన నైపుణ్యం మరియు దూరదృష్టి గల నాయకత్వం 2030 నాటికి 100 మెట్రిక్ టన్నుల ఇనుప ఖనిజ ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవడంలో బాధ్యతాయుతమైన మరియు సుస్థిరమైన మైనింగ్ సూత్రాన్ని సమర్థించడంలో కీలకపాత్ర పోషిస్తుందని ఎన్ఎండిసి విశ్వసిస్తోంది.

## గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ సలహాదారుగా ఒవైస్ సర్మద్



హైదరాబాద్‌: గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీకి సలహాదారుగా ఒవైస్ సర్మాద్ చేరినట్లు ప్రకటించింది. సర్మద్ సుస్థిరత, శీతోష్ణస్థితి విధానం మరియు పర్యావరణ కార్యక్రమాలపై నిపుణుల మార్గదర్శకత్వాన్ని అందిస్తారు, దాని వ్యాపార కార్యకలాపాలలో సుస్థిరతను ఏకీకృతం చేయడంలో గ్రాన్యూల్స్ యొక్క నిబద్ధతను మరింత పెంచడంలో సహాయపడుతుందని ఓ ప్రకటనలతో తులిపింది.

ప్రపంచ వాతావరణ విధానం మరియు స్థిరమైన అభివృద్ధిలో మూడు దశాబ్దాల అనుభవాన్ని కలిగి ఉన్న అతను గ్రీన్ హౌస్ గ్యాస్ () ప్రోటోకాల్ స్టీరింగ్ కమిటీకి వైస్-చైర్ మరియు వాతావరణ మార్పుపై ఐక్యరాజ్యసమితి ఫ్రేమ్వర్క్ కన్వెన్షన్ మాజీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ. పదవీకాలంలో, పారిస్ ఒప్పందం అమలు మార్గదర్శకాలను పూర్తి చేయడం, గ్లాస్గో వాతావరణ సదస్సులో ఆర్టికల్ 6 ఖరారు మరియు స్థాపన వంటి కీలక అంతర్జాతీయ వాతావరణ ఒప్పందాలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు.

## వరద బాధితులకు ఐసిఐసిఐ లాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్ అండ

ICICI Lombard GENERAL INSURANCE

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వినాశకరంగా వరదలు వచ్చినపడిన నేపథ్యంలో, ప్రముఖ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీల్లో ఒకటైన ఐసిఐసిఐ లాంబార్డ్, బాధిత కుటుంబాలకు మనఃపూర్వక సంతాపాన్ని తెలుపుతూ, సవాలుగా నిలిచిన ఈ కాలంలో ఈ రాష్ట్రాల ప్రజలకి మద్దత్తుగా నిలుస్తోంది. ఈ కష్టకాలంలో, తన ఖాతాదారులు, విస్తృత సమాజ శ్రేయస్సుకు ఐసిఐసిఐ మొక్కవోని దీక్షతో కట్టుబడి వుందని ప్రకటిస్తోంది. స్థానిక అధికారులు, అత్యవసర సేవల వారికి సమాచారం అందిస్తూ భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, తమ తక్షణ అవసరాలని తీర్చుకోడానికి కీలకమైన సరఫరాలు సిద్ధంగా అందుబాటులో వుండేలా చూసుకోవాలని ప్రభావిత ప్రాంతాల్లో నివశిస్తున్న ప్రజలని మేం కోరుకుంటున్నాం. ఇలాటి ప్రకృతి విపత్తులు ఊహించని నష్టాలకి, నాశనాలకి దారితీస్తాయని ఐసిఐసిఐ లాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్ గ్రహించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో, వరదల వల్ల ప్రభావితమైన పాలసీదారులకి తక్షణ మద్దతు, సహాయం అందించేందుకుగాను, మేం ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గడ్డు కాలంలో, దిశానిర్దేశం చేసి, క్లెయిములు ఇబ్బందులు లేకుండా పరిష్కరించుకునేలా సాయపడేందుకు మా బృందం 24★7 అందుబాటులో వుంటుంది.

## జైకా-బిసిజి కాప్ 29 వద్ద ఫారెస్ట్ స్టాక్ ఆవిష్కరణ



జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ మరియు బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ కాప్ 29 వద్ద, ఫారెస్ట్ స్టాక్: ట్రాన్స్ఫార్మింగ్ ఫారెస్ట్ కన్జర్వేషన్ అండ్ మేనేజ్‌మెంట్ త్రూ డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పేరుతో తమ సంచలన నివేదికను ఆవిష్కరించాయి. ఈ చొరవ 2030 నాటికి భారతదేశంలో 18-22 బిలియన్ల డాలర్ల వార్షిక ఆర్థిక ప్రభావాన్ని ఉత్పత్తి చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంది, అటవీ సంరక్షణను బలోపేతం చేయడం, స్థిరమైన ఆర్థిక అవకాశాలను ప్రారంభించడం మరియు ప్రపంచ స్థాయిలో ప్రపంచ జీవవైవిధ్యం మరియు వాతావరణ లక్ష్యాలకు దోహదం చేస్తుంది.

అడవులు భూమి యొక్క భూభాగంలో దాదావు 31% ఆక్రమించాయి మరియు 80% భూగోళ జాతులకు నిలయంగా ఉన్నాయి. అయినప్పటికీ, అడవులు నేడు అడవుల నరికివేత, ఛిన్నాభిన్నం మరియు చట్టవిరుద్ధ కార్యకలాపాల వల్ల ఎక్కువగా ముప్పు పొంచి ఉన్నాయి. ఫారెస్ట్ స్టాక్ డిజిటల్ అవస్థాపనను సృష్టించడం ద్వారా ఈ సవాళ్లను ఎదుర్కోవడమే లక్ష్యంగా పెట్టుకుంది, ప్రభుత్వం, ప్రైవేట్ రంగం, లు మరియు స్థానిక కమ్యూనిటీలలో డేటా ఎలా నిర్వహించబడుతుందో, యాక్సెస్ చేయబడి, సమాచారం తీసుకోవడానికి ఉపయోగించబడుతోంది.

## సహజ వాయువు పైప్లైన్ల తవ్వటం నేరం



హిందూపూర్: హిందూపూర్‌లో హౌసింగ్ బోర్డ్ కాలనీకి సమీపంలో, సాయిబాబా మందిరం వెనుక వైపు, ఏజి పి ప్రథమ్ సంస్థ ద్వారా వేయబడిన సహజ వాయువు పైప్లైన్ ఇటీవల డ్రైనేజీ పైప్లైన్ను అమర్చడానికి ప్రయత్నిస్తున్న ఇంటి యజమాని నిర్వహించిన తవ్వకాల కారణముగా పాడు చేయబడింది. ప్రస్తుత చట్టాల ప్రకారం, ఐపీసీ సెక్షన్ 285 మరియు 336 కింద ఈ తరహా అనధికార నష్టాలకు 3 సంవత్సరాల జైలు శిక్ష మరియు 25 కోట్ల వరకు జరిమానా విధించబడుతుంది.

హిందూపూర్ మునిసిపాలిటీ, శ్రీ సత్యసాయి జిల్లా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్కు అధీకృత సంస్థ అయిన ఏజి పి ప్రథమ్ సంస్థ ద్వారా 32 ఎంఎం మీడియం డెన్సిటీ పాలిథిలిన్ సహజ వాయువు పైప్లైన్ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయబడ్డాయి. పైప్లైన్లో జరిగిన నష్టాన్ని కంపెనీ త్వరగా వునరుద్ధరించింది మరియు ఈ ప్రాంతంలో గ్యాస్ సరఫరాను వీలైనంత త్వరగా వునరుద్ధరించేలా చూసింది. ప్రభుత్వ చట్టం ప్రకారం, తృతీయ పక్షం తవ్వకం పనులను ప్రారంభించాలనుకుంటే, వారు 'డయల్ బిఫోర్ యు డిగ్' కాంటాక్ట్ నంబర్, 1800 2022 999 ద్వారా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లేదా సిటీ మున్సిపల్ అధికారులకు తెలియజేయాలి, 'డయల్ బిఫోర్ యు డిగ్' అనేది ఏజి పి ప్రథమ్ సంస్థ కోసం సంబంధిత టోల్-ఫ్రీ కాంటాక్ట్ నంబర్. గృహ, పారిశ్రామిక, వాణిజ్య అవసరాలు మరియు కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ రవాణా వినియోగదారుల కోసం పైప్డ్ నేచురల్ గ్యాస్ సరఫరా చేయడానికి కంపెనీ అనంతపురంలో పైప్లైన్ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసింది. రూట్ మార్కర్ల పై స్పష్టమైన వీక్షణ , హెచ్చరిక సంకేతాలు మరియు అత్యవసర సమాచార బోర్డు ఉన్నప్పటికీ, తవ్వకం పనులను పర్యవేక్షించే కాంట్రాక్టర్ త్రవ్వకాన్ని ప్రారంభించే ముందు ఏజి పి ప్రథమ్ సంస్థ కు తెలియజేయడం లేదా ఏదైనా సంఘటన తర్వాత నివేదిక అందించడం విస్మరించారు. చట్టాన్ని అనుసరించడం మరియు అలాంటి నిర్లక్ష్యాన్ని నివారించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెబుతూ, తృతీయ పక్షాల ద్వారా భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా నిరోధించడానికి కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన తక్షణ అవసరాన్ని ఈ సంఘటన మరోసారి నొక్కి చెబుతుంది.

# గ్రేస్ హాపర్ సెలబ్రేషన్ ఇండియా 2024




సాంకేతికత మన ప్రపంచంలో మార్పులు తీసుకువచ్చి పునర్నిర్వచించడంతో, పరిశ్రమ అది అందించే సమస్యల వైవిధ్యాన్ని ప్రతిబింబించడం చాలా క్లిష్టమైనది. గ్రేస్ హాపర్ సెలబ్రేషన్ ఇండియా అనిటా.బి.ఆర్గ్ ఇండియా భాగస్వామ్యంతో, టెక్ పరిశ్రమ వైవిధ్యం, ఈక్విటీ, ఇన్క్లూజన్ మరియు బిలాంగింగ్ ని ఎలా గెలుస్తుందో చెప్పడానికి శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుంది. అవి కార్పొరేట్ ఆదర్శాల కన్నా ఎక్కువే అని చెప్పవచ్చు. దాని వినియోగదారుల ప్రత్యేక అవసరాలను పరిష్కరించేటప్పుడు ఆవిష్కరణ మరియు సృజనాత్మకతను పెంపొందించే ఫార్వర్డ్-థింకింగ్ టెక్ పరిశ్రమకు అవసరమైన స్తంభాలు.

గ్రేస్ హాపర్ సెలబ్రేషన్ ఇండియా వారసత్వం మరియు ప్రభావం

ఒక దశాబ్దానికి పైగా, జిహెచ్‌సిఐ మార్పులకు ఉత్ప్రేరకంగా ఉంది. ప్రాంతాలు మరియు కెరీర్ దశలలో వేలాది ప్రభావవంతమైన సంఘటనల ద్వారా దాఖలుని నడిపిస్తుంది. గత జిహెచ్‌సిఐ ఎడిషన్‌లో మాత్రమే, భారతదేశంలోని 205 నగరాల నుంచి 6,529 మంది హాజరు కాగా, ఆస్ట్రేలియా, ఆస్ట్రియా మరియు అమెరికాతో హా తొమ్మిది ఇతర దేశాల నుంచి ప్రతినిధులు హాజరై చర్చలు చేసుకుని, ఎదిగేందుకు సమావేశమయ్యారు. విభిన్న ప్రేక్షకుల ప్రారంభ-స్థాయి మరియు మధ్య-స్థాయి నిపుణులు, విద్యార్థులు, అధికారులు మరియు సీనియర్ సాంకేతిక నిపుణులు-ప్రతి దశ ప్రాతినిధ్యం మరియు సాధికారతను పొందుతారు.

వైవిధ్యం, ఈక్విటీ, ఇన్క్లూజన్ మరియు బిలాంగింగ్ (డిఈఐబి) మరియు ఉత్పత్తి ఆవిష్కరణ

గ్రేస్ హాపర్ సెలబ్రేషన్ ఇండియా లో ప్రాతినిధ్యం వహించే విభిన్న బృందాలను, సాంకేతిక అభివృద్ధికి అమూల్యమైన అన్వేషణ అందిస్తాయి. ఉత్పత్తులను మరింత అందుబాటులోకి మరియు కలుపుకొని వెళ్లేందుకు అవకాశాన్ని కల్పిస్తాయి. విభిన్న దృక్కోణాలతో కూడిన బృందాలు విభిన్న వినియోగదారు అవసరాలను అంచనా వేసేందుకు, పరిష్కరించేందుకు మెరుగైన సన్నద్ధతను కలిగి ఉంటూ, డిజైన్ పక్షపాతాలను నివారిస్తాయి. గ్రేస్ హాపర్ సెలబ్రేషన్ ఇండియా (జిహెచ్‌సిఐ) హైలైట్ల ప్రకారం, ప్రపంచ జనాభాను ప్రతిబింబించే భవిష్యత్తును రూపొందించడానికి టెక్‌లో డిఈఐబి కీలకం. వైవిధ్యం, ఈక్విటీ, ఇన్క్లూజన్ మరియు బిలాంగింగ్ (డిఈఐబిని అమలు చేయడం కేవలం మరింత సమగ్రమైన కార్యాలయాన్ని నిర్మించడమే కాకుండా విభిన్నమైన, గ్లోబల్ యూజర్ బేస్ అవసరాలను తీర్చే ఉత్పత్తులను రూపొందించేందుకు, సాంకేతిక పరిశ్రమకు సాధికారతను కల్పిస్తుంది. వైవిధ్యం, ఈక్విటీ, చేర్చడం మరియు స్వంతం చేసుకోవడం అనేది ఒక ప్రయాణం-ఇది ప్రతి ఒక్కరికీ సాంకేతిక మరియు ఆవిష్కరణ భవిష్యత్తును రూపొందిస్తుంది.

అనిటా.ఆర్గ్ కమ్యూనిటీ సభ్యులు, అనిటా.ఆర్గ్ సంఘం సభ్యులు రూ.25,000 - కార్పొరేట్ (ప్రొఫెషనల్స్ అండ్ ఇండస్ట్రీ లీడర్స్) టెక్ విభాగంలో ప్రొఫెషనల్ మరియు నాయకులు రూ.25,000, విద్యార్థులు సాంకేతికతలో భవిష్యత్తును అనుసరించే వ్యక్తులు రూ.15,000 -వర్చువల్గా హాజరయ్యేవారు-, ఇతర ప్రాంతాల నుంచి హెచ్సిఐ 24కు వర్చువల్గా హాజరయ్యేవారు రూ.10,000

ఇన్నోవేషన్, వైవిధ్యం మరియు కమ్యూనిటీ ఈ రూపాంతర వేడుకలో భాగం కావడానికి జిహెచ్సిఐ 24లో చేరండి. సమగ్ర సాంకేతికత భవిష్యత్తును రూపొందించడానికి ఇప్పుడే రిజిస్టర్ చేసుకొండి.

# లుమినస్ సోలార్ స్పెక్ట్రమ్ ఆఫ్ న్యూ ఇండియా సర్వే




హైదరాబాద్ : ప్రముఖ ఇంధన పరిష్కారాల ప్రదాత అయిన లుమినస్ పవర్ టెక్నాలజీస్, హైదరాబాద్లో సౌరశక్తిని స్వీకరించడంపై దృష్టి సారించి తన తాజా సోలార్ స్పెక్ట్రమ్ ఆఫ్ న్యూ ఇండియా సర్వే నుండి కీలక అంశాలను వెల్లడించింది. సోలార్ రూఫ్టాప్ సిస్టమ్ల ప్రస్తుత స్థితి, ప్రజల అవగాహన మరియు నగరంలో సౌరశక్తి విస్తరణను పరిమితం చేసే కీలక సవాళ్లపై సర్వే అవగాహన కల్పించే ప్రయత్నం చేసింది.

హైదరాబాద్లో సౌరశక్తికి అనుకూలమైన వాతావరణం ఉన్నప్పటికీ, 80.79% మంది స్పందనదారులు రూఫ్టాప్ సిస్టమ్లకు అనుకూలమని అంగీకరించారు, సర్వేలో పాల్గొన్న వారిలో కేవలం 4.74% మంది మాత్రమే సోలార్ సొల్యూషన్స్ను ఇన్స్టాల్ చేశారని వెల్లడైంది. ఇది సౌర శక్తిని స్వీకరించడానికి మరియు దాని ప్రస్తుత అమలుకు మధ్య ఉన్న ముఖ్యమైన అంతరాన్ని వెల్లడిస్తుంది.

లుమినస్ పవర్ టెక్నాలజీస్ యొక్క ఎండి సీఈఓ శ్రీమతి ప్రీతి బజాజ్ ఈ ఫలితాలపై మాట్లాడుతూ , హైదరాబాద్ యొక్క సౌరశక్తికి బలమైన సామర్థ్యం దాని వాతావరణం మరియు సోలార్ సొల్యూషన్స్ యొక్క ప్రయోజనాలను గుర్తించడం ద్వారా స్పష్టంగా కనిపిస్తుంది. అయితే, ఈ సర్వే సౌర విద్యుత్ స్వీకరణను వేగవంతం చేయడానికి అవగాహన, సరసమైన పరిష్కారాలు మరియు నైపుణ్యం కలిగిన కార్మికుల అభివృద్ధి అవసరాన్ని నొక్కి చెబుతుంది. లూమినస్ వద్ద మేము వినూత్న పరిష్కారాలు, భాగస్వామ్యాలు మరియు సౌరశక్తిని మరింత అందుబాటులోకి తెచ్చే విద్యా కార్యక్రమాల ద్వారా ఈ సవాళ్లను పరిష్కరించడం కోసం కట్టుబడి ఉన్నాము అని అన్నారు.

# లాటరీ పరిశ్రమలో అరుణ్ పాండే 3.0 గ్రేట్ గోవా గేమ్స్ మార్పులు



గోవా : గోవా ప్రభుత్వం భారతదేశవు మొట్టమొదటి పూర్తి సాంకేతిక ఆధారిత ఆన్లైన్ లాటరీని ప్రారంభిస్తోంది, ఇక్కడ మొదటి డ్రా 24 నవంబర్ 2024న జరుగుతుంది. ప్రభుత్వం ప్రమోట్ చేసిన గోవా స్టేట్ ఆన్లైన్ లాటరీల పథకాలను మార్కెట్ చేయడానికి మరియు విక్రయించడానికి రితి స్పోర్ట్స్ లైసెన్స్ పొందింది. గోవా యొక్క. భారతదేశవు మొట్టమొదటి పూర్తి సాంకేతికత ఆధారిత ఆన్లైన్ లాటరీగా, ఈ యాప్ ఆధారిత ఆన్లైన్ ప్లాట్ఫారమ్ దాని అతుకులు లేని సాంకేతికత, పారదర్శకత మరియు అపూర్వమైన ప్రాప్యతతో లాటరీ ల్యాండ్స్కేప్ను విప్లవాత్మకంగా మార్చడానికి సిద్ధంగా ఉంది. డైరెక్టరేట్ ఆఫ్ స్మాల్ సేవింగ్స్ అండ్ లాటరీస్, గోవా ప్రభుత్వం జారీ చేసిన మార్కెటింగ్ లైసెన్స్తో, గ్రేట్ గోవా గేమ్స్ భారతదేశం యొక్క లాటరీ పరిశ్రమలో ఒక ట్రయల్బ్లేజర్గా మారబోతున్నాయి, ఇది ప్రస్తుతం అధికారికంగా ప్రబలంగా ఉన్న కాగితపు టిక్కెట్-ఆధారిత వ్యవస్థపై పనిచేస్తుంది. భారతదేశంలో 10 రాష్ట్రాలు. ఆన్లైన్ లాటరీ వ్యవస్థ పూర్తిగా కాగిత రహితంగా ఉంటుంది, భారతదేశం అంతటా లాటరీ ప్రేమికులకు అతుకులు లేని అవకాశాన్ని నిర్ధారించడానికి అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించుకుంటుంది.

లాంచ్పై హర్షం వ్యక్తం చేస్తూ, రితి గ్రూప్ వ్యవస్థాపకుడు శ్రీ అరుణ్ పాండే మాట్లాడుతూ, భారతదేశం నుండి పూర్తిగా సాంకేతికత ఆధారిత ఆన్లైన్ లాటరీ బ్రాండ్ అయిన గ్రేట్ గోవా గేమ్స్ను ప్రారంభించడం పట్ల మేము సంతోషిస్తున్నాము. రితి స్పోర్ట్స్తో, సాంకేతికత ద్వారా అవకాశాలను ప్రజాస్వామ్యం చేయడమే మా లక్ష్యం. గ్రేట్ గోవా గేమ్స్ ఆటగాళ్లకు అసమానమైన అనుభవాన్ని అందించడమే కాకుండా విశ్వాసం మరియు ఉత్సాహాన్ని కూడా పెంచుతాయి. డిజిటల్ ప్లాట్ఫారమ్తో, విభిన్న నేపథ్యాలకు చెందిన వ్యక్తులు, ప్రత్యేకించి నైపుణ్యం లేని వర్కర్స్, ఈ లాటరీతో సులభంగా పాల్గొనవచ్చు, వివిధ జనాభాలో పాల్గొనే రేట్లను పెంచుతుంది. ఆన్లైన్ లాటరీ అవకాశాలకు ప్రాప్యతను ప్రజాస్వామ్యీకరించడం ద్వారా, గ్రేట్ గోవా గేమ్స్ సామాజిక ఆర్థిక విభజనలను తగ్గించడానికి ప్రయత్నిస్తుంది మరియు పారదర్శకతను తీసుకురావడానికి మరియు ప్రభుత్వానికి పన్ను రాబడి నష్టాన్ని పరిష్కరించడానికి లక్ష్యంగా పెట్టుకుంది, దీని విలువ సుమారు రూ. 2 లక్షల కోట్లు అని వివరించారు.

# లెనోవో నుంచి కొత్త హై-పెర్ఫార్మెన్స్ టాబ్లెట్లు మరియు ల్యాప్టాప్ల



లెనోవో కే11 టాబ్లెట్ అప్ గ్రేడెడ్ వెర్షన్ లెనోవో ట్యాబ్ కే11 (ఎన్ హాన్స్ డ్ ఎడిషన్)ను భారత్ లో విడుదల చేసింది. ఈ అత్యాధునిక వేరియంట్ సంస్థలు మరియు నివుణుల విభిన్న అవసరాలను తీర్చడానికి రూపొందించబడింది. లెనోవో ఇండియా డైరెక్టర్ మరియు కేటగిరీ హెడ్ ఆశిష్ సిక్కా మాట్లాడుతూ, అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల డిమాండ్లను దృష్టిలో ఉంచుకుని, కె 11 (ఎన్హాన్స్ ఎడిషన్) టాబ్లెట్ నేటి సంస్థలు మరియు నివుణుల అవసరాలను తీర్చడానికి రూపొందించబడింది, పనితీరు, మన్నిక మరియు నిర్వహణ యొక్క ఖచ్చితమైన మిశ్రమాన్ని అందిస్తుంది. దాని శక్తివంతమైన డిస్ప్లే మరియు శక్తివంతమైన ప్రాసెసింగ్ ఈ టాబ్లెట్ను ఒకే పరికరంలో బహుముఖ మరియు సామర్థ్యాన్ని డిమాండ్ చేసే వ్యాపారాలు మరియు ఉద్యోగులకు అనువైన ఎంపికగా చేస్తుంది. 11 అంగుళాల ఎల్ సీడీ డిస్ ప్లే, 400 నిట్స్ బ్రైట్ నెస్, 1920x1200 రిజల్యూషన్ తో అద్భుతమైన విజువల్స్ ను అందించారు. డాల్బీ అట్మాస్ తో మెరుగుపరచబడిన క్వాడ్ స్పీకర్లుఎ ఇమ్మర్సివ్ సౌండ్ ను అందిస్తాయి. మల్టీమీడియా మరియు వ్యాపార ఉపయోగానికి అనువైనవి. మీడియాటెక్ హీలియో జీ88 ప్రాసెసర్, 8 జీబీ ర్యామ్, 128 జీబీ స్టోరేజ్ (1 టీబీ వరకు పెంచుకోవచ్చు) వంటి ప్రత్యేకతలున్నాయి. కేవలం 496 గ్రాముల బరువు, 7.15 ఎంఎం సన్నగా ఉండటం, వైఫై, బ్లూటూత్ఎ 5.1, ఎల్టీఈ, ఫాస్ట్ ఛార్జింగ్ 7040 ఎంఏహెచ్ బ్యాటరీ వంటి ప్రత్యేకతలున్నాయి. లెనోవో ట్యాబ్ కె 11 (మెరుగైన ఎడిషన్) లూనా గ్రే కలర్లో రూ.22,999 ప్రారంభ ధరతో లభిస్తుంది మరియు . కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉంది.

## టాటా సన్స్ మరియు సింగపూర్ ఎయిర్లైన్స్ విలీనం వేడుక




టాటా సన్స్ (టాటా) మరియు సింగపూర్ ఎయిర్లైన్స్ న్యూ ఢిల్లీలోని తాజ్ మహల్ హోటల్లో జరిగిన సింబాలిక్ వేడుకలో ఎయిర్ ఇండియా మరియు విస్తారా విజయవంతమైన విలీనాన్ని జరువుకున్నారు, వారి లోతైన మరియు దీర్ఘకాల భాగస్వామ్యంలో కొత్త శకానికి నాంది పలికారు. భారతీయ విమానయాన పరిశ్రమకు కొత్త అధ్యాయానికి నాంది పలికింది టాటా సన్స్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ మరియు సింగపూర్ ఎయిర్లైన్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గోహ్ చూన్ ఫాంగ్, అలాగే టాటా, ఎస్ఐఏ, ఎయిర్ ఇండియా నుండి సీనియర్ మేనేజ్మెంట్ మరియు ఉద్యోగులు. మరియు విస్తారా. విలీనం తర్వాత, ఎయిర్ ఇండియా గ్రూప్ 55 దేశీయ మరియు 48 అంతర్జాతీయ గమ్యస్థానాలను కవర్ చేస్తూ, వారానికి 312 రూట్లు మరియు 8,300 విమానాలతో కలిపి 300 విమానాల సముదాయాన్ని నిర్వహిస్తోంది.

## దేశంలోనే రికార్డు సృష్టించిన రామ్ గ్రూప్

హైదరాబాద్ : దేశంలోనే అత్యధిక ఈవీ వాహనాలు కేవలం 50రోజుల్లో 200 విండ్సర్ ఈవీ కార్లు అమ్మిన సంస్థగా రామ్ గ్రూప్ రికార్డు సృష్టించింది. నవంబర్ 17న 100 ఎంజి విండ్సర్ ఈవీ వాహనాల బహుళ వితరణతో ఎలక్ట్రిక్ వాహన విభాగంలో కీలకమైన మైలు రాయిని సాధించింది. ఈ విజయాన్ని భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల యొక్క అత్యధిక అమ్మకాలు ఉన్న ఒకే డీలర్షిప్కి రికార్డా పేర్కొనవచ్చు. ఈ అద్భుతమైన రోజున రామ్ గ్రూప్ హైదరాబాద్లోని కొంపల్లిలోని విజయోత్సవ వేడుకలను నిర్వహించింది. దీనికి ముఖ్య అతిథులుగా జేఎస్డబ్ల్యూ ఎంజిలో దక్షిణ జోనల్ సేల్స్ హెడ్ సౌరవ్, రామ్ గ్రూప్ సిఈఓ అభినంద్, రామ్ గ్రూప్ ఎంజీ సిఈఓ శివ తేజ వర్మ పాల్గొన్నారు. ఈ ప్రాంతంలో ఎలక్ట్రిక్ వాహనాలకి పెరిగిన డిమాండ్ పై ప్రాముఖ్యతను చాటారు. హైదరాబాద్ మాత్రమే కాకుండా, భారతదేశంలో ఈవీ మార్కెట్ను నడిపించడం పట్ల మేము సంతోషంగా ఉన్నామని అభినంద్ అన్నారు.

## ఒప్పో - మీడియా టెక్ జాయిన్ ఫోర్సెస్ ఫైండ్ ఎక్స్ 8



మీడియాటెక్ టెక్నాలజీ డైరీస్ ఈవెంట్లో, ఒప్పో - మీడియా టెక్ స్మార్ట్ఫోన్ టెక్నాలజీ తీసుకురావడానికి భాగస్వామ్యం చేసుకున్నాయి. నిబద్ధతను ప్రదర్శించాయి. ఒప్పో ఫైండ్ 8 సిరీస్ను ప్రారంభించడాన్ని ఆటపట్టించింది, ఇది మీడియా టెక్ సంచలనాత్మక డైమెన్సిటీ 9400 చిప్సెట్ను కలిగి ఉన్న భారతదేశంలోని మొదటి పరికరాలు. ఈ సహకారం పనితీరు, సామర్థ్యం మరియు ఏఐ-ఆధారిత ఆవిష్కరణలలో కొత్త బెంచ్మార్క్ను సెట్ చేస్తుంది. ఒప్పో - మీడియా టెక్ కలిసి, రెండు పరిశ్రమల ఆవిష్కర్తల మధ్య లోతైన భాగస్వామ్యాన్ని సాధించగలదనే దానికి నిదర్శనమైన పరికరంలో కలిసి పనిచేశాయి. ఒప్పో ప్రొడక్ట్ స్ట్రాటజీ హెడ్ పీటర్ దోహ్యాంగ్ లీ భాగస్వామ్యం ప్రాముఖ్యత పై మాట్లాడుతూ ఒప్పో గత 10 సంవత్సరాలుగా భారతదేశానికి సరికొత్త సాంకేతికతలను తీసుకువస్తోంది మరియు ఫైండ్ ఎక్స్ 8 సిరీస్ యొక్క రాబోయే ప్రారంభం మన భారతదేశ నిబద్ధత కథనంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది అని ఆయన చెప్పారు.

## రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు
# ఇండస్ఇండ్ బ్యాంక్ తోడ్పాటు



న్యూఢిల్లీ: భారత్ సంజీవని కృషి ఉత్థాన్ కార్యక్రమాన్ని ఆవిష్కరించేందుకు భారత ప్రభుత్వ కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ ( తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ఇండస్ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ (ఐబీఎల్) మరియు ఐబీఎల్ అనుబంధ సంస్థ అయిన భారత్ ఫైనాన్షియల్ ఇన్క్లూజన్ లిమిటెడ్ (బీఎఫ్ఐఎల్) వెల్లడించాయి. దేశవ్యాప్తంగా ఎఫ్పీవోలకు సాధికారత కల్పించే దిశగా పటిష్టమైన ఫ్రేమ్వర్క్ను ఏర్పాటు చేసేందుకు ఉద్దేశించిన ప్రభుత్వ ఫ్లాగ్షిప్ కార్యక్రమం 10,000 రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఎఫ్పీవో) ఏర్పాటు మరియు ప్రమోషన్కు మద్దతు కల్పించడం దీని ప్రధాన లక్ష్యం.

రైతుల్లో మరింత మెరుగ్గా బేరమాడే సామర్థ్యాలను పెంపొందించేందుకు, విస్తృత స్థాయిలో ఉత్పత్తి చేయడం వల్ల ఒనగూరే ప్రయోజనాలను అందిపుచ్చుకునేందుకు, ఉత్పత్తి వ్యయాలను తగ్గించుకునేందుకు, వ్యవసాయోత్పత్తిని అగ్రిగేట్ చేయడం ద్వారా ఆదాయాలను పెంచుకునేందుకు ఎఫ్పీవోలు తోడ్పడతాయి. తద్వారా రైతులు సుస్థిరమైన విధంగా ఆదాయాలను అందుకోవడంలో సహాయకరంగా ఉంటాయి. ముఖ్యంగా సన్నకారు రైతుల వ్యవసాయ ఉత్పాదకతను, లాభదాయకతను మెరుగుపర్చేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న విస్తృతమైన వ్యూహంలో ఈ సెంట్రల్ సెక్టార్ స్కీమ్ ఒక భాగం. బీఎఫ్ఐఎల్ మరియు ఐబీఎల్ యొక్క కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) భాగస్వామ్యం కింద చేపట్టిన ఈ కార్యక్రమాలు, 11 రాష్ట్రాలవ్యాప్తంగా వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం, సుస్థిర సాగు విధానాలను ప్రోత్సహించడం, రైతుల ఆదాయాలను నిలకడగా మెరుగుపర్చడం అనే లక్ష్యాలతో పనిచేస్తాయి. ఆంధ్రప్రదేశ్, బీహార్, జార్ఖండ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిషా, రాజస్థాన్, తెలంగాణ, ఉత్తర్ ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ ఈ రాష్ట్రాల జాబితాలో ఉన్నాయి. వ్యవసాయ రంగంలో సాంకేతికతను వినియోగంలోకి తేవడంలో బీఎఫ్ఐఎల్ మరియు ఐబీఎల్కి గల నిబద్ధత ప్రశంసనీయమైనది. ఐటీ సొల్యూషన్స్ను వినియోగిస్తూ, ప్రాజెక్ట్ మేనేజ్మెంట్పరంగా మద్దతు మరియు తమ నైపుణ్యాల తోడ్పాటును అందిస్తూ, డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకోవడంలో మరియు తమ ఉత్పత్తి విధానాలను మెరుగుపర్చుకోవడంలో రైతులకు బీఎఫ్ఐఎల్ మరియు ఐబీఎల్ సాధికారత కల్పిస్తున్నాయి. తద్వారా వ్యవసాయ రంగ వృద్ధి, సుస్థిరతకు తోడ్పడుతున్నాయి అని అదనపు కార్యదర్శి . ఫయాజ్ అహ్మద్ కిద్వాయ్ తెలిపారు.


**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

మల్కాజిగిరి సర్కిల్ - 28, 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం.39/EE-28/SBZ/GHMC/2024-25, తేది: 16-11-2024

**పని పేరు:** మెయింటెనెన్స్ పనుల సంఖ్య 3. **అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 35.00 లక్షలు. బిడ్స్ సమర్పించుటకు ప్రారంభ తేది మరియు సమయం :** 18-11-2024 మ॥ 12.30 గం॥లకు. **బిడ్స్ సమర్పించుటకు చివరి తేది మరియు సమయం:** 25-11-2024 మ॥ 12.30 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సెల్: 9154796465. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.tender.telangana. gov.in వద్ద చూడవచ్చును

DIPR.RO.No.6722-PP/CL/Advt/1/2024-25 , Dt: 18-11-2024

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం. 28, GHMC



**AN INVESTOR EDUCATION AND AWARENESS INITIATIVE**

Do join us to learn more about Mutual Funds.

**Date and Venue:**

Thursday, 21st November 2024; 6:00 p.m. onwards.
at Hotel Hampshire Plaza, 6-1-79 & 80, Telephone Bhavan Road, Lakdikapul, Hyderabad - 500 004, Telangana.
For registration, please contact: Shubhadeep Kanjilal, Mobile: 92305 30003.
Registration is compulsory.
The registration time will be from 9:30 a.m. to 5:00 p.m.
No walk-ins will be allowed.

HDFC MUTUAL FUND
BHAROSA APNO KA

**An Investor Education and Awareness Initiative**

Visit https://www.hdfcfund.com/information/key-know-how to know more about the process to complete a one-time Know Your Customer (KYC) requirement to invest in Mutual Funds. Investors should only deal with registered Mutual Funds, details of which can be verified on the SEBI website (www.sebi.gov.in/intermediaries.html). For any queries, complaints & grievance redressal, investors may reach out to the AMCs and / or Investor Relations Officers. Additionally, investors may also lodge complaints directly with the AMCs, if they are unsatisfied with the resolutions given by AMCs they may raise complaint through the SCORES portal on https://scores.gov.in. SCORES portal facilitates investors to lodge complaint online with SEBI and subsequently view its status. In case the investor is not satisfied with the resolution of the complaints raised directly with the AMCs or through the SCORES portal, they may file any complaint on the Smart ODR on https://smartodr.in/login.

**Mutual Fund investments are subject to market risks, read all scheme related documents carefully.**



**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

**Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.**
**CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427**

దిగువ శాఖలనుండి 31.12.2023 & MSGL, SPL.16, One plus, Guide Prepaid, Super value, ADGL and all other 6 months tenure Gold loans up to 31.03.2024 and MSGB, SME Suvarna & EMI due up to 30.09.2024 వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 27.11.2024 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**MAHABOOBNAGAR DISTRICT: JEDCHERLA:** 2352000002, 2352000011, 2352000029, 2352000037, 2352000048, 2352000191, 2352000194, 2352000218, 2352000224, 2352000235, 2352000262, 2352000280, 2352000297, 2352000301, 2352000303, 2352000306, 2352000311, 2352000314, 2352000332, 2352000351, 2352000354, 2352000357, 2352000359, 2352000362, 2352000365, 2352000368, 2352000370, 2352000380, 2352000385, 2352000398, 2352000400, 2352000406, 2352000410, 2352000413, 2352000436, 2352000445, 235200339, 235200543, 235200778, 235200806, 235200807, 235200812, 235200814, 235200815, 235200823, 235200827, 235200830, F20306, F20369. **MAHANOOBNAGAR:** 2353000298, 2353000309, 2353000377, 2353000405, 2353000410, 2353000506, 2353000510, 2353000534, 2353000535, 2353000536, 2353000542, 2353000546, 2353000547, 2353000555, 2353000557, 2353000558, 2353000563, 2353000564, 2353000571, 2353000590, 2353000602, 2353000610, 2353000611, 2353000612, 2353000621, 2353000624, 2353000626, 235300111. **NAGARKURNOOL DISTRICT: KALWAKURTHY:** 4110000398, 4110000402, 4110000409, 4110000410, 4110000415, 4110000421, 4110000440, 4110000446, 4110000450, 4110000451, 4110000455, 411000122, 411000128. **NAGARKURNOOL:** 419300209, 419300257, 419300352, 419300430, 419300437, 419300441, 419300443, 419300444, 419300454, 419300455, 419300459, 419300463, 419300471, 419300480, 419300484, 419300505. **SANGAREDDY DISTRICT: NARAYANKHED:** 395800325, 395800347, 395800426, 395800660, 395800661, 395800712, 395800845, 395800900, 395800928, 395800933, 395800936, 395800942, 395800977, 395800981, 395801043. **PATANCHERU:** 084900288, 084900426, 084900467, 084900519, 084900556, 084900577, 084900633, 084900761, 084900770, 084900791, 084900849, 084900850, 084900868, 084900873, 084900900, 084900905, 084900924, 084900935, 084900942, 084900949, 084900969, 084900978, 084900997, 084901000, 084901013, 084901016, GL/PTRU/119, GL/PTRU/183, GL/PTRU/240. **RAMACHANDRAPURAM-RRN COLONY(AP):** 2563000039, 2563000062, 2563000069, 2563000100, 2563000107, 2563000173, 2563000199, 2563000203, 2563000206, 2563000216, 2563000217, 2563000219, 2563000233, 2563000240, 2563000245, 2563000246, 2563000262, 2563000264, 2563000265, 2563000284, 2563000286, 2563000304, 2563000320, 2563000322, 2563000327, 2563000329, 2563000330, 2563000331, 256300282, 256300411, 256300414, 256300535, 256300574, 256300604, 256300660. **RAMCHANDRAPURAM-ASHOK NAGAR:** 2945000438, 2945001373, 2945001389, 2945001436, 2945001454, 2945001479, 2945001508, 2945001606, 2945001684, 2945001701, 2945001704, 2945001719, 2945001755, 2945001786, 2945001792, 2945001881, 2945001903, 2945001911, 2945001916, 2945001925, 2945001926, 2945001933, 2945001940, 2945001941, 2945001945, 2945001946, 2945001960, 2945001965, 2945001970, 2945001977, 2945001978, 2945001984, 2945001985, 2945001987, 2945001992, 2945002013, 2945002015, 2945002016, 2945002023, 2945002025, 2945002040, 2945002042, 2945002046, 2945002047, 2945002049, 2945002071, 2945002072, 2945002074, 2945002085, 2945002098, 2945002099, 2945002104, 2945002106, 2945002109, 2945002111, 2945002121, 2945002127, 2945002132, 2945002135. **SADASIVPET:** 221400385, 221400421, 221400488, 221400627, 221400732, 221400762, 221400897, 221400964, 221400984, 221401005, 221402442. **SANGAREDDY:** 162300504, 162300627, 162300630, 162300672, 162300761, 162300768, 162300769, 162300807, 162300824, 162300840, 162300850, 162300851, 162300853, 162300855, 162300868, 162300877, 162300878, 162300879, 162300896, 162300902, 162300951, 162300962, 162300965, 162300974, 162300978, 162300995, 162301060, F16551, F20152. **ZAHEERABAD:** 202200376, 202200405, 202200689, 202200851, 202200962, 202200993, 202201001, 202201011, 202201013, 202201031, 202201081, 202201082, 202201103, 202201113, 202201140, 202201144, 202201156. **WANAPARTHY DISTRICT: PEBBAIR:** 420800188, 420800214, 420800216, 420800251, 420800330, 420800344, 420800350, 420800405, 420800412, 420800449, 420800462, 420800471, 420800472, 420800475, 420800489, 420800507, 420800518, 420800521, 420800533. **WANAPARTHY-BUS STAND ROAD:** 409000429, 409000453, 409000548, 409000552, 409000557, 409000576, 409000601, 409000611, 409000638.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 07.12.2024 ఉ.10.00 గం.లకు **PEBBAIR:** Muthoot FinCorp Ltd., First Floor, Door No.17-145,146, Near Subhas Chowk, Wanarpathy Road, Pebbair, Telengana – 509104. **SANGAREDDY:** Muthoot FinCorp Ltd., Ground Floor, Plot No-102, Road No-5, Vidyanagar (P O Pothireddypally), Opposite Electricity Board Office, Pothireddypally -Vill, Sangareddy Town, Telangana - 502295. **MAHANOOBNAGAR:** Muthoot FinCorp Ltd., First Floor, Gokula Complex, H. No:7-5-113/5/B, Above Bank of India, Hyderabad Road., Opposite Padmavathi Colony Bus stop, Mahaboobnagar, Telangana - 509002. **NAGARKURNOOL:** Muthoot FinCorp Ltd., First Floor, Door No 16/3,Yerragadda, Nallavelli Road, Nagarkurnool, Mahaboob Nagar District, Telengana - 509209. లో వేలం వెయ్యబడతాయి.

వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి. **ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్**

## మేము తప్పులు చేశాం..

- కొందరు వాటిని వాడుకొన్నారు
- సహేతుకంగా కొత్త వలస విధానం అమలు
- కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో వీడియో విడుదల

కెనడా : కెనడా వలసల నియంత్రణ విధానంలో సహేతుకతను ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో వెల్లడించారు. ఈ మేరకు 7 నిమిషాల వీడియోను విడుదల చేశారు. కొందరు దుర్మార్గులు వ్యవస్థలోని లోపాలను వాడుకొని ప్రజలను దోచుకుంటున్నారని ట్రూడో ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా అమాయకులైన వలసదారులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని, డిప్లొమాలు పూర్తిచేయిస్తామని, పౌరసత్వం తేలిగ్గా లభిస్తుందని ఆశలు చూపి మోసం చేస్తున్నారన్నారు. ఈ సమస్యలు పరిష్కరించడానికే సరికొత్త పాలసీని తీసుకొచ్చామన్నారు. దీనిలో భాగంగా రానున్న మూడేళ్లలో తాత్కాలిక, శాశ్వత నివాసాల కోసం వచ్చే వారి సంఖ్యను గణనీయంగా తగ్గిస్తామని చెప్పారు. కొవిడ్ తర్వాత ఉద్యోగుల కొరతను తగ్గించేందుకు వలస విధానంలో చేసిన మార్పులను ఫేక్ కాలేజీలు, భారీ కార్పొరేషన్లు తమ లాభాల కోసం దానిని దుర్వినియోగం చేశాయన్నారు. “ఇక తాత్కాలిక ఉద్యోగులు కూడా మా శ్రామికశక్తిలో భాగమయ్యారు. దీంతో మేము ఇమ్మిగ్రేషన్‌ను ప్లాన్ చేసేవేళ వారిని చేర్చకపోవడం తప్పవుతుంది. డిమాండ్ ఆధారంగానే మా వలస విధానం ఉంటుంది. ప్రస్తుత మౌలిక వసతులను దృష్టిలో పెట్టుకొని దీనిని సమతౌల్యంగా ఉండేట్లు చూసుకోవాలి. చాలా సంస్థలు, పరిశ్రమలు వలస కార్మికులను ఆహ్వానిస్తున్నాయి. కానీ, ఇక్కడి హౌసింగ్, ఆరోగ్య సౌకర్యాలు, సోషల్ సర్వీస్ అంతే వేగంగా విస్తరించడంలేదు. వలస విధానంలో తాజా మార్పులతో ఇక్కడి కమ్యూనిటీలు లక్షల కొద్దీ ఇళ్లు నిర్మించి సిద్ధమయ్యేందుకు సమయం లభిస్తుంది” అని ట్రూడో వివరించారు. అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్యను నియంత్రించడంతో టొరెంటో, వాంకోవర్ వంటి నగరాల్లో అద్దెల ధరలు దిగి వస్తున్నాయని ట్రూడో చెప్పారు. 2025-27 మధ్య సరికొత్త వలస విధానాల ప్రకారం.. శాశ్వత నివాసదారు పర్మిట్లను 21శాతం శాతం తగ్గించనున్నారు. అదే తాత్కాలిక నివాస పర్మిట్ల సంఖ్యను 2026 నాటికి 40 శాతం కుదించనున్నారు. ఇక అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్యలో కూడా 10శాతం కోత విధించనున్నారు.



## మణిపూర్‌కు మరో 50
# సీఆర్‌పీఎఫ్ కంపెనీలు

- ఈశాన్య రాష్ట్రంలో తారాస్థాయికి చేరిన ఉద్రిక్తతలు
- జాతుల ఘర్షణలో 200 మందికి పైగా మృతులు
- వేలాది మంది నిరాశ్రయులైనట్టు గుర్తింపు
- తాజా పరిస్థితిపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సమీక్ష



న్యూఢిల్లీ: మణిపూర్ లో మళ్లీ హింసాకాండ ప్రజ్వరిల్లడంతో అక్కడి పరిస్థితిపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా రెండో రోజైన సోమవారంనాడు కూడా అత్యున్నత స్థాయి భద్రతా సమావేశంలో సమీక్షిమించారు. ఈశాన్య రాష్ట్రంలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుతుండంతో రాష్ట్రంలో భద్రతను మరింత పటిష్టం చేయాలని హోం శాఖ నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న భద్రతా పరిస్థితిని అమిత్‌షా సమీక్షించడంతో పాటు, ఎలాంటి పరిస్థితుల్లోనూ శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సీఆర్‌పీఎఫ్, రాష్ట్ర పోలీసు అధికారులకు ఆదేశాలిచ్చారు. మణిపూర్‌కు అదనంగా 50 కంపెనీల సీఆర్‌పీఎఫ్ బలగాలను పంపించాలని కేంద్రం నిర్ణయించింది. ప్రస్తుతం 20 కంపెనీల సీఆర్‌పీఎఫ్ బలగాలు రాష్ట్రంలో మోహరించగా, తాజా నిర్ణయంతో 70 కంపెనీల సీఆర్‌పీఎఫ్ బలగాలు రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ బాధ్యతను తీసుకుంటాయి.

**ఆరుగురి ఊచకోతతో..**

గత ఏడాది మణిపూర్‌లో చెలరేగిన జాతుల ఘర్షణలో 200 మందికి పైగా ప్రాణాలు కోల్పొగా, వేలాది మంది నిరాశ్రయులయ్యారు. పరిస్థితి నివురుగప్పిన నిప్పులా ఉన్న తరుణంలో గత శనివారంనాడు తిరిగి హింసాకాండ చెలరేగింది. సాయుధ మిలిటెంట్లు ఆరుగురు గ్రామస్థులను కిడ్నాప్ చేసి ఊచకోత కోసి చంపడంతో ఒక్కసారిగా ఆందోళనలు పెల్లుబికాయి. నిరసనకారులు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్లపై దాడులు చేసి, వాహనాలను తగులబెట్టారు.

సీఎం బీరేంద్ర సింగ్ ఇంటిపై కూడా దాడికి విఫలయత్నం చేశారు. నిరసనలు, ఆందోళనలను అదుపు చేసే క్రమంలో భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో జిరిబాం జిల్లాకు చెందిన 20 ఏళ్ల యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. ఆందోళనకారులు స్థానిక బీజేపీ, కాంగ్రెస్ కార్యాలయాల్లోకి చొరబడి ఆస్తుల విధ్వంసానికి పాల్పడ్డారు. ఫర్నిచర్‌ను దగ్ధం చేశారు. మణిపూర్‌లో సంక్షోభం ముదురుతుండటంతో శాంతిభద్రత వైఫల్యానికి నిరసగా బీజేపీ సారథ్యంలోని బీరేంద్ర సింగ్ ప్రభుత్వానికి నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ) మద్దతును ఉపసంహరించుకుంది.

**మూడు కేసుల దర్యాప్తు ఎన్ఐఏకు..**

కేంద్ర హోం శాఖ ఆదేశాల మేరకు ఇటీవల మణిపూర్‌లో చెలరేగిన హింసాకాండకు సంబంధించిన మూడు కేసుల దర్యాప్తు బాధ్యతను నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) చేపట్టింది. వీటిలో కుకీ ఉగ్రవాదులకు, సీఆర్‌పీఎఫ్‌కు మధ్య ఇటీవల జరిగిన కాల్పులకు సంబంధించిన కేసు కూడా ఉంది. ఈ ఎన్‌కౌంటర్‌లో 11 మంది కుకీ ఉగ్రవాదులను బలగాలు మట్టుబెట్టాయి.

## యోగి నోట మళ్లీ అదేమాట

- కాంగ్రెస్, జేఎంఎం నేతల ఇళ్లల్లో పెద్దఎత్తున నోట్లకట్టలు పట్టుబడ్డాయి
- ఈ సొమ్మంతా కాంగ్రెస్‌దా, ఆర్జేడీ లేదా జేఎంఎందా అని సూటి ప్రశ్న
- అందతా రాష్ట్రాభివృద్ధికి మోదీ పంపిన సొమ్ము
- రాష్ట్రాభివృద్ధి జరగాలంటే డబుల్ ఇంజన్ ప్రభుత్వం రావాలి
- జారా?ండ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్



జామ్‌తాడా: జారా?ండ్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ప్రచారానికి చివరిరోజైన సోమవారంనాడు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మళ్లీ 'బుల్డోజర్' హెచ్చరికలు చేశారు. ''బుల్డోజర్ సిద్ధంగా ఉంది'' అంటూ వ్యాఖ్యానించారు. హేమంత్ సోరెన్ సారథ్యంలోని కూటమి సర్కార్ కేంద్ర నిధులను, సహజ వనరులను కొల్లగొట్టిందని, కొల్లగొట్టిన నిధులను రికవరీ చేయడానికి బుల్డోజర్ సిద్ధంగా ఉందని అన్నారు. బుల్డోజర్ చర్య చట్టరీత్యా ఆమోదయోగ్యం కాదని సుప్రీంకోర్టు ఇటీవల స్పష్టం చేసిన నేపథ్యంలో యోగి తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ''వాళ్లు (జేఎంఎం కూటమి) జారా?ండ్ సహజ వనరులను కొల్లగొట్టారు. ప్రధానమంత్రి మోదీ పంపిన నిధులను లూటీ చేశారు. బంగ్లాదేశ్ వలసదారులు, రోహింగ్యాల చొరబాట్లను ప్రోత్సహించారు. అది మన ఆడపిల్లలు, భూములు, రెట్టెకు తీవ్ర ముప్పుగా మారుతోంది. వాళ్లు లూటీ చేసిన సొమ్మును రికవరీ చేసేందుకు బుల్డోజర్ సిద్ధంగా ఉంది'' అని యోగి అన్నారు. ల్యాండ్ జీహాద్, లవ్ జీహాద్ శక్తులను జేఎంఎం కూటమి ప్రోత్సహించిందని, రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఈ రెండు శక్తులను విడిచిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్, జేఎంఎం నేతల ఇళ్లల్లో పెద్దఎత్తున నోట్లకట్టలు పట్టుబడ్డాయని, ఈ సొమ్మంతా కాంగ్రెస్‌దా, ఆర్జేడీ లేదా జేఎంఎందా అని ఆయన ప్రశ్నించారు. అందతా రాష్ట్రాభివృద్ధికి మోదీ పంపిన సొమ్మని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి జరగాలంటే డబుల్ ఇంజన్ ప్రభుత్వం రావాలని, కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ బీజేపీ అధికారంలో ఉంటే అభివృద్ధి సాధ్యమని యోగి పిలుపునిచ్చారు. జారా?ండ్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడతల పోలింగ్ నవంబర్ 20న జరుగనుంది. నవంబర్ 23న ఫలితాలు ప్రకటిస్తారు.

## నాగాలాండ్ అభివృద్ధిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సమీక్ష



కోహిమా: నాగాలాండ్ రాష్ట్రంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పర్యటిస్తున్నారు. నాగాలాండ్‌లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలవుతున్న కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను అధికారులతో కలిసి బండి సంజయ్ సమీక్షించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు ఇవాళ (సోమవారం) ఉదయం ఢిల్లీ నుంచి దిమాపూర్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుని అక్కడ్నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో నాగాలాండ్ రాజధాని కోహిమాకు బండి చేరుకున్నారు. అనంతరం ఆ రాష్ట్ర సచివాలయానికి వెళ్లి చీఫ్ సెక్రటరీ జాన్ ఎ.ఆలంతో కలిసి వివిధ శాఖల ఉన్నతాధికారులతో కేంద్ర మంత్రి సమావేశం అయ్యారు. విద్య, వైద్యం, వ్యవసాయం, విద్యుత్, సంక్షేమం, రవాణా, జల్ శక్తి రంగాలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రత్యేకంగా సమీక్షించారు. 20 లక్షల జనాభా కలిగిన నాగాలాండ్ రాష్ట్రంలో వివిధ కార్యక్రమాల అమలు కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించిన నిధుల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారుల నిర్మాణం, రోడ్ కనెక్టివిటీ విషయంలో ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. రాష్ట్రంలో ఒకే ఒక్క మెడికల్ కాలేజీ ఉందని, దీన్ని ఎయిమ్స్ ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసి కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించాలని అధికారులు బండి సంజయ్‌ను కోరారు. నాగాలాండ్‌లో ఎన్ఐటీ మినహా ఒక్క ఇంజినీరింగ్ కాలేజీ కూడా లేదని అధికారులు ఆయన చెప్పారు. కోహిమా నుంచి దిమాపూర్ వరకూ ఉన్న రహదారికి ప్రత్యామ్నాంగా మరో రహదారి అవసరముందని అధికారులు ప్రతిపాదించారు. పీఎం విశ్వకర్మ పథకం పట్ల ప్రజల్లో అవగాహన కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని అధికారులు కోరారు. స్కిల్ డెవలెప్మెంట్, సంక్షేమ పథకాల అమలుపైనా అధికారుల నుంచి కేంద్ర మంత్రి పలు వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి ప్రధాని మోదీ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని అన్నారు. ఏటా రూ.2.5 లక్షల కోట్లు ఖర్చు చేస్తోందని చెప్పారు. నిధుల వినియోగం, కార్యక్రమాల అమలు తీరుపై 15 రోజులకు ఓసారి ఆయా రాష్ట్రాల్లో సమీక్ష నిర్వహిస్తోందని బండి సంజయ్ చెప్పారు. అందులో భాగంగానే తానూ వచ్చినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. కేంద్ర మంత్రిత్వ శాఖలు ఖర్చు చేసే మొత్తం బడ్జెట్‌లో 10 శాతం మేరకు ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికే కేటాయిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇతర రాష్ట్రాలతో సమానంగా నాగాలాండ్ సహా ఈశాన్య రాష్ట్రాలు అభివృద్ధి చెందాలన్నదే మోదీ అభిమతమని చెప్పారు. మారుమూల అటవీ ప్రాంతాల్లో నివసించే ప్రతి ఒక్కరికీ విద్య, వైద్యం, వ్యవసాయం, రవాణా సేవలన్నీ అందించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. అలాగే కనీస మౌలిక సదుపాయాలన్నీ అందుబాటులోకి తేవడంతోపాటు మారుమూల అటవీ, కొండ ప్రాంతాల్లో నివసించే ప్రతి కుటుంబానికీ జల్ జీవన్ మిషన్ కింద తాగునీటిని అందించాలని అధికారులను కేంద్ర మంత్రి ఆదేశించారు. అలాగే సోషల్ వెల్ఫేర్ ప్రోగ్రామ్‌లో భాగంగా నాగాలాండ్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపైనా కేంద్ర మంత్రి సంజయ్ ఆరా తీశారు. నాగాలాండ్ విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేందుకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ ఫలాలను క్షేత్రస్థాయి దాకా తీసుకెళ్లే విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులపై లోతుగా ఆరా తీశారు. కేంద్రం నుంచి ఏ రకమైన సహాయ సహకారాలు స్థానిక ప్రజలు ఆశిస్తున్నారనే అంశంపైనా ఫీడ్ బ్యాక్ అడిగి తెలుసుకున్నారు.

## అమెరికాలో గ్యాంగ్‌స్టర్
# లారెన్స్ బిష్ణోయ్ సోదరుడు అరెస్ట్..

- అన్మోల్‌ను కాలిఫోర్నియాలో అదుపులోకి తీసుకున్న పోలీసులు.



కాలిఫోర్నియా: గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ సోదరుడు అన్మోల్ బిష్ణోయ్ అమెరికాలో అరెస్టయ్యాడు. నివేదికల ప్రకారం.. అన్మోల్‌ను కాలిఫోర్నియాలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అమెరికన్ అధికారులు కొంతకాలం క్రితం అన్మోల్ తమ దేశంలో ఉన్నాడని సమాచారం ఇచ్చారు. ఈ క్రమంలో.. ముంబై పోలీస్ క్రైమ్ బ్రాంచ్ యూనిట్ అతని అప్పగింత ప్రక్రియను ప్రారంభించిన వారాల తర్వాత కాలిఫోర్నియా పోలీసులు అన్మోల్‌ను అరెస్టు చేశారు. బాబా సిద్ధిఖీ హత్య కేసుతో సహా కొన్ని హై ప్రొఫైల్ నేరాల్లో అన్మోల్ బిష్ణోయ్ నిందితుడిగా ఉన్నాడు. అన్మోల్ బిష్ణోయ్‌పై సమాచారం ఇచ్చిన వారికి జాతీయ దర్యాప్తు సంస్థ రూ.10 లక్షల రివార్డును ఇటీవల ప్రకటించింది. 2022లో నమోదైన రెండు కేసుల్లో ఎన్ఐఏ అన్మోల్‌పై చార్జిషీట్ కూడా దాఖలు చేసింది. అంతేకాకుండా.. ఏప్రిల్ 14న బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్ ఇంటి గెలాక్సీ అపార్ట్‌మెంట్ వెలుపల కాల్పులు జరిపిన కేసులో కూడా అన్మోల్ బిష్ణోయ్ పేరు తెరపైకి వచ్చింది. ఈ కేసులో దాఖలు చేసిన చార్జిషీటులో లారెన్స్ బిష్ణోయ్, అన్మోల్ బిష్ణోయ్‌లను నిందితులుగా పోలీసులు పేర్కొన్నారు. ఈ కేసులో అన్మోల్‌పై లుకౌట్ సర్క్యులర్ జారీ చేసింది. అలాగే.. బాబా సిద్ధిఖీ హత్య కేసులో ఎన్సీపీ నేతలు, మాజీ ఎమ్మెల్యేలు లారెన్స్ బిష్ణోయ్, అన్మోల్ బిష్ణోయ్ నిందితులుగా ఉన్నారు. ఈ హత్య కేసును దర్యాప్తు చేస్తున్న ముంబై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాబా సిద్ధిఖీ హత్య తర్వాత పూణేకు చెందిన ఓ పెద్ద నాయకుడు కూడా బిష్ణోయ్ గ్యాంగ్ రాడార్‌లో ఉన్నాడు. ఇటీవల, తీహార్ జైలు పరిపాలన.. బాబా సిద్ధిఖీ హత్య కేసును విచారించిన తరువాత బిష్ణోయ్ గ్యాంగ్ శ్రద్ధా వాకర్ హత్య కేసు దోషి అఫ్తాబ్ పూనావాలాను లక్ష్యంగా చేసుకోవడానికి ప్లాన్ చేసినట్లు వెల్లడించింది. ఆ తర్వాత నిందితుడు అఫ్తాబ్ చుట్టూ భద్రతను పెంచారు. పరారీలో ఉన్న నేరస్థుడు అన్మోల్ బిష్ణోయ్‌ను అప్పగించే ప్రక్రియను ప్రారంభించాలని కోరుతూ.. గత నెల ప్రారంభంలో ముంబై పోలీస్ క్రైమ్ బ్రాంచ్ కూడా కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.

## భాజపాలో చేరిన కైలాశ్ గహ్లోత్

- ఆదివారం ఆప్‌కు రాజీనామా చేసిన కైలాష్



ఢిల్లీ: అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆమ్‌ఆద్మీ పార్టీ కి భారీ షాక్ తగిలింది. ఆప్‌లో కీలక నేతగా వ్యవహరించిన కైలాశ్ గహ్లోత్ సోమవారం భాజపాలో చేరారు. ఢిల్లీ రవాణా శాఖ మంత్రిగా పనిచేసిన గహ్లోత్ ఆదివారం ఆప్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి కేజ్రీవాల్ కు లేఖ పంపిన విషయం తెలిసిందే. ఢిల్లీ ప్రభుత్వం అసంపూర్తి హామీలు ఇస్తోందని.. పార్టీ తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటోందని కైలాశ్ గహ్లోత్ ఆ లేఖలో ఆరోపించారు. ఢిల్లీ ప్రజలకు సేవ చేయాలనే నిబద్ధతతో ఏర్పడిన ఆప్ ఆశయాలను ఆ పార్టీ నేతల రాజకీయ ఆశయాలు అధిగమించాయని మండిపడ్డారు. ఢిల్లీ మంత్రి కైలాశ్ గహ్లోత్ రాజీనామాపై ఆప్ ఎంపీ సంజయ్‌సింగ్ స్పందిస్తూ.. భాజపా దిగజారుడు రాజకీయాలతో కుట్రలను విజయవంతంగా అమలుచేస్తోందని మండిపడ్డారు. భాజపా ఒత్తిడి వల్లే తాజా పరిణామం చోటుచేసుకుందని.. గహ్లోత్‌ను సీబీఐ, ఈడీ వంటి ఏజెన్సీలు టార్గెట్ చేశాయని ఆరోపించారు. ఐదేళ్ల పాటు ప్రభుత్వంలో ఉన్న గహ్లోత్ ఎలాంటి ఆరోపణలు చేయలేదన్నారు. భాజపా ఇచ్చిన స్క్రిప్టు ప్రకారమే ఆయన ఇప్పుడు ఆరోపిస్తున్నారని పేర్కొన్న సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా కైలాశ్ స్పందించారు. “ఇది నాకు సులభమైన నిర్ణయం కాదు. అన్నా హజారే సమయం (అన్నా హజారే ఆధ్వర్యంలో 2011-12 సమయంలో దేశంలో పెద్దఎత్తున అవినీతి వ్యతిరేక ఉద్యమం జరిగిన విషయం తెలిసిందే) నుంచి నేను ఆప్‌లో ఉన్నాను. ఎమ్మెల్యే, మంత్రిగా ఢిల్లీకి నావంతు సేవలు అందించాను. ఇది రాత్రికి రాత్రి తీసుకున్న నిర్ణయమని కొందరు భావిస్తున్నారు. ఒత్తిడి వల్లే ఈ అడుగు వేశానని అంటున్నారు. ఒత్తిడి వల్ల ఎప్పుడూ నేను ఏ నిర్ణయం తీసుకోలేదని వారికి స్పష్టం చేస్తున్నాను” అని వెల్లడించారు. ఇదిలాఉంటే.. మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొని.. జైలుకు వెళ్లి వచ్చిన ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రజలు మళ్లీ తనకు విశ్వసనీయత సర్టిఫికెట్ ఇచ్చేవరకూ పదవిలో ఉండబోనని కొన్ని నెలల క్రితం ప్రకటించిన సంగతి తెలిసిందే. అప్పుడు ముఖ్యమంత్రి పదవి కోసం ఆతిశీ, సౌరభ్ భరద్వాజ్, రాఘవ్ ఛడ్డా, కైలాశ్ గహ్లోత్ పేర్లు వినిపించాయి. చివరకు ఆతిశీ వైపే పార్టీ మొగ్గుచూపింది. అది కూడా కైలాశ్ అసంతృప్తికి కారణం కావొచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కాగా.. ఎమ్మెల్యే రఘువిందర్ షోకీన్ రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్నారని ఆప్ తెలిపింది.

## ముగిసిన 'మహా' ప్రచారం..

**చివరిరోజు 'యాడ్' వార్**

- హోరాహోరీగా సాగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెర



ముంబై: మహారాష్ట్రలో హోరాహోరీగా సాగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారం.. చివరి రోజు మరింత వేడెక్కింది. ప్రత్యర్థుల వైఫల్యాలు ఇవేనంటూ అధికార, విపక్షాలు వార్తాపత్రికల్లో ఇచ్చిన ప్రకటనల రూపంలో వార్ కొనసాగింది. ఇదే సమయంలో కర్ణాటక పథకాలపై మహారాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రకటనలను సిద్ధరామయ్య ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. విపక్షాల హయాంలో చోటుచేసుకున్న ఘటనలతో మహాయుతి సంకీర్ణ ప్రభుత్వంలో భాగమైన భాజపా వార్తాపత్రికల్లో ప్రకటనలు ఇచ్చింది. ముంబయి ఉగ్రదాడులు మొదలు కొవిడ్ కిట్ కుంభకోణం వరకు అనేక అంశాలను ప్రస్తావించింది. పాల్ఘర్‌లో సాధువుల హత్య, రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు సీబీఐ విచారణ నిలివేసిన ఉద్ధవ్ ఠాక్రే, ముంబయి రైలు పేలుళ్లు, అంబానీ ఇంటికి బెదిరింపులు, అవినీతి ఆరోపణలతో పత్రికల్లో ప్రకటన ఇచ్చింది. ఇదే సమయంలో రాష్ట్రంలో మహాయుతి ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతికి సంబంధించి ఎంవీఏ కూడా ప్రకటనలు ఇచ్చింది. హిట్ అండ్ రన్ కేసులు, మహిళలపై నేరాలు, నెరవేర్చని హామీలు, శివాజీ విగ్రహం ఏర్పాటులో అవినీతి, ప్రభుత్వ నియామకాల వంటి విషయాలను పేర్కొంది. మహారాష్ట్ర వ్యతిరేక పాలనకు ముగింపు పలకాలని ఓటర్లకు పిలుపునిచ్చింది.

**'మహా' ప్రభుత్వంపై చర్యలు...**

తమ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోన్న గ్యారంటీ పథకాలకు సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ప్రకటనలు జారీ చేస్తోందని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆరోపించారు. ఓట్ల కోసం ఆ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు మహాయుతి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఈ క్రమంలో మహాయుతి ప్రభుత్వంపై చట్టపరమైన చర్యలను పరిశీలిస్తున్నామని చెప్పారు.

**చివరి రోజు హోరాహోరీ ప్రచారం..**

ఎన్నికల ప్రచార చివరి రోజు ఆయా పార్టీల అగ్రనేతలు ముమ్మరం ప్రచారం నిర్వహించారు. ముంబయి బాంద్రా-కుర్లా కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. లక్షల మందికి ఉపాధి కల్పించే రూ.లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు మహారాష్ట్ర నుంచి తరలివెళ్లాయని ఆరోపించారు. ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్.. పుణె, అహిల్యానగర్‌లో ప్రచారం చేశారు. భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా.. బేలాపుర్, అక్కల్‌కోట్‌లో, నితిన్ గడ్కరీ గోండియాన, నాగ్‌పుర్‌లలో సుడిగాలి పర్యటనలు చేశారు. ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్.. బారామతితోపాటు అష్టీ, ఫల్తాన్ ఇందాపుర్‌లలో ప్రచారం చేశారు.

## బిజేపీ నేత నవనీత్ కౌర్‌పై అల్లరి మూకల దాడి

- పోలీసులకు ఫిర్యాదు చేసిన మాజీ ఎంపీ
- 48 గంటల్లోగా దోషులను శిక్షించాలని పోలీసులకు డెడ్‌లైన్



అమరావతిః బిజేపీ నాయకురాలు, మహారాష్ట్ర అమరావతి మాజీ ఎంపీ నవనీత్ కౌర్ రాణా.. ఎన్నికల ర్యాలీ కార్యక్రమంలో అల్లరి మూకలు దాడి చేశాయి. శనివారం సాయంత్రం అమరావతిలో జరిగిన ఈ ఘటనలో కొందరు యువకులు కుర్చీలు విసిరారు. ఆమె అనుచరులపై దాడి చేశారు. దీంతో మాజీ ఎంపీ నవనీత్ రాణా పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం బిజేపీ నాయకురాలు నవనీత్ రాణా అమరావతిలోని ఖల్లార్ గ్రామంలో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. అక్కడ దర్యాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో బిజేపీ అభ్యర్థి రమేష్ బుందిలే కు మద్దతుగా ఆమె ప్రచారంలో పాల్గొన్నారు. ఫిర్యాదు చేసిన తరువాత మాజీ ఎంపీ నవనీత్ రాణా మీడియాతో మాట్లాడారు. “పోలీసులు త్వరగా చర్యలు చేపట్టాలి.. దోషులను 48 గంటల్లోగా అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నా.. లేకపోతే మా కార్యకర్తలు కూడా దాడి చేసిన వారిపై తగిన రీతిలో సమాధానం చెబుతారు.

ఎవరినీ అరెస్టు చేయకపోతే అమరావతిలోని మొత్తం హిందూ సమాజం ఇక్కడ ఏకమవుతుంది.” అని హెచ్చరించారు. దాడి ఘటన గురించి నవనీత్ రాణా మీడియాకు వివరించారు. “మేము శాంతియుతంగా ఖల్లార్ గ్రామంలో ప్రచారం చేసుకుంటున్నాం. ప్రచార కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఒక వేదిక ఏర్పాటు చేశారు. నేను వేదికపైకి వెళుతుండగా.. కొందరు మతపరమైన నినాదాలు చేశారు. నా గురించి అసభ్యకర వ్యాఖ్యలు చేశారు. బిజేపీ కార్యకర్తలు వారిని అడ్డుకున్నారు. కార్యక్రమంలో ఇలాంటి నినాదాలు ఇవ్వకూడదని వారించారు. కానీ ఆ అల్లరి మూకలు ఇంకా రెచ్చిపోయారు. నేను కూడా వేదిక పై నుంచి అందరినీ శాంతియుతంగా కూర్చోవాలని కోరాను. ఇదంతా సాయంత్రం 5 గంటల సమయంలో జరిగింది. మా పార్టీ కార్యకర్తలపై ఆ అల్లరి మూకలు దాడి చేశారు. కుర్చీలు విసిరారు. మరి కొందరు కుర్చీలు విరగ్గొట్టారు. దీని వల్ల అక్కడున్న దివ్యాంగులు చాలా ఇబ్బంది పడ్డారు. ఇదంతా ఉద్ధవ్ ఠాక్రే అనుచరులే చేశారని నాకు తెలిసింది. ఈ తాలుకా ప్రెసిడెంట్.. ఉద్ధవే ఠాక్రేకి అభిమాని. ఆయన ఇదే గ్రామంలో నివసిస్తున్నాడు. ఆయన అనుచరులే ఇదంతా చేశారు. వారు ఒకటి చేస్తే.. మేము రెండు చేస్తాం.

వారి భాషలోనే సమాధానం చెబుతాం. అప్పుడే వారికి అర్థమవుతుంది. బిజేపీ ప్రచార కార్యక్రమంలో హింస చెలరేగడంపై స్థానిక పోలీస్ అధికారిక కిరణ్ వంఖాడే స్పందించారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. “ఎన్నికల ప్రచార కార్యక్రమంలో రెండు వర్గాల మధ్య గొడవ జరిగింది. దీంతో ఇరు వర్గాలు హింసకు పాల్పడ్డాయి. కానీ అక్కడ పోలీసుల భద్రత ఉండడంతో త్వరగా పరిస్థితులు అదుపులోకి వచ్చాయి. నవనీత్ రాణా ఫిర్యాదు నమోదు చేశారు. ఎన్నికల దృష్ట్యా ఖల్లార్ గ్రామంలో హింసాత్మక ఘటనలు జరగకుండా ఒక పోలీస్ చెక్ పాయింట్ ఏర్పాటు చేయడం జరిగింది. దాడి ఘటనలో విచారణ చేస్తున్నాం. మొత్తం 45 మందిపై ఫిర్యాదు నమోదు చేశారు. వీరిలో 5 మందిని గుర్తించి అరెస్టు చేశాం. ప్రజలు ఎన్నికల సమయంలో అప్రమత్తంగా ఉండాలి. ఎటువంటి తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దు.” అని అమరావతి రూరల్ క్రైమ్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ వాంఖడే అన్నారు.

## కోల్‌కతా ఘటనలో నిందితుడి
# గొంతు వినిపించకుండా పోలీసుల హారన్లు




కోల్‌కతా: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా హత్యాచార ఘటన ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న సంజయ్ రాయ్ విషయంలో పోలీసులు కాస్త చిత్రంగా ప్రవర్తించారు. అతడి కేకలు మీడియాకు వినిపించకుండా ఏకధాటిగా హారన్లు మోగించారు. ఇంతకీ అలా ఎందుకు చేశారంటే..? నవంబర్ 11న కోర్టుకు తీసుకువచ్చినప్పుడు సంజయ్ రాయ్ సంచలన ఆరోపణలు చేశాడు. ఈ కేసులో తనను ఇరికించారని, తనకు వ్యతిరేకంగా కోల్‌కతా మాజీ పోలీస్ కమిషనర్ వినీత్ గోయల్ కుట్ర పన్నారని సంజయ్ పోలీసు వ్యాన్ నుంచి గట్టిగట్టిగా కేకలు వేశాడు. తాను నిర్దోషినని కోర్టు నుంచి తీసుకెళ్తున్న సమయంలో అతడలా అరిచాడు. మరోసారి అలాంటి పరిస్థితి తలెత్తకుండా.. అతడి వాయిస్ మీడియాకు వినిపించకుండా పోలీసులు ఆపకుండా హారన్లు మోగించారని ఈ వ్యవహారాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన కొందరు వెల్లడించారు.

**ర్యాగింగ్ భూతం.. వైద్యవిద్యార్థిని 3 గంటలు నిలబెట్టడంతో..**

ఆగస్టు 9వ తేదీ రాత్రి ఆర్జీ కర్ ఆసుపత్రి సెమినార్ రూమ్‌లో ఒంటరిగా నిద్రిస్తున్న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన తీవ్ర నిరసనలకు దారితీసింది. పశ్చిమ బెంగాల్ హైకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ ఈ కేసును విచారిస్తోంది. దీనిలో భాగంగా గత నెల ప్రత్యేక కోర్టుకు అభియోగాలు సమర్పించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్ పేరును మాత్రమే చేర్చింది. సామూహిక అత్యాచారం విషయాన్ని అభియోగ పత్రంలో ప్రస్తావించలేదు. ఆసుపత్రి ఆవరణలోని సీసీటీవీలో నమోదైన దృశ్యాల ఆధారంగా సంజయ్‌ను ఆగస్టు 10న కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

## భారత్-అమెరికా మధ్య వాణిజ్య యుద్ధం ఖాయం

- ట్రంప్ తీసుకొనే కొన్ని నిర్ణయాలు కారణం కావచ్చు
- అమెరికా కాంగ్రెస్ సభ్యుడు సుహాస్ ఆందోళన



వాషింగ్టన్ : ట్రంప్ సర్కారు భారత్‌పై టారిఫ్‌లు విధిస్తే అది వాణిజ్య యుద్ధానికి దారితీయొచ్చని అమెరికా ప్రతినిధుల సభ సభ్యుడు సుహాస్ సుబ్రహ్మణ్యం అభిప్రాయపడ్డారు. తాను మాత్రం పన్నులను వ్యతిరేకిస్తానని చెప్పారు. ట్రంప్ సర్కారు ఏర్పడగానే భారత్ ఎగుమతులపై భారీగా పన్నులు విధిస్తారన్న ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో సుహాస్ ఈ వ్యాఖ్యలు చేయడం విశేషం. “టారిఫ్‌లు విధించడానికి నేను మద్దతు ఇవ్వను. అది నిజంగా చెడు చేస్తుందని నమ్ముతాను. వాణిజ్య యుద్ధానికి దారి తీయొచ్చు. ఇది ఏ దేశానికీ ప్రయోజనకరం కాదని నమ్ముతున్నాను. భారత్‌లో చాలా కంపెనీలు బాగా పని చేస్తున్నాయి. వాటిల్లో చాలా అమెరికాలో కూడా కార్యకలాపాలను విస్తరిస్తున్నాయి. ఆర్థికంగా ఇరుదేశాలు కలిసి మరింత పనిచేయాలి. అప్పుడే బలపడతాము. భారత్ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. ఈనేపథ్యంలో అమెరికా-భారత్ సంబంధాలు బలపడటం ఇరుపక్షాలకు చాలా కీలకం” అని పీటీఐ వద్ద వ్యాఖ్యానించారు. అమెరికా వలస వ్యవస్థలో మార్పులు అవసరమని సుహాస్ అభిప్రాయపడ్డారు. “ఇక్కడ గ్రీన్ కార్డ్, పౌరసత్వం పొందడానికి అవసరమైన హెచ్1బి పై వచ్చినవారు ప్రయత్నించడం గురించి విన్నాను.

మా ఇమిగ్రేషన్ వ్యవస్థను పూర్తిగా సంస్కరించాల్సి ఉంది. చట్టపరమైన వలసలపైనే దృష్టిపెట్టాలి. ఎటువంటి పత్రాలు లేకుండా వచ్చే వలసల గురించి చాలా విన్నాను. నేను సరిహద్దులను రక్షించుకోవడానికే కచ్చితంగా ప్రాధాన్యం ఇస్తాను. కానీ, అదొక్కటే సరిపోదు.. ఇంకా చేయాల్సింది చాలా ఉంది. ట్రంప్ సర్కారు ప్రతిపాదించిన ప్రభుత్వ సంస్కరణలంటే కేవలం ఉద్యోగులను తొలగించడం, కాంట్రాక్టులను రద్దు చేయడమే కాదన్న విషయం గ్రహించాలి. ఉద్యోగాల కోతల యత్నాలను నేను వ్యతిరేకిస్తాను” అని సుహాస్ వెల్లడించారు. సుహాస్ అతిత్వరలో ప్రతినిధుల సభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆ సభ అమెరికా విదేశాంగ విధానాలను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. సరికొత్తగా ఎంపికైన ప్రతినిధుల సభలో ఆరో భారతీయుడిగా సుహాస్ నిలిచారు.

## టీటీడీ స్థానిక ఆలయాల క్యాలెండర్లను ఆవిష్కరించిన టీటీడీ ఛైర్మన్

తిరుమల : టీటీడీ స్థానిక ఆలయాల క్యాలెండర్లను టీటీడీ ఛైర్మన్ శ్రీ బి ఆర్ నాయుడు, ఈవో శ్రీ జె. శ్యామల రావుతో కలిసి ఆవిష్కరించారు. తిరుమల అన్నమయ్య భవనంలో సోమవారం టీటీడీ బోర్డు మీటింగ్ అనంతరం ఈ కార్యక్రమం జరిగింది.

టీటీడీ స్థానిక ఆలయాలైన తిరుమలలోని శ్రీ భూ వరాహ స్వామి, తిరుపతి సమీపంలోని పేరూరు శ్రీ వకుళమాత ఆలయం, అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి, నారాయణవనం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి, నాగలాపురం శ్రీ వేద నారాయణస్వామి, కార్వేటినగరం శ్రీ వేణుగోపాలస్వామి, ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి మూల మూర్తులు, ఉత్సవమూర్తులతో కూడిన క్యాలెండర్లను టీటీడీ అత్యద్భుతంగా రూపొందించి ముద్రించింది. ఈ క్యాలెండర్లు బుధవారం నుంచి అందుబాటులోకి రానున్నాయి. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో సి హెచ్ వెంకయ్య చౌదరి, పలువురు బోర్డు సభ్యులు, జేఈవో వీరబ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో
# ఘనంగా ముగిసిన చండీయాగం



తిరుపతి : తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో శ్రీ కామాక్షి అమ్మవారి హోమం (చండీయాగం) సోమవారం వైభవంగా ముగిసింది. నెల రోజుల పాటు జరుగుతున్న హోమ మహోత్సవాల్లో భాగంగా నవంబరు 10 నుంచి 18వ తేదీ వరకు చండీయాగం నిర్వహించారు. ఇందులో భాగంగా యాగశాలలో ఉదయం 8 నుండి 11 గంటల వరకు చండీహోమం సమాప్తి, మహాపూర్ణాహుతి, కలశ ఉద్వాసన, మహాభిషేకం, అమ్మవారి మూలవర్లకు కలశాభిషేకం నిర్వహించారు. సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు శ్రీ కపిలేశ్వరస్వామివారి కలశస్థాపన, పూజ, జపం, హోమం, నివేదన, హారతి నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ దేవేంద్రబాబు, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**నవంబరు 19 నుంచి రుద్రయాగం :** శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో నవంబరు 19 నుంచి 29వ తేదీ వరకు శ్రీ కపిలేశ్వరస్వామివారి హోమం (రుద్రయాగం) జరుగనుంది. గృహస్తులు రూ.500/- చెల్లించి టికెట్ కొనుగోలు చేసి ఒక రోజు హోమంలో పాల్గొనవచ్చు.

# గుజరాత్‌లో సబర్మతి రివర్ ఫ్రంట్‌కు ఓ న్యాయం

● తెలంగాణలోని మూసీ పునర్జీవానికి మరో న్యాయమా ?
● టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాజకీయంగా బిఆర్ఎస్ గ్రాఫ్ పడిపోయిన ప్రతిసారి కిషన్ రెడ్డి బయటకు వచ్చి, బిఆర్ఎస్ ను కాపాడేందుకు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం మూసీ పరీవాహక ప్రాంత ప్రజలపై కక్షపూరిత ధోరణి అవలంభిస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిన వాక్యాలను ఖండిస్తూ ఈ రోజు గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గుజరాత్ లో సబర్మతి రివర్ ఫ్రంట్ కు ఓ న్యాయం, తెలంగాణలోని మూసీ పునర్జీవానికి మరో న్యాయమా అని అన్నారు. మూసీ ఉన్న ప్రాంతాల్లో ముగ్గురు బీజేపీ ఎంపీలు ఉన్నారు..ఎప్పుడు వారి బాధలు పట్టించుకోలేదు. మూసీ పరీవాహక ప్రజలు ప్రాంతాల్లో కలుషిత నీరు, గాలి మధ్య దుర్భర జీవితం గడుపుతున్నారని, నల్గొండ ప్రజల బాధలు తెలుసు కాబట్టే రేవంత్ రెడ్డి గారు మూసీ పునర్జీవం చేయాలని భావిస్తున్నారు. బీజేపీ ఎంపీలు ఒక్కొక్కరు ఒక్కోలా మాట్లాడుతున్నారని, నమామి గంగే ను చూసి ప్రభుత్వం నేర్చుకోవాలని కిషన్ రెడ్డి అంటున్నాడు తెలంగాణలో మాత్రం మూసీ పునర్జీవానికి వ్యతిరేకించడం ఏంటని ప్రశ్నించారు. పదేళ్ళ కేంద్రంలో ఉండి అనేక అవినీతి ఆరోపణలు ఉన్నకేసీఆర్,కేటీఆర్ ని కాపాడారు. బీజేపీ, బిఆర్ఎస్ రెండు ఒక్కటే.. మరో సారి కేటీఆర్ నీ కాపాడే ప్రయత్నం కిషన్ రెడ్డి చేస్తున్నారన్నారు, లగచర్ల లో కలెక్టర్ మీద దాడి అంటే.. మీకు అవమానం కదా.. లగ చర్ల దాడి నీ డైవర్ట్ చేసేందుకు కిషన్ రెడ్డి మూసీ నిద్ర పెట్టుకున్నారన్నారు, లక్ష యాభైవేల కోట్లు అని సీఎం రేవంత్ రెడ్డి గారు అన్నట్లు.. అబద్ధపు ప్రచారం చేశారు. మూసీ ప్రక్షాలను డీపీఆర్ తయారు కాకుండనే అవినీతి జరిగిందని మాట్లాడడం విడ్డురంగా ఉందన్నారు.





# ఇందిరాగాంధీ అసాధారణ వ్యక్తి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సాధారణ మహిళా అసాధారణ శక్తిగా ఎదిగిన తీరుకు ఇందిరాగాంధీ ప్రస్థానం నిదర్శనమని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు. మంగళవారం ఇందిరాగాంధీ జయంతి (నవంబర్ 19) సందర్భంగా ప్రధానిగా ఈ దేశ గమనాన్ని మార్చిన ఆమె విప్లవాత్మక నిర్ణయాలను, ఆదర్శవంతమైన విధానాలను మంత్రి సురేఖ స్మరించుకున్నారు. భారతదేశం బ్రిటీష్ పాలనలో వున్న సమయంలో, తన చిన్నతనంలోనే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించేందుకు వానర సైన్యాన్ని ఏర్పాటు చేసిన ధీశాలి ఇందిరా గాంధీ అని మంత్రి సురేఖ అన్నారు.

ఒక్కో మెట్టు ఎక్కుతూ ఈ దేశ ప్రప్రథమ మహిళా ప్రధానిగా ఆమె సాగించిన రాజకీయ ప్రస్థానం ఆ తర్వాత ఎందరో మహిళలకు స్ఫూర్తిగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. నాలుగు పర్యాయాలు ప్రధానిగా ఇందిర తన పాలనాకాలంలో తీసుకున్న నిర్ణయాలు మన దేశాన్ని శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దాయని అన్నారు. ఇండియా అంటే ఇందిరా, ఇందిరా అంటే ఇందిరా అనేంతగా ఇందిరా గాంధీ ఖ్యాతి విశ్వవ్యాప్తమైందని మంత్రి తెలిపారు. పాకిస్తాన్ తో యుద్ధ సమయంలోనూ, అణు పరీక్షల సమయంలోనూ, బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దుతో పాటు పలు సంస్కరణల అమలులో ఇందిర ప్రదర్శించిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమైనవని పేర్కొన్నారు.

నాటి ప్రతిపక్షనేత వాజ్ పేయి ఇందిరాగాంధీని దుర్గామాతగా కీర్తించడం ఆమె శౌర్య పరాక్రమాలకు ప్రతీక అని మంత్రి అన్నారు. తన జీవితమంతా ప్రజా సేవలో గడిపుతానని ఇచ్చిన మాట ప్రకారం మరణించే చివరి క్షణం వరకు ప్రజా సేవలోనే గడిపిన ధన్యురాలు ఇందిరా గాంధీ అని మంత్రి వివరించారు. ఇందిరాగాంధీ ఆశయాల మేరకు మహిళల సాధికారత దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అహరహం శ్రమిస్తున్నదని మంత్రి అన్నారు. ఇందిరమ్మ రాజ్య స్థాపనే లక్ష్యంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు వేల కోట్ల రుణాలను అందిస్తూ వారి స్వయం సాధికారత దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

## సాంస్కృతిక సారథి పదవికి
# న్యాయం చేస్తా

● తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుతా ● సీఎం రేవంత్ రెడ్డితో సహా మంత్రులకు సీనియర్ నేతలకు కృతజ్ఞతలు ● సాంస్కృతిక సారథి వెన్నెల గద్దర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ సాంస్కృతిక సారథి పదవికి వంద తెస్తానని తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుతానని తెలంగాణ సాంస్కృతిక సారథి గా నియమితులైన వెన్నెల గద్దర్ స్పష్టం చేశారు. నాపై ఎంతో నమ్మకంతో నన్ను తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్పర్సన్ గా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గుమ్మడి వెన్నెల గద్దర్ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆమె ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ తన పదవికి సహకరించిన ఉప ముఖ్యమంత్రి బట్టు విక్రమార్కకి పార్లమెంటు సభ్యులు మల్లు రవి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు సీతక్క కొండా సురేఖ జూపల్లి కృష్ణారావు మరియు ఇతర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తంకుమార్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు దామోదర రాజనర్సింహా ఎమ్మెల్యేలు వివేక్ వినోదులతోపాటు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మల్కాజ్గిరి పార్లమెంటు ఇంచార్జ్ సునీతా మహేందర్ రెడ్డి ఈతర కాంగ్రెస్ పెద్దలు నన్ను నా కుటుంబాన్ని అభిమానించే పార్టీ కార్యకర్తలు అందరికీ ఆమె ఆ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు ముఖ్యంగా మా కుటుంబానికి అండదండలందిస్తున్న సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లి కార్జున్ ఖర్గే, కేసీ వేణుగోపాల్, కొప్పుల రాజు జాతీయ కాంగ్రెస్ నేతలందరికీ ఆమె మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు నాకిచ్చిన పదవికి న్యాయం చేస్తానని తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ వృత్తి కళాకారులను గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొస్తానని ఆమె ఆ ప్రకటనలో హామీ ఇచ్చారు.

## సీఎం రేవంత్ రెడ్డి టార్గెట్‌గా
# కేటీఆర్ హస్తిన పర్యటన

తెలంగాణ బ్యూరోప్రతినిదిః ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టార్గెట్ గా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం రాత్రి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ తీరును ఎండగట్టడమే లక్ష్యంగా కేటీఆర్ పెట్టుకున్నారు. బాధితులతో కలసి లగచర్ల ఘటనపై ఎస్టీ, ఎస్సీ, మహిళా కమిషన్లకు ఫిర్యాదు చేయనున్నారు. లగచర్ల ఘటనపై రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిలు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ ఆరోపించింది. రాహుల్, రేవంత్ రెడ్డిల తీరును ఢిల్లీలో ఎండగట్టాలని నిర్ణయించింది. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో కేటీఆర్ ప్రెస్ మీట్ నిర్వహించనున్నారు. వారం రోజుల క్రితమే కేటీఆర్ ఢిల్లీ వెళ్ళి అమృత్ టెండర్లలో స్కాం జరిగిందని కేంద్రమంత్రికి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. కాగా లగచర్లలో అధికారులపై దాడి ఘటనలో అరెస్టయిన బాధిత రైతుల కుటుంబాల సభ్యులు తమపై రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేసేందుకు ఆదివారం ఢిల్లీకి చేరుకున్నారు. సోమవారం జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను కలిసి రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులపై వారు ఫిర్యాదు చేయనున్నారు. వారి వెంట సత్యవతి రాథోడ్, బీఆర్ఎస్ నేతలు తరలివెళ్లారు. ప్రభుత్వం, పోలీసుల అరచకాలను, గిరిజన మహిళలపై దాడులు, అక్రమ అరెస్టులు, వారికి జరుగుతున్న అన్యాయలపై వివిధ జాతీయ కమిషన్‌లకు బాధితులు ఫిర్యాదు చేయనున్నారు. వారికి బీఆర్ఎస్ పార్టీ అండగా నిలిచింది. ఇప్పటికే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, పలు గిరిజన సంఘాల నేతల ఆధ్వర్యంలో లగచర్ల ఫార్మా బాధిత గిరిజన మహిళలు ఢిల్లీకి చేరుకున్నారు. లగచర్ల ఫార్మా బాధిత కుటుంబాలతో కలిసి జాతీయ ఎస్టీ కమిషన్, జాతీయ మహిళ కమిషన్, జాతీయ మానవహక్కుల కమిషన్, జాతీయ ఎస్సీ కమీషన్ చైర్మన్‌లకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫిర్యాదు చేయనున్నారు.

# కాంగ్రెస్ లాంటి ప్రభుత్వాన్ని ఎన్నడూ చూడలేదు

● ఎంపీ ఈటల రాజేందర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గిరిజన రైతులను, దళిత బిడ్డలను వందల మంది పోలీసులు విపరీతంగా కొట్టి థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైలుపాలు చేసినప్పుడు బాధ్యత కలిగిన ప్రతిపక్ష పార్టీగా డీకే అరుణ, మహేశ్వర్ రెడ్డి నేను సోమవారం ఆ కుటుంబాలను ఓదార్చడానికి, అండగా ఉండడానికి, భరోసా ఇవ్వడానికి వెళ్తుంటే అకారణంగా పోలీసులు మమ్మల్ని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇలాంటి దుర్మార్గమైన ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని చూడలేదు. రేవంత్ రెడ్డికి ఆదర్శం కేసీఆర్ ఏమో... గతంలో చిన్న పిలుపునిచ్చిన హౌస్ అరెస్ట్ పేరిట ఆనాడు ప్రజాస్వామ్యాన్ని కాలరాసి నియంతలా వ్యవహరించిన వారికి ప్రజలు ఏ గుణపాఠం చెప్పారో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అదే గుణపాఠం తప్పదు. ప్రజాప్రతినిధులుగా మా విధులను ఆటంకం కలిగించిన వారి మీద పార్లమెంట్లో తప్పకుండా ప్రివిలైజ్ మోషన్ మూవ్ చేస్తామని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన రేవంత్ రెడ్డిని అడుగడుగునా నిలువరించే రోజు వస్తుంది. గత ప్రభుత్వం పతనం అవడానికి పది సంవత్సరాలు పడితే ఈ ప్రభుత్వం తూ.. అనిపించుకోవడానికి ఏడాది కూడా పట్టలేదు. ఇలాంటి నియంత్రత్వ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి రాబోయే కాలంలో ప్రజలు సమైక్యమవుతారని హెచ్చరిస్తున్నాను. బాస్ ల ఆదేశాలతో అధికారులు చట్టాన్ని, తమ పరిధిని మరిచిపోయి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం, అవమానపరుస్తున్న వారికి తప్పకుండా రాబోయే కాలంలో శిక్ష ఉంటుందని హెచ్చరించారు.

# హరీష్‌రావు నా ఫోన్ ట్యాపింగ్ చేయించారు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ నేత, చక్రధర్ గౌడ్ ఫిర్యాదుపై గతంలో రెండుసార్లు పోలీసులు విచారణ చేశారు. బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి హరీష్ రావు తన ఫోన్ ట్యాప్ చేయించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. సోమవారం మరోసారి విచారణకు రావాలని పోలీసులు ఆదేశించడంతో జూబ్లీహిల్స్ ఏసిపి ముందు చక్రధర్ గౌడ్ విచారణకు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ కొనసాగుతోంది. ఫోన్ ట్యాపింగ్‌పై గతంలో డీజీపీకి, జూబ్లీహిల్స్ ఏసిపికి చక్రధర్ గౌడ్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. తన ఫోన్ ట్యాపింగ్ అయినట్లు అలర్ట్ మెసేజ్ వచ్చిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. చక్రధర్ గౌడ్ ఫిర్యాదుపై గతంలో రెండుసార్లు పోలీసులు విచారణ చేశారు. బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి హరీష్ రావు తన ఫోన్ ట్యాప్ చేయించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. సోమవారం మరోసారి విచారణకు రావాలని పోలీసులు ఆదేశించడంతో జూబ్లీహిల్స్ ఏసిపి ముందు చక్రధర్ గౌడ్ విచారణకు హాజరయ్యారు. ఆయన వద్ద ఉన్న ఆధారాలను పోలీసులు పరిశీలించి విచారణ చేశారు. ఈ సందర్భంగా సిద్దిపేటకు చెందిన చక్రధర్ గౌడ్.. కాంగ్రెస్ నాయకుడు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో తన ఫోన్ ట్యాపింగ్ అయిందని, తన ఫోన్ ట్యాపింగ్ అయినట్లు ఆపిల్ కంపెనీ ద్వారా తనకు అలర్ట్ మెసేజ్ వచ్చిందని, దీనిపై గతంలో డీజీపీకి ఫిర్యాదు చేశానని తెలిపారు. గంటన్నర పాటు పోలీసులు విచారణ జరిపి.. స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారన్నారు. అప్పటి టాస్క్ ఫోర్స్ డిసిపి రాధా కిషన్ రావు బీఆర్ఎస్ పార్టీలో చేరి హరీష్ రావుకు సరెండర్ అవ్వాలని లేకపోతే అక్రమ కేసులు పెడతామని బెదిరింపులకు దిగారన్నారు. తన వ్యక్తిగత ఫోన్‌తో పాటు తన భార్య, డ్రైవర్, తమ కుటుంబ సభ్యుల ఫోన్లు అన్ని ట్యాపింగ్ చేశారని పేర్కొన్నారు.

## తెలంగాణ అమరవీరుల గురించి ఆలోచించేది
# బీఆర్ఎస్ పార్టీ మాత్రమే : హరీశ్‌రావు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ అమరవీరుల గురించి ఒక్క బీఆర్ఎస్ పార్టీ మాత్రమే ఆలోచిస్తుందని మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. అమరుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి, పది లక్షలు ఇచ్చి అమరులను గౌరవించింది బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ మాత్రమే అని తేల్చిచెప్పారు. తుర్కయాంజల్ జేబీ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ ఛాంపియన్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్‌లో హరీశ్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ అమరవీరుల స్మారకార్థం నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనడం సంతోషంగా ఉంది. ఏటా నిర్వహిస్తున్న ఉద్యమ కారుడు, బీఆర్ఎస్ నాయకుడు నర్సింగరావుకు అభినం దనలు. అమరుల త్యాగం, విద్యార్థులు, కేసీఆర్ కృషి ఫలితం తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. ఇవాళ తెలంగాణ అన్ని రంగాల్లో నెంబర్ వన్‌గా నిలవడానికి కేసీఆరే కారణం. ఐటీ, ఆర్థికం, వ్యవసాయం ఇలా అన్ని రంగాల్లో కేసీఆర్ నెంబర్ వన్‌గా నిలిపారని హరీశ్‌రావు గుర్తు చేశారు. పదేళ్లలో అగ్రస్థానంలో ఉన్న తెలంగాణను 11 నెలల పాలనలో రేవంత్ రెడ్డి అధ:పాతాళానికి తీసుకెళ్లాడు. హైదరాబాద్ చుట్టూ మూడు దిక్కుల సముద్రం అంటడు, దిల్‌సుఖ్‌నగర్‌లో విమానాలు అమ్ముతడు అంటడు. రాజీవ్ గాంధీ కంప్యూటర్ కనిపెట్టిండట. ఇట్ల మాట్లాడుతారు రేవంత్ రెడ్డి. సీఎం మాటలు విని పరీక్షల్లో రాస్తే ఆగమైపోతరు. రాష్ట్రం పరువు తీస్తున్నడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

# బాధితులకు ఉరిశిక్ష పడుతుందని బెదిరిస్తున్న సీఎం సోదరుడు

● మండిపడ్డ సత్యవతి రాథోడ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః సీఎం సొంత నియోజకవర్గంలో గిరిజనులపై అఘాయిత్యాలకు పాల్పడ్డారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ ఆరోపించారు. ఎన్నో ఏళ్లుగా ఆ భూములను ఆధారంగా చేసుకొని బతుకుతున్న వారి జీవనాధారాన్ని గుంజుకునే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. లగచర్లలో అర్ధరాత్రి సమయంలో పోలీసులు సృష్టించిన అరాచకంపై బాధితులు ఢిల్లీలోని జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాలోతు కవితతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. గత 9 నెలలుగా తమ భూములు ఇవ్వమని లగచర్ల రైతులు చెబుతునే ఉన్నారని సత్యవతి రాథోడ్ అన్నారు. భూములు తీసుకుంటామంటే ఆవేశంలో కొంతమంది దాడి చేశారని చెప్పారు. దాన్ని సాకుగా చూపి మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. అర్ధరాత్రి కరెంట్ తీసేసి, ఇంటర్ నెట్ బంద్ చేసి మహిళలను హింసించారని.. కొట్టారని.. బూతులు తిట్టారని అన్నారు. 51 మంది రైతులపై అక్రమ కేసులు పెట్టారని.. ఊళ్లో ఉన్న మగవాళ్లంతా పారిపోయారని చెప్పారు. మళ్లీ ఏం చేస్తారోనని ఇప్పటికీ భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ధర్మ పోరాటానికి అండగా ఉండాలని రైతులు అన్ని పార్టీల నాయకులను కోరారని సత్యవతి రాథోడ్ తెలిపారు. బీఆర్ఎస్ వారికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఇప్పటికీ కూడా పోలీసులు గ్రామంలోకి వచ్చి ఇంకా అరెస్ట్ లు చేస్తున్నారని పేర్కొన్నారు. బాధితులకు ఉరి శిక్ష పడుతుందని రేవంత్ రెడ్డి సోదరుడు బెదిరిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ భూములు గుంజుకుంటామని చెబుతున్నాడని మండిపడ్డారు. ఢిల్లీలో మాత్రమే న్యాయం జరుగుతుందని భావించి ఇక్కడకు వచ్చామని తెలిపారు. జాతీయ మానవహక్కుల కమిషన్ ను కలిసి పోలీసులు చేసిన అఘాయిత్యాలపై వివరించామని స్పష్టం చేశారు. జాతీయ ఎస్సీ, ఎస్టీ, మహిళ కమిషన్ ను కూడా కలుస్తామని వెల్లడించారు. న్యాయం జరుగుతుందని భావిస్తున్నామని అన్నారు.. రాష్ట్రపతి కూడా ఆదివాసీ బిడ్డే అని.. ఆమె మాకు సమయం ఇస్తే వారికి కూడా ఈ సంఘటనను వివరిస్తాని తెలిపారు. కొద్ది రోజులుగా బాధితుల ఆవేదన చూస్తుంటే కడుపు తరుక్కుపోతోందని అన్నారు. లగచర్ల బాధితులందరికీ బీఆర్ఎస్ పార్టీ తరపున అండగా ఉంటామని తెలిపారు.

**మా గిరిజనుల భూముల జోలికి రావద్దు : మాలోతు కవిత**

తండ్రుల వారసత్వంగా వచ్చిన భూములను ఫార్మా కంపెనీ ఇవ్వాలని అంటున్నారని మాలోతు కవిత అన్నారు. ఫార్మా సిటీ కోసం గత ప్రభుత్వం ఇప్పటికే భూములు సేకరించిందని.. దాన్ని కాదని గిరిజనుల భూములను రేవంత్ రెడ్డి లాక్కుంటున్నాడని మండిపడ్డారు. కానీ లగచర్లలో మా తండా వాసులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీవ్రంగా ఇబ్బంది పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 90 శాతం లంబాడాలు మద్దతు ఇస్తేనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అన్నారు. కానీ మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనులను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. మా గిరిజనుల భూముల జోలికి రావద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లగచర్ల బాధితులకు గిరిజన బిడ్డలందరం అండగా ఉంటామని చెప్పారు.

## ముదురుతున్న మాటల యుద్ధం
# ఎమ్మెల్యే కడియంకు రాజయ్య సవాల్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: స్టేషన్ ఘన్‌పూర్‌లో కడియం శ్రీహరి, రాజయ్య రాజకీయ ప్రత్యర్థులు. రాష్ట్ర విభజనతో రాజయ్య, కడియం శ్రీహరి ఇద్దరూ బీఆర్ఎస్‌లో చేరారు. ఇద్దరూ డిప్యూటీ సీఎంలుగా పనిచేశారు. అయితే వీరిద్దరి మధ్య చాలాకాలంగా రాజకీయ పోరు నడుస్తోంది. ఇద్దరు నేతలు సవాళు,, ప్రతి సవాళ్లు విసురుకుంటున్నారు. తెలంగాణలో హాట్ టాఫిక్‌గా మారిన స్టేషన్ ఘన్‌పూర్ రాజకీయాలు రసవత్తరంగా మారాయి. బీఆర్ఎస్ నేత, తెలంగాణ మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్యకు కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సవాల్ విసిరారు. అయితే ఈ సవాల్‌కు రాజయ్య ప్రతి సవాల్ విసిరారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో రాజయ్య, కడియం శ్రీహరి మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. ఇటీవల రాజయ్య చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను కడియం శ్రీహరి తప్పుబట్టారు. తాజాగా కడియం శ్రీహరి చేసిన విమర్శలపై రాజయ్య తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరిపై మాజీ మంత్రి తాటికొండ రాజయ్య నిప్పులు చెరిగారు. స్థాయిని మరిచి బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ను విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని కడియం శ్రీహరికి తాటికొండ రాజయ్య వార్నింగ్ ఇచ్చారు. సోమవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి తాటికొండ రాజయ్య విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. కేసీఆర్, కేటీఆర్‌లపై కడియం శ్రీహరి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు.

## కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం
# అహర్నిశలు కృషి చేస్తా: మహేష్ కుమార్ గౌడ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొంటున్న సందర్భంలో కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్, మోతి నగర్ గౌడ సంఘం అధ్యక్షుడు గంట శ్రీనివాస్ గౌడ్ తదితరులు భారీ ఎత్తులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పటాన్చెరు, ముత్తంగి, రుద్రారం వద్ద భారీ ఎత్తులో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మహేష్ కుమార్ గౌడ్ గారికి స్వాగతం పలికారు . ఈ కార్యక్రమంలో జరిగిన బైక్ ర్యాలీ పలువురును విశేషంగా ఆకర్షించింది. మహేష్ కుమార్ గౌడ్ గారి రాకతో కార్యకర్తలలో నూతన ఉత్సాహం నెలకొంది.




# ధాన్యం కొనుగోళ్లలో విప్లవాత్మకమైన సంస్కరణలు

● రైతాంగానికి ప్రోత్సాహకాలు అందించేందుకే సన్నాలకు బోనస్ ● పౌర సరఫరాల ముఖ్య కార్యదర్శి డి.ఎస్.చౌహాన్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకొచ్చిందని రాష్ట్ర పౌర సరఫరాల ముఖ్య కార్యదర్శి కమిషనర్ డి.ఎస్.చౌహాన్ పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్ లోని ఎర్రమంజిల్ ల్లో పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో డైరెక్టర్ ప్రసాద్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ చౌహాన్ మాట్లాడుతూ, ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణ లు రైతాంగానికి ప్రయోజనం కలిగించిందుకే నని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ఏర్పడ్డ మంత్రివర్గ ఉపసంఘం పలుమార్లు లోతుగా అధ్యయనం చేసి సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు చేసిన సిఫారసుల మేరకు సీఎం రేవంత్ రెడ్డి సంస్కరణలకు అంకురార్పణ చేశారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 13.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. అందుకు గాను 3045.76 కోట్లు అయినట్లు తెలిపారు. ఇప్పటి వరకు రైతులకు 1560.70 కోట్లు చెల్లించామన్నారు. కనీవినీ ఎరుగని రీతిలో ధాన్యం దిగుబడి రావడంతో ముందెన్నడూ లేని విదంగా రాష్ట్ర వ్యాప్తంగా 8066 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు కమిషనర్ తెలిపారు. ప్రభుత్వం ఇప్పటి వరకు కొనుగోలు చేసిన 13.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో 10.11 మెట్రిక్ టన్నుల ధాన్యం దొడ్డ రకం కాగా 3.02 లక్షల మెట్రిక్ టన్నులు సన్నాలు ఉన్నాయి, ఇప్పటి వరకు సన్నాలకు చెల్లించిన బోనస్ 9.21 కోట్లు అని వివరించారు. నవంబర్ 23 నాటికి సన్నాలకు అందించే బోనస్ చెల్లిపులు 90% ఉంటుందన్నారు. సాంకేతిక కారణాలతో కొంత జాప్యం జరిగిందని ఇకపై కొనుగోళ్ళు,చెల్లింపులు వేగవంతం అవుతాయాన్నారు. సంవత్సరాంతానికి పి.డి.ఎస్ బియ్యాన్ని పూర్తి స్థాయిలో నిలువరిస్తామన్నారు. జనవరి నుండి చౌకధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీకి మార్గదర్శకాలు జరి చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగా 2.81 లక్షల లబ్ది దారులకు ప్రయోజనం కలగబోతుందన్నారు. ధాన్యం కొనుగోలులో లొసుగులను నివారించేందుకే ఈ సంస్కరణలు అని చెప్పారు. ధాన్యం కొనుగోలులో దుర్వినియోగంతో పాటు ప్రభుత్వానికి నష్టం వచ్చే చర్యలను గుర్తించి సమూలంగా ప్రభుత్వం సంస్కరించినట్లు తెలిపారు. పాత పాలసిలో ఉన్న లొసుగులతో ప్రభుత్వ ఆదాయాని కి గండి పడుతుందన్నారు.ప్రభుత్వ ఆదాయానికి గండి పడడం అంటే ప్రజా సొమ్ము దుర్వినియోగం అయినట్లే నని 2014 నుండి 2023 వరకు కార్పొరేషన్ పై 58,623 కోట్ల భారం పడిందన్నారు .సంవత్సరానికి ఐదు కోట్లకు పైగా భారం పెరుగుతూ వచ్చింది,కొత్తగా వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు కేవలం సంవత్సరం లోపే 11,608.40 కోట్లు చెల్లించి ఆ భారాన్ని 47,014.68 కోట్లకు కుదించినట్లు తెలిపారు. బ్యాంక్ గ్యారెంటీ లపై ఎటువంటి అపోహలకు తావు లేదని కమిషనర్ చౌహాన్ స్పష్టం చేశారు. సి.యం.ఆర్ బియ్యం ప్రభుత్వానికి చేరంగానే బ్యాంక్ గ్యారెంటీ వాపసు ఇవ్వడం జరుగుతుందన్నారు. బ్యాంక్ గ్యారెంటీని మరో దానితో ముడి పెట్టె సమస్య లేదని ఆయన స్పష్టంగా వివరించారు. లీజ్ పేరుతో జరుగుతున్న మోసాలను అరికట్టేందుకే నో-డ్యూస్ సర్టిఫికెట్ లు తప్పనిసరి చేశామన్నారు. ప్రభుత్వ పరంగా ధాన్యం కేటాయింపులకు ఆస్కారం ఉండదన్నారు. సామర్ధ్యంతో పాటు మంచి నడవడిక ఉన్న మిల్లులకు సహజంగానే ధాన్యం కేటాయిస్తారని ఇక్కడ పైరవిలకు చోటు లేదు అన్నారు. అవకతవకలకు పాల్పడిన మిల్లర్లకు ధాన్యం ఇచ్చే ప్రసక్తి లేదని చౌహాన్ తేల్చిచెప్పారు. ఇప్పటి వరకు 362 మంది మిల్లర్లు అవకతవకలకు పాల్పడ్డారన్నారు. ఎటువంటి అవకతవకలకు పాల్పడని రైస్ మిల్లులకు 10% బ్యాంక్ గ్యారెంటీ గా నిర్ణయం తీసుకోగా అవకతవకలకు పాల్పడి అసలు చెల్లించి పెనాల్టీ చెల్లించిన వారికి 20% గా ,అసలు చెల్లించి పెనాల్టీ చెల్లించని మిల్లులకు 25% గా బ్యాంక్ గ్యారెంటీ నిర్ణయించమన్నారు. ధాన్యం కొనుగోళ్లల పర్యవేక్షణకు గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకించి ప్రత్యేక అధికారులను నియమించిందన్నారు.సన్నాలు , దొడ్డు రకాలు కలవకుండా ఉండేందుకు ప్రత్యేక కమిటీలు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్నాయన్నారు.ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఆయా కమిటీలు తనిఖీలు నిర్వహించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని డి.ఎస్.చౌహాన్ తెలిపారు.

# గిరిజనుడిపై అటవీ శాఖ అధికారుల దాడి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: చీపురు పుల్లల సేకరణకు అడవిలోకి వెళ్లిన గిరిజనుడిపై అటవీశాఖ అధికారులు దాడి చేసిన ఘటన మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చీపురు పుల్లల సేకరణకు అడవిలోకి వెళ్లిన గిరిజనుడిపై అటవీశాఖ అధికారులు దాడి చేసిన ఘటన మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిం ది. కల్లెంపల్లి గ్రామానికి చెందిన బాధితుడు కుస్రం రవీందర్ ఆదివారం మాట్లాడుతూ.. తాను, ఆత్రం బక్కయ్య కలిసి ఈ నెల 15న చీపురు పుల్లల సేకరణకు అడవిలోకి వెళ్లామని తెలిపారు. అనంతరం లక్క కోసం ఓ మోదుగ చెట్టును నరుకుతుండగా అధికారులు బేగ్, పాషా తమపై దాడి చేయబోగా బక్కయ్య తప్పించుకుని పారిపోయాడన్నారు. తనపై వారు కర్రలతో విచక్షణారహితంగా దాడి చేశారని తెలిపారు. కుష్నపల్లి రేంజ్ కార్యాలయానికి తీసుకెళ్లి తర్వాత వదిలేయడంతో ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకున్నానన్నాడు. ఆదివారం నీల్వాయి పోలీసస్టేషన్‌లో అధికారులపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్మ పున్నం మాట్లాడుతూ.. అటవీశాఖ అధికారులు గిరిజనుడిపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

## గిరిజనులపై నమోదు చేసిన
# అక్రమ కేసులు, అరెస్టులను ఆపాలి

● లగచర్ల దాడి ఘటనకు సంబంధించిన నివేదిక పది రోజులలో అందజేయాలని సిఎస్ డిజిపిలను కోరుతాం ● గ్రామాల నుంచి పోలీసులను ఖాళీ చేయించాలని ఎస్పీకి అదేశాలు ● జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్ ● లగచర్ల, రోటి బండ తండాలో పర్యటించిన నేషనల్ ఎస్టీ కమిషన్ మెంబర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ (నవంబర్ 18): లగచర్ల సంఘటనకు సంబంధించిన పూర్తి నివేదిక పది రోజులలో అందజేయాలని రాష్ట్ర సిఎస్, డిజిపిలను ఆదేశిస్తామని జాతీయ ఎస్టి కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్ చెప్పారు. పది రోజుల పాటు అరెస్టులను ఆపాలని, కమిషన్ కు తెలియజేయకుండా ఎటువంటి చర్యలు చేపట్టవద్దని స్పష్టం చేశారు. గిరిజనులపై అక్రమ కేసులు, అరెస్టులను వెంటనే ఆపాలన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా, దుద్యాల మండలంలోని రోటిబండ తాండా, లగచర్ల గ్రామాలలో ఆయన పర్యటించారు. దాడి సంఘటన వివరాలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గిరిజనులు కమీషన్ ముందు తమ గోడును చెప్పుకున్నారు. పోలీసులు అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని, రాత్రి వెళ్లల్లో వచ్చి భయాందోళనకు గురిచేస్తున్నారని ఆయనకు ఫిర్యాదు చేశారు. తమ పూర్వీకుల కాలం నుండి వచ్చిన భూములను ప్రభుత్వానికి ఇచ్చేది లేదని తెల్చి చెప్పారు. భూములు ఇవ్వనందుకే కక్ష కట్టి అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గ్రామాల నుండి పోలీసులను ఖాళీ చేయించాలని జాటోతు హుస్సేన్ నాయక్ వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డిని అదేశించారు. లగచర్ల, హకీంపేట్, పోలేపల్లి, రోటిబండ తాండా, పులిచర్ల తాండాల్లో భూ సేకరణ ద్వారా ఏర్పాటు చేసే కంపెనీల గురించి ప్రజలకు స్పష్టత ఇవ్వాలన్నారు. కొందరు ఫార్మా, మరి కొందరు రకరకాల ఇండస్ట్రీలు వస్తాయని చెప్పడం గందరగోళానికి దారి తీస్తుందన్నారు. స్థానికి ఎమ్మెల్యే అయిన ముఖ్యమంత్రి ప్రజలకు స్పష్టత ఇవ్వాలని సూచించారు. అభివృద్ధికి మేము వ్యతిరేకం కాదని, కాని అమాయక గిరిజనులు నష్టపోకుండా ప్రభుత్వ చర్యలు ఉండాలన్నారు. భూములు కొల్పోయ్యే వారికి మార్కెట్ రేట్ తో సమానంగా పరిహారం చెల్లించాలని, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని రాజకీయం చేయడం కరెక్ట్ కాదన్నారు. కొన్ని సంఘాల ఫిర్యాదు మేరకు లగచర్లకు వచ్చినట్లు తెలిపారు. కమిషన్ రాజకీయాలకు అతీతంగా అందరి కోసం పనిచేస్తుందని చెప్పారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల కోట్లలో పలికిన కోకాపేట భూములు నేడు అంధకారంలో ఉన్నాయని, అలాగే యాదగిరి గుట్ట అభివృద్ధి పేరుతో చూట్టు రియల్ ఎస్టేట్ బిజినెస్ కు తెర లేపారని ఆరోపించారు. ఇదే మాదిరి ఇక్కడ కూడా జరుగుతుందని సమాచారం వచ్చిందని చెప్పారు. సామరస్యంగా పని చేసుకోవాలంటే అక్రమ అరెస్టు ఆపాలని, లేదంటే కమిషన్ తన పని తాను చేసుకు పోతుందన్నారు.ఈ కార్యక్రమంలో హైద్రాబాద్ మల్టీ జోన్ 2 ఐజి సత్యానారాయణ, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విక్టోరియా క్జైర్ థెల్విగ్

# మిస్ యూనివర్స్ 2024

**మెక్సికో సిటీ ఎరీనాలో జరిగిన ప్రతిష్టాత్మక పోటీల 73వ ఎడిషన్ లో డెన్మార్క్ కు చెందిన విక్టోరియా క్జైర్ థెల్విగ్ మిస్ యూనివర్స్ 2024 కిరీటాన్ని గెలుచుకుంది. ప్రపంచవ్యాప్తంగా 120 మంది పోటీదారులు పాల్గొన్న అద్భుతమైన ఈవెంట్ లో గెలిచిన మొదటి డానిష్ మహిళ థెల్విగ్. ఈ ప్రకటన తర్వాత, అధికారిక మిస్ యూనివర్స్ ఇన్ స్టా గ్రామ్ పేజీ, "కొత్త శకం ప్రారంభమవుతుంది! మా 73వ మిస్ యూనివర్స్ అయిన డెన్మార్క్ కు అభినందనలు. మీ పాలన ప్రపంచవ్యాప్తంగా మహిళలకు స్ఫూర్తినిస్తుంది మరియు సాధికారత కల్పించాలని కోరుకుంటున్నాను అని ప్రకటించడం విశేషం. మరిన్ని వివరాలలోకి వెళితే...**





మిస్ యూనివర్స్ పోటీల్లో డెన్మార్క్కు చెందిన 21 ఏళ్ల విక్టోరియా కెజార హెల్విగ్ విజేతగా నిలిచింది. మెక్సికో వేదికగా జరిగిన మిస్ యూనివర్స్ 2024 పోటీల్లో 125 మంది పోటీ పడగా.. విక్టోరియా విశ్వసుందరి కిరీటాన్ని దక్కించుకుంది. ఆదివారం జరిగిన మిస్ యూనివర్స్ 73వ ఎడిషన్ పోటీల్లో విజేతగా నిలిచిన విక్టోరియాకు 2023 మిస్ యూనివర్స్ షెన్నిస్ పలాసియోస్ విశ్వసుందరి కిరీటాన్ని అలంకరించింది. ఈ మిస్ యూనివర్స్ పోటీల్లో నైజీరియాకు చెందిన చిడిమ్మ అడెట్షినా మొదటి రన్నరప్గా నిలిచింది. మెక్సికోకు చెందిన మరియా ఫెర్నాండా బెల్ట్రాన్ రెండో రన్నరప్గా నిలిచింది. ఈ మిస్ యూనివర్స్ 2024 గ్రాండ్ ఫినాలేలో భారత్కు చెందిన రియా సింఘా కూడా పాల్గొంది. అయితే ఆమె టాప్ 30లోనే ఆగిపోయింది.

**మిస్ యూనివర్స్ నిర్వహణలో డోనాల్డ్ ట్రంప్** : అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ఎన్బిసితో టై-అప్ చేసుకుని 1996 నుండి 2015 వరకు మిస్ వరల్డ్ యజమాని. ట్రంప్ మరియు 2003 నుండి, ఈవెంట్ ఆ ఛానెల్లో ప్రసారం చేయబడింది. అయితే, మెక్సికన్ వలసదారులపై ట్రంప్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యల తర్వాత 2015లో ఎన్బిసి అతనితో సంబంధాలను తెంచుకుంది. " మెక్సికో చాలా సమస్యలు ఉన్న వ్యక్తులను పంపుతోంది మరియు వారు ఆ సమస్యలను మా వద్దకు తీసుకువస్తున్నారు. వారు మాదకద్రవ్యాలను తీసుకువస్తున్నారు మరియు నేరాలను తీసుకువస్తున్నారు మరియు వారి రేపిస్టను తీసుకువస్తున్నారు, "అని వ్యాపారవేత్త తెలిపినట్లు ది గార్డియన్ నివేదించింది. ట్రంప్ ఎన్బిసితో టై-అప్ చేసుకుని వాటాను కొనుగోలు చేసి, కంపెనీకి ఏకైక యజమాని అయ్యాడు, కొన్ని రోజుల తర్వాత దానిని విక్రయించాడు. మిస్ యూనివర్స్లో పాల్గొన్న సమయంలో ట్రంప్ సెక్సిస్ట్ ప్రవర్తనకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. అతని ఆధ్వర్యంలో, 2013లో పోటీ మాస్కోకు వెళ్లింది. "నవంబర్లో మాస్కోలో జరిగే మిస్ యూనివర్స్ పోటీకి పుతిన్ వెళతారని మీరు అనుకుం టున్నారా - అలా అయితే, అతను నా కొత్త బెస్ట్ ఫ్రెండ్ అవుతాడా?" అని ట్వీట్ చేశాడు.

ప్రస్తుతం, మిస్ యూనివర్స్జెకెవన్ గ్లోబల్ గ్రూప్ మరియు లెగసీ హెూల్డింగ్ గ్రూప్ యుఎస్ఏ ఇంక్ యాజమాన్య థాయ్ సమ్మేళనం జరుగుతోంది. జెకెఎన్ గ్లోబల్ గ్రూప్ యొక్క అన్నే జకపాంగ్ జక్రాజుటాటిప్ మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ బ్రాండ్ను కొనుగోలు చేసినప్పుడు, ఆమె దానిని సొంతం చేసుకున్న మొదటి ట్రాన్స్ఉమన్ మరియు మొదటి మహిళగా చరిత్ర సృష్టించింది. ఆమె ఆధ్వర్యం లో, బిబిసి నివేదించిన ప్రకారం, పోటీ తల్లులు మరియు వివాహిత స్త్రీలను 2023 నుండి పాల్గొనడానికి అనుమతించిం ది.అయితే, నవంబర్ 2023లో జెకెఎన్ గ్లోబల్ జాక్రాజుతాటిప్ , "ఏమైనప్పటికీ నేను ఎప్పుడూ మిస్ యూనివర్స్ ఆర్గనైజేషన్ను జీవితంలో నా మొదటి ప్రాధాన్యతగా ఉంచుతాను. అది ఎంత సంతోషకరమైనది లేదా బాధాకరమైనది అయినా సరే.. మా విశ్వం యొక్క గొప్ప విజయం కోసం నేను త్యాగం చేస్తాను మరియు ప్రతిదీ చేస్తాను! " అనివివరించారు. దీని తరువాత, మిస్ యూనివర్స్లో సగం వాటాలు లెగసీ హెూల్డింగ్కు విక్రయిం చబడ్డాయి.

## మిస్ యూనివర్స్గా విక్టోరియా క్జైర్ థెల్విగ్ ఎదిగింది ఇలా.

21 ఏళ్ల విక్టోరియా కెజెర్ థీల్విగ్ ఐదేళ్ల వయసులోనే అందాల రాణి కావాలని కలలు కన్నారు. మిస్ యూనివర్స్తో సహా అంతర్జాతీయ పోటీలను వీక్షించినప్పుడు ఆమె పోటీలపై మక్కువ మొదలైంది.

17 సంవత్సరాల వయస్సులో, ఆమె తన మొదటి పోటీ మిస్ డెన్మార్క్లో పాల్గొంది మరియు రెండవ రన్నరప్గా నిలిచింది. 2022లో, ఆమె మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్లో డెన్మార్క్కు ప్రాతినిధ్యం వహించింది మరియు టాప్ 20 ఫైనలిస్టా నిలిచింది.

గ్లోబల్ పోటీకి రెండు నెలల ముందు సెప్టెంబర్లో మిస్ యూనివర్స్ డెన్మార్క్ 2024 కిరీటాన్ని థెల్విగ్ గెలుచుకుంది.

ఆమె వ్యాపారం మరియు మార్కెటింగ్లో బ్యాచిలర్ డిగ్రీని కలిగి ఉంది మరియు వజ్రాల విక్రయాలలో ప్రత్యేకత కలిగిన నగల పరిశ్రమలోకి ప్రవేశించింది. ఆమె లా డిగ్రీని అభ్యసించాలని యోచిస్తోంది మరియు హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో చదవాలని కలలు కంటుంది. 2004 సంవత్సరంలో పుట్టిన విక్టోరియా కెజార్ బిజెనెస్ అండ్ మార్కెటింగ్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. డ్యాన్స్ లోనూ ఆమె శిక్షణ పొందారు. బిజినెస్ లో స్థిరపడ్డారు. మెంటల్ హెల్త్, మూగజీవాల సంరక్షణ లాంటి అంశాల్లో ఆమె పని చేస్తున్నారు.

ఆమె యూరోపియన్ మరియు ప్రపంచ ఛాంపియన్షిప్లలో పాల్గొన్న మాజీ ప్రొఫెషనల్ డ్యాన్సర్. శ్రీమతి థెల్విగ్ కూడా నృత్యం నేర్పుతుంది.

"చాలామంది మాదకద్రవ్యాల బానిసలతో పనిచేయని కుటుంబం" నుండి "దుర్వినియోగం మరియు గాయం" నుండి బయటపడిన వ్యక్తిగా, థెల్విగ్ మానసిక ఆరోగ్య అవగాహన కోసం చురుకుగా వాదించారు. ఆమె తల్లి మరియు ఆమె నగరంలోని స్థానిక జంతువుల ఆశ్రయంలో స్వచ్ఛంద సేవకులు. మిస్ నైజీరియా చిదిమ్మా అడెత్షినా ఫస్ట్ రన్నరప్గా, మిస్ మెక్సికో మారియా ఫెర్నాండా బెల్ట్రాన్ రెండో రన్నరప్ స్థానాన్ని దక్కించుకున్నారు.





### మొదటి మిస్ యూనివర్స్ పోటీ ఎప్పుడు జరిగింది?

వివిధ రూపాల్లో అందాల పోటీలు శతాబ్దాలుగా నిర్వహించబడుతున్నప్పటికీ, 1900లలోయుఎస్ఏలో డబ్బు స్పారీతో కూడిన అధికారిక, పెద్ద-స్థాయి ఈవెంట్ ప్రజాదరణ పొందింది. ఈ రోజు మనకు తెలిసిన మిస్ యూనివర్స్కు ముందు, మిస్ వరల్డ్ మరియు మిస్ అమెరికా వంటి పోటీలు జరిగేవి. వాస్తవానికి, మిస్ యూనివర్స్ పోటీ మిస్ అమెరికా విజేత మరియు ఈవెంట్ స్పాన్సర్, పసిఫిక్ నిట్టింగ్ మిల్స్ మధ్య వివాదం నుండి పుట్టింది. పసిఫిక్ నిట్టింగ్ మిల్స్ అనేది కాలిఫోర్నియాకు చెందిన కంపెనీ, ఇది కాటాలినా స్విమ్వేర్ అనే స్విమ్వేర్ లైన్ను కలిగి ఉంది. 1951లో, మిస్ అమెరికా విజేత యోలాండే బెట్బెజ్ తన క్యాథలిక్ పాఠశాల విద్య కారణంగా స్విమ్సూట్ ధరించి చిత్రాలకు పోజులివ్వడానికి నిరాకరించింది. పసిఫిక్ నిట్టింగ్ మిల్స్ మిస్ అమెరికా నుండి వైదొలిగింది మరియు 1952 నుండి ప్రత్యర్థి పోటీలు మిస్ యుఎస్ఏ మరియు మిస్ యూనివర్స్ స్పాన్సర్లలో ఒకరిగా మారింది.









# క్రికెటర్లుగా ఎన్నో త్యాగాలు చేస్తున్నాం..

నవంబర్ 22 నుంచి ఆస్ట్రేలియా, భారత్ మధ్య బోర్డర్-గావస్కర్ ట్రోఫీ ప్రారంభంకానుంది. పెర్త్ వేదికగా జరగనున్న తొలి టెస్టుకు కెప్టెన్ రోహిత్ శర్మ దూరమయ్యే ఛాన్స్ ఉంది. అతను తన భార్య రెండో కాన్పునకు సమయం దగ్గరపడటంతో ఆసీస్కు వెళ్లకుండా భారత్లోనే ఉండిపోయాడు. శుక్రవారం రోహిత్ సతీమణి రితికా పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. అయితే, ఆస్ట్రేలియాతో తొలి టెస్టుకు అందుబాటులో ఉండడని రోహిత్ బీసీసీఐకి తెలియజేశాడట. ఈ నేపథ్యంలో భారత కెప్టెన్ తీసుకున్న నిర్ణయానికి ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్ మద్దతు పలికాడు. ఆ పరిస్థితిలో నేనున్నా అలాగే చేసేవాణ్ని. క్రికెటర్లుగా ఎన్నో త్యాగాలు చేస్తున్నాం. మేము విలాసవంతమైన జీవితాన్ని గడువుతున్నప్పటికీ వ్యక్తిగత జీవితంలో ముఖ్యమైన సందర్భాలను ఆస్వాదించలేం. అలాంటి సమయం తిరిగిరాదు. ఈ సిరీస్లో ఏదో ఒక దశలో రోహిత్ శర్మ ఆడతాడని ఆశిస్తున్నా అని హెడ్ పేర్కొన్నాడు. రోహిత్ శర్మ లేకపోయినంత మాత్రాన భారత జట్టును తక్కువ అంచనా వేయడానికి వీల్లేదని తమ జట్టుకు హెడ్ హెచ్చరించాడు. చరిత్రను బట్టి చూస్తే ఎప్పుడు కూడా భారత జట్టును తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు.
గత రెండు పర్యటనల్లో ఆటగాళ్లు గాయాల బారిన పడటంతో జట్టు ఎలాంటి ప్రదర్శన చేస్తుందో అన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. కానీ, టీమ్ఇండియా అద్భుతమైన ప్రదర్శన చేసింది అని హెడ్ వివరించాడు. 2018-19, 2020-21లో భారత జట్టు ఆస్ట్రేలియాలో అద్భుతంగా ఆడి సిరీస్లను కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే.

### ఆస్ట్రేలియా గడ్డపై

# కోహ్లీకిదే చివరి సిరీస్..!



స్వదేశంలో జరిగిన టెస్టు సిరీస్లో పేలవ ప్రదర్శనతో టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో అతడికి మాజీ కెప్టెన్ సౌరబ్ గంగూలీ మద్దతుగా నిలిచాడు. త్వరలో ప్రారంభం కానున్న ప్రతిష్ఠాత్మక బోర్డర్-గావస్కర్ ట్రోఫీ అతడికి చక్కటి అవకాశమని.. అతడు తిరిగి ఫామ్లోకి వస్తాడని ఆశాభావం వ్యక్తంచేశాడు.
కోహ్లీ ఈ ఏడాదిలో ఆడిన 12 టెస్టు ఇన్నింగ్స్లో మొత్తం 250 పరుగులు మాత్రమే చేశాడు. జట్టు కష్టకాలంలో ఉన్నప్పుడు ఔట్ అవుతూ.. నిరాశపరుస్తున్నాడు. అయితే.. ఆస్ట్రేలియాలో ఈ పరుగుల రారాజు రికార్డులు మాత్రం బాగానే ఉన్నాయి. 13 టెస్టుల్లో 54.08 సరాసరితో మొత్తం 1,352 పరుగులు చేశాడు. ఇందులో ఆరు శతకాలు ఉండటం విశేషం. ఈ గణాంకాలనే చూపుతూ కోహ్లీకి ఆస్ట్రేలియా గడ్డపై ఇది గొప్ప సిరీస్ అవుతుందని గంగూలీ పేర్కొన్నాడు. అతడి కెరీర్లో ఆసీస్ గడ్డపై ఆడే చివరి టెస్టు సిరీస్ కూడా ఇదే అయ్యే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు.
కచ్చితంగా విరాట్ ఒక ఛాంపియన్ బ్యాటర్. గతంలో అతడు ఆస్ట్రేలియా గడ్డపై విజయాలు సాధించాడు. 2014లో నాలుగు సెంచరీలు నమోదు చేశాడు. 2018లో ఒక శతకం బాదాడు. ఈ సిరీస్ను అతడు తీవ్రంగా తీసుకుంటాడు. టెస్టు క్రికెట్ కోసం ఆస్ట్రేలియాలో పర్యటించడం కెరీర్లో ఇదే చివరిసారని కూడా అతడికి తెలుసు. కాబట్టి.. ఏ కోణంలో చూసినా.. ఈ సిరీస్ అతడికి ఎంతో ప్రతిష్ఠాత్మకం అవుతుంది అని దాదా ఓ క్రీడా ఛానల్తో మాట్లాడుతూ విశ్లేషించాడు.
ఇక ఇటీవల కోహ్లీ న్యూజిలాండ్ సిరీస్లో దారుణంగా విఫలమయ్యాడు. స్పిన్నర్లను ఎదుర్కోవడంలో ఇబ్బందిపడుతున్నాడు. ఈ విషయంపైనా గంగూలీ స్పందిస్తూ.. అతడి ఫామ్పై ఎలాంటి ఆందోళన లేదన్నాడు. ఆ పిచ్లు బ్యాటింగ్కు అనుకూలించలేదని.. ఆస్ట్రేలియాలోని పరిస్థితులు వేరని వివరించాడు. న్యూజిలాండ్తో సిరీస్లో కోహ్లీ ఫామ్ గురించి లోతుల్లోకి వెళ్లాల్సిన పని లేదు. బ్యాటింగ్కు ఆ పిచ్లు పెద్దగా సహకరించలేదు. అయితే ఆసీస్లోని పరిస్థితులను మాత్రం కోహ్లీ బాగా ఎంజాయ్ చేస్తాడు. అక్కడ మంచి పిచ్లు ఉంటాయి. అక్కడ అతడు గొప్ప ప్రదర్శన చేస్తాడని నేను నమ్ముతున్నాను అని గంగూలీ తెలిపాడు.
సర్ఫరాజ్ ఖాన్ను కూడా గంగూలీని వెనకేసుకొచ్చాడు. న్యూజిలాండ్తో తొలి టెస్టులో 150 పరుగులు చేసిన అతడు.. చివరి రెండు మ్యాచ్లో విఫలమయ్యాడు. అయితే.. అతడికి బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో అవకాశం ఇవ్వాలని కోరాడు.

### తొలి టెస్టే కీలకం..

# గెలిస్తే మనదే ఆధిపత్యం



ప్రతిష్ఠాత్మక బోర్డర్-గావస్కర్ ట్రోఫీ ఆడేందుకు భారత్ సిద్ధమవుతోంది. సొంత గడ్డపై న్యూజిలాండ్ చేతిలో వైట్వాష్కు గురైన అనంతరం టీమ్ఇండియా ఆడుతున్న సిరీస్ కావడం.. డబ్ల్యూటీసీ ఫైనల్కు చేరాలంటే ఈ సిరీస్లో విజయాలు కీలకమవడంతో.. అందరి దృష్టి దీనిపైనే ఉంది. మరోవైపు జట్టును గాయాల బెడద వెంటాడుతుండగా.. తొలి టెస్టుకు దాదాపు రోహిత్ శర్మ అందుబాటులో ఉండటం లేదు. ఈనేపథ్యంలో మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ జట్టుపై కీలక వ్యాఖ్యలు చేశాడు. సిరీస్ విజయవకాశాల పైనా స్పందించాడు.
టీమ్ఇండియా ఇటీవల ప్రదర్శనను పట్టించుకోనని.. ఆస్ట్రేలియాలో పిచ్లు బ్యాటింగ్కు అనుకూలంగా ఉంటాయని హర్భజన్ పేర్కొన్నాడు. విజయావకాశాలు ఇద్దరికీ 50-50గా ఉన్నాయి. ఇటీవల భారత్ ఆడిన ఆటను నేను పరిగణనలోకి తీసుకోవడం లేదు. ఎందుకంటే ఆ పరిస్థితులు భిన్నం. గొప్ప బ్యాటర్లు కూడా బ్యాటింగ్ ఎలా చేయాలో తెలియదన్నట్లు న్యూజిలాండ్పై ఆడారు. సీనియర్లు వెళ్లి రంజీల్లో ఆడాలని సూచనలు వచ్చాయి. అయితే.. అది సమస్యను పరిష్కరించదు. ఆస్ట్రేలియాలో మంచి పరిస్థితులు ఉంటాయి. పిచ్లు బాగుంటాయి అని భజ్జీ ఓ యూట్యూబ్ ఛానల్లో విశ్లేషించాడు. టీమ్ఇండియాకు తొలి టెస్టు ఎంతో కీలకమని హర్భజన్ పేర్కొన్నాడు. భారత బ్యాటర్లు బాగా ఆడతారని భావిస్తున్నాను. మనకు పుజారా లాంటి ప్లేయర్ కావాలి. కేఎల్ రాహుల్పై చాలా విమర్శలు వస్తున్నాయి. అయితే.. అతడు క్లాస్ ప్లేయర్. విజయావకాశాలు ఇరు జట్లకు సమానంగానే ఉన్నప్పటికీ.. ఆసీస్ వైపే మొగ్గు ఉంటుందని నేను భావిస్తున్నాను. ఎందుకంటే వారు సొంత గడ్డపై ఆడుతున్నారు. మరోవైపు న్యూజిలాండ్తో సిరీస్లో వైట్వాష్ అయిన భారత్ ఆత్మవిశ్వాసం కొద్దిగా దెబ్బతింది. ఇక ఈ సిరీస్లో తొలి టెస్టు చాలా కీలకం. పెర్త్లో భారత్ శుభారంభం చేస్తే.. ఆ తర్వాత సిరీస్లో గట్టి పోటీనివ్వొచ్చు. ఒకవేళ తొలి మ్యాచ్లోనే ఓడితే మాత్రం.. టీమ్ఇండియాకు కష్టాలు మరింత ఎక్కువవుతాయి అని హర్భజన్ స్పష్టంచేశాడు.
పెర్త్ వేదికగా నవంబర్ 22 నుంచి ప్రారంభం కానున్న తొలి టెస్టుతో బోర్డర్-గావస్కర్ ట్రోఫీ ప్రారంభం కానుంది. ఫైనల్కు చేరాలంటే ఇరు జట్లకు ఇందులో విజయం సాధించడం ఎంతో కీలకం.

### ఫార్ములా4 ఇండియన్ రేసింగ్ చాంపియన్గా

# హైదరాబాద్ బ్లాక్బర్డ్స్ డ్రైవర్ అకిల్ అలీభాయ్



కోయంబత్తూరు, నవంబర్ 17: ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ (ఐఆర్ఎఫ్) లో భాగంగా జరిగిన ఫార్ములా 4 ఇండియన్ చాంపియన్షిప్ లో హైదరాబాద్ బ్లాక్బర్డ్స్ డ్రైవర్ అకిల్ అలీభాయ్ చాంపియన్గా నిలిచాడు. ఈ సీజన్లో ఆరు రౌండ్లలో విజేతగా నిలిచిన అకిల్ ఆదివారం ఇక్కడి కరీ మోటార్ స్పీడ్వే పై జరిగిన ఫైనల్ రౌండ్ చివరి రెండు రేసుల్లో దక్షిణాఫ్రికాకు చెందిన అలీభాయ్ రెండు, మూడో స్థానాల్లో నిలిచినప్పటికీ ట్రోఫీ అవసరమైన పాయింట్లు సొంతం చేసుకున్నాడు. దాంతో ఈ సీజన్లో చాంపియన్షిప్ గెలుచుకున్నాడు. ఆఖరి రోజు జరిగిన చివరి రెండు రేసుల్లో భారత డ్రైవర్, శ్రాచి రార్ రాయల్ బెంగాల్ టైగర్స్ కు చెందిన రుహాన్ అల్వా పోడియం ఫినిష్ చేసి అలీభాయ్కు గట్టి పోటీ ఇచ్చాడు. రెండో రేసులో రుహాన్ 26 నిమిషాల 55.114 సెకన్లలో అగ్రస్థానంతో ముగించాడు. అకిల్ అలీభాయ్ 27 నిమిషాల14.880) సెకన్లతో రెండో స్థానం సాధించగా, డివి నందన్ (భారత్, బెంగళూరు స్పీడ్స్టర్స్, 27:24.987సె) మూడో స్థానం దక్కించుకున్నాడు. మూడో రేసులోనూ రుహాన్ అల్వా ( 27:00.884 సె) మొదటి స్థానం దక్కించుకోగా.. అకిల్ అలీభాయ్ (27:16.425 సె) మూడో స్థానం సాధించాడు. అయినా సీజన్ చాంపియన్షిప్లో రుహాన్ కంటే 29 పాయింట్ల ఆధిక్యంతో విజేతగా నిలిచాడు. నేను ఈ సీజన్ను విజయంతో ముగించాల నుకున్నాను. కానీ అలా జరగలేదు. అయినా ఈ సీజన్ నాకు మంచి ఫలితాన్ని ఇచ్చింది. చాంపియన్షిప్ గెలుచుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఈ విజయం నన్ను ఎక్కడికి తీసుకువెళుతుందో చూద్దాం అని అకిల్ అలీభాయ్ పేర్కొన్నాడు.

**ఐఆర్ఎల్ విజేత గోవా ఏసెస్ జేఏ రేసింగ్**

ఇండియన్ రేసింగ్ లీగ్ (ఐఆర్ఎల్)లో గోవా ఏసెస్ జేఏ రేసింగ్ జట్టు చాంపియన్గా నిలిచింది. చివరి రేసులో ఆ జట్టు డ్రైవర్లు రౌల్ హైమాన్, గాబ్రియేలా జిల్కోవా 1,-2వ స్థానాల్లో నిలవడమే కాకుండా గోవా చాపియన్షిప్ను కైవసం చేసుకోవడంలో సహాయం చేశారు. యూకేకి చెందిన రౌల్ హైమాన్ (26:39.020సె) అగ్రస్థానంతో పోడియం ముగించాడు. చెక్ రిపబ్లిక్ కు చెందిన గాబ్రియేలా జిల్కోవా (27:07.684సె) రెండో స్థానం సాధించగా.. భారత్కు చెందిన మహ్మద్ ర్యాన్ ( చెన్నై టర్బో రైడర్స్) (27:29.813సె) మూడో స్థానంలో నిలిచాడు. చివరి రేసును 1,2వ స్థానాలతో ముగించినందుకు చాలా సంతోషంగా ఉన్నాం. మా కోసం రేసుల్లో గెలిచిన కార్లను మాకు అందించినందుకు మేము బృందానికి కతజ్ఞతలు. వారి కృషి వల్లే మేము చాంపియన్షిప్ను గెలుచుకోగలిగాం' అని హైమాన్ పేర్కొన్నాడు.

# బీర్ క్యాన్లతో కోచ్పై దాడి.. తలపై రక్తస్రవం



హోండురాస్లో జరిగిన కాన్ఫెడరేషన్ ఆఫ్ నార్త్, సెంట్రల్ అమెరికా అండ్ కరేబియన్ అసోసియేషన్ ఫుట్బాల్ నేషన్స్ లీగ్ క్వార్టర్ ఫైనల్స్లో మెక్సికో ప్రధాన కోచ్ జేవియర్ అగ్యిర్ ఫుట్బాల్ హింసను ఎదుర్కొన్నాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత, 65 ఏళ్ల కోచ్ ప్రత్యర్థి ప్రధాన కోచ్ రేనాల్డో రుయెడాతో కరచాలనం చేసేందుకు టచ్లైన్ వద్దకు వెళ్లాడు. ఆ సమయంలో స్టాండ్ నుండి విసిరిన డబ్బా కోచ్ తలకు తగిలి అతని గాయం రక్తస్రవం ప్రారంభమైంది. గాయం ఉన్నప్పటికీ, అగ్యిర్ మ్యాచ్ తర్వాత తన విధులను కొనసాగించాడు. శాన్ పెడ్రో సులాలోని ఎస్టాడియో ఒలింపికో మెట్రోపాలిటానోలో జరిగిన మ్యాచ్లో ఈ ఘటన జరిగింది. ఈ ఘటనను మెక్సికన్ ఫుట్బాల్ ఫెడరేషన్ ఖండించింది. ఇందుకు కారకులైన వారిని వెంటనే చర్య తీసుకోవాలని ని కోరింది. ఈ ప్రవర్తనకు మా ఆటలో చోటు లేదని మెక్సికన్ ఫుట్బాల్ ఫెడరేషన్ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ విషయాన్ని పరిష్కరించడానికి తక్షణ, నిర్ణయాత్మక చర్య తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నట్లు ఫుట్బాల్ ఫెడరేషన్ పేర్కొంది. అలాగే ఫుట్బాల్ ఆడాలి కానీ, యుద్ధభూమి కాదు అని పేర్కొంది. కూడా దాడిని హింసాత్మక ప్రవర్తనగా అభివర్ణించింది. ఆ తర్వాత విచారణకు పిలుపునిచ్చింది. ఫుట్బాల్లో ఇలాంటి ప్రవర్తనకు స్థానం లేదని తెలిపింది. ఈ సంఘటన తదుపరి సమీక్ష కోసం క్రమశిక్షణా కమిటీకి సిఫార్సు చేయబడింది.

# బుమ్రా 18 ఓవర్లు.. విరాట్ రెండుసార్లు బ్యాటింగ్



ఆస్ట్రేలియా పర్యటనకు వచ్చిన భారత్ జట్టు నెట్ ప్రాక్టీస్ తర్వాత.. ఇంట్రాస్క్వాడ్ వార్మప్ మ్యాచ్ ఆడింది. పెర్త్ పిచ్కు తగ్గట్టుగా ఉండే వాకా స్టేడియం వేదికగా జరిగింది. మూడు రోజులపాటు జరిగిన ఈ మ్యాచ్లో భారత బ్యాటర్లు, బౌలర్లకు గొప్ప సాధనే లభించింది. మూడోరోజు వార్మప్నకు సంబంధించి వీడియోను బీసీసీఐ తన సోషల్ మీడియా ఖాతాల్లో పోస్టు చేసింది. పెర్త్ వేదికగా ఆస్ట్రేలియాతో నవంబర్ 22 నుంచే తొలి టెస్టు ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. శుభ్మన్ గిల్ గాయం కారణంగా మూడోరోజు వార్మప్ మ్యాచ్ బరిలోకి దిగలేదు. విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్ తదితరులు బౌన్సీపిచ్పై బంతిని ఎదుర్కొనేందుకు కాస్త ఇబ్బంది పడ్డారు. వీరందరితో పోలిస్తే రుతురాజ్ గైక్వాడ్ నాణ్యమైన ఆటతీరు ప్రదర్శించాడు. తొలుత విరాట్ 15 పరుగులకే ఔట్ కాగా.. మళ్లీ రెండోసారి బ్యాటింగ్కు దిగి 30 పరుగులతో నాటౌట్గా నిలిచాడు. జస్ప్రీత్ బుమ్రా 18 ఓవర్లు బౌలింగ్ చేశాడు. అతడితోపాటు మరో ఇద్దరు కూడా అదేస్థాయిలో బంతులేసినట్లు సహాయక కోచింగ్ సిబ్బంది వెల్లడించింది. రెండో రోజుతో పోలిస్తే మూడో రోజు బౌలర్లు మరిన్ని ఓవర్లు వేసినట్లు అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్ తెలిపాడు.
ప్రతిఒక్కరికీ అవకాశం వచ్చేలా ప్రయత్నించాం. ఒకసారి ఔటైనప్పటికీ మళ్లీ మైదానంలోకి దిగేలా రూల్స్ను మార్చుకున్నాం. పిచ్ పరిస్థితులను అర్థం చేసుకొనేందుకు ఇదొక ఛాన్స్. బౌన్సీ పిచ్కు అలవాటుపడేందుకు అవకాశం. ఆస్ట్రేలియా పర్యటనకు రాకముందే నెట్ ప్రాక్టీస్, వార్మప్ మ్యాచ్ల గురించి ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ రోహిత్ శర్మ చర్చించారు. మూడు రోజుల వార్మప్ ఉండాలనుకున్నాం. సీనియర్లతోపాటు యువకులకు పిచ్ను అంచనా వేయడానికి అవకాశం దక్కింది. నాలుగేళ్ల తర్వాత ఇక్కడికి వచ్చి టెస్టు ఆడబోతున్నాం అని అభిషేక్ నాయర్ వెల్లడించాడు.

సిరాజ్ మనసు గొప్పది: మోర్నీ

భారత జట్టు ప్రణాళికల గురించి బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ వివరిస్తూ ఉండగా.. బ్యాటింగ్ ప్రాక్టీస్ కోసం వచ్చిన సిరాజ్ వెనకుండి మోర్నీని అనుకరిస్తూ ఉన్నాడు. అప్పుడే చూసిన మోర్నీ.. సిరాజ్పై ప్రశంసల వర్షం కురిపించాడు. లెజెండ్గా అభివర్ణిస్తూ మంచి మనసు కలిగిన క్రికెటర్ అంటూ కొనియాడాడు. సిరాజ్ గొప్ప క్రికెటర్. మంచి మనసు కలిగిన వ్యక్తి. దూకుడుగా ఉండే ప్లేయర్. ఈ సిరీస్లో అతడి ఎటాకింగ్ను చూసేందుకు ఆసక్తిగా ఉన్నా. గత సిరీస్లో క్లిష్టమైన పరిస్థితుల్లో అదరగొట్టాడు. ఇప్పుడు సీనియర్గా అతడి పాత్ర అత్యంత కీలకం. ఆల్ ది బెస్ట్ సిరాజ్ అంటూ మోర్నీ వ్యాఖ్యానించాడు.

### భారత్ పర్యటన మాకు అవమానం..

#### బాంబ్ పేల్చిన మహేశ్ తీక్షణ



శ్రీలంక క్రికెట్ జట్టు న్యూజిలాండ్పై మూడు వికెట్ల తేడాతో విజయం సాధించి, 12 ఏళ్ల విరామం తర్వాత వన్డే సిరీస్ గెలించింది. ఈ విజయంలో మహేశ్ తీక్షణ కీలక పాత్ర పోషించాడు. ఈ విజయంతో పాటు గత వర్డ్ కప్ లో తమ జట్టు ఆటతీరుపై మహేశ్ తీక్షణ స్పందించాడు. ప్రపంచకప్లో శ్రీలంక ఓడిన తీరు తమకు అవమానంగా నిలిచిందన్నారు. ఆ టోర్నమెంట్లో జట్టు దారుణమైన ప్రదర్శన చేసిందని.. గుర్తు చేస్తూ, ప్రస్తుతం జట్టు గెలుపు మార్గంలో పయనిస్తోందని తెలిపారు.
కుసాల్ మెండిస్తో కలిసి 43 పరుగుల భాగస్వామ్యంతో తీక్షణ 27 రన్స్ చేసి కీలక ప్రదర్శన చేశాడు. కీలక వికెట్లు తీసిన తీక్షణ అటు బౌలింగ్లోనూ, బ్యాటింగ్లోనూ నిలకడ రాణించాడు. న్యూజిలాండ్పై వన్డే సిరీస్ విజయం, గతంలో భారత్పై సాధించిన విజయం వంటి ఘనతలతో శ్రీలంక జట్టు పటిష్ఠంగా మారిందని తీక్షణ తెలిపారు. ప్రస్తుతం కోచ్ సనత్ జయసూర్య నేతృత్వంలో జట్టు ప్రగతిపథంలో ఉందని పేర్కొన్నారు.
ఐసీసీ టోర్నమెంట్ల ప్రాధాన్యత శ్రీలంక తమ మొదటి ప్రపంచ టెస్ట్ ఛాంపియన్షిప్ ఫైనల్కు అర్హత సాధించడమే లక్ష్యంగా పని చేస్తోందని తీక్షణ తెలిపారు. గత ఐసీసీ ఈవెంట్లలో విజయాలు, పరాజయాల అనుభవాలను ఆధారంగా తీసుకుని, ఆటతీరును మెరుగుపరచడం అత్యవసరమని అభిప్రాయపడ్డాడు.
కాగా మహేశ్ తీక్షణ వ్యాఖ్యలు శ్రీలంక క్రికెట్ సెగలు కక్కిస్తోంది. ఒకవైపు 2023 ప్రపంచకప్లో తలెత్తిన వైఫల్యాలు ఆత్మపరిశీలనకు దారితీస్తే, తాజా విజయాలు జట్టు పటిష్ఠతను స్పష్టంగా చూపిస్తున్నాయి. యువ ఆటగాళ్లను ప్రోత్సహిస్తూ, మెరుగైన జట్టు సంస్కృతిని ఏర్పరచుకుంటున్న శ్రీలంక, రాబోయే అంతర్జాతీయ టోర్నమెంట్లలో మరింత పోటీనిచ్చే అవకాశం ఉంది. దీంతో శ్రీలంక ఒకప్పటిలా మారడానికి మరెన్నో రోజుల సమయం పట్టదని క్రికెట్ అభిమానులు అంటున్నారు.

### నా అభిప్రాయం ఎందుకు?

# నేనేమన్నా గొప్ప వ్యక్తినా?



ఛాంపియన్స్ ట్రోఫీ (2025) నిర్వహణపై బీసీసీఐ, పీసీబీ, ఐసీసీల మధ్య దోబూచులాట కొనసాగుతోంది. పాక్లో నిర్వహిస్తే జట్టును పంపేదే లేదని బీసీసీఐ స్పష్టంచేసిన సంగతి తెలిసిందే. హైబ్రిడ్ మోడల్లో నిర్వహణకు అంగీకరించాలని పాక్ క్రికెట్ బోర్డును ఐసీసీ కోరింది. అయినా, పాక్ బెట్టు వీడటం లేదు. ఈక్రమంలో మాజీ క్రికెటర్లు ఎవరికి వారు తమకు తోచినవిధంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. తాజాగా ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణపై క్రికెట్ దిగ్గజం కపిల్ దేవ్ స్పందించాడు. ఇప్పుడు బాధ్యతంతా ప్రభుత్వాలపైనే ఉంది. మనలాంటివాళ్లం అభిప్రాయాలను ఇవ్వకూడదు. మనం చెప్పే మాటలు అస్సలు పరిగణనలోకే తీసుకోరు. కపిల్ దేవ్ అందరికంటే పెద్ద వ్యక్తేమీ కాదుగా అని కపిల్ వ్యాఖ్యానించాడు.
రెండు రోజుల కిందటే ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ప్రపంచ పర్యటనకు సిద్ధం చేస్తున్నట్లు ఐసీసీ ప్రకటించింది. ఇస్లామాబాద్ వేదికగా ప్రారంభించనుంది. కానీ, పీసీబీ మాత్రం పీఓకే ప్రాంతాల్లోనూ ట్రోఫీని ప్రదర్శించాలని భావించింది. కానీ, ఐసీసీ దృష్టికి బీసీసీఐ ఈ విషయాన్ని తీసుకెళ్లింది. దీంతో పీసీబీకి చెక్ పెడుతూ ఐసీసీ ట్రోఫీ పర్యటనను రద్దు చేసేసింది.
**షెడ్యూల్ ప్రకటన ఎప్పుడు? :** ఛాంపియన్స్ ట్రోఫీపై ఐసీసీ ఎటూ అడుగు వేయలేకపోతోంది. ఇప్పటికే షెడ్యూల్ను ప్రకటించాల్సి ఉంది. కానీ, ఎలా నిర్వహిస్తారనే దానిపై స్పష్టత లేకపోవడంతో షెడ్యూల్ ప్రకటన ఆలస్యమవుతోందని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. హైబ్రిడ్ మోడల్కు పాక్ అంగీకారం తెలిపితే.. వెంటనే షెడ్యూల్ను విడుదల చేయనుంది. ముసాయిదా షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి నుంచి మార్చి వరకు టోర్నీ జరగనుంది. భారత్లో వచ్చే ఏడాది జనవరి 15 నుంచి 26 వరకు ట్రోఫీ ప్రదర్శన ఉంటుంది. జనవరి 27న పాకిస్థాన్లో అఫీషియల్ కార్యక్రమం ఉండే అవకాశం ఉంది. అయితే, ఆతిథ్య దేశం విషయంలో ఐసీసీ ఏదైనా మార్పులు తీసుకుంటే మాత్రం ట్రోఫీ ప్రదర్శన షెడ్యూల్ కూడా మారనుంది.

# ఓ గురువులా అశ్విన్ చాలా విషయాలు నేర్పాడు



ఆ ఇద్దరూ ప్రత్యర్థులు. మైదానంలోకి దిగితే తమ జట్ల కోసం వికెట్ల వేట కొనసాగిస్తారు. ఒక్కసారి మ్యాచ్ బయటకు వచ్చేస్తే మాత్రం తాము ఎలాంటి దాపరికాలు లేకుండా చర్చించుకుంటామని ఆస్ట్రేలియా స్టార్ స్పిన్నర్ నాథన్ లైయన్ అంటున్నాడు. అతడు చెప్పేది భారత సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ గురించే కావడం విశేషం. ప్రస్తుతం వీరిద్దరూ మరోసారి తలపడేందుకు సిద్ధమయ్యారు. బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆసీస్తో భారత్ నవంబర్ 22న తొలి టెస్టు ఆడనుంది. అశ్విన్ స్పిన్ టెక్నిక్స్ను చూసి చాలా విషయాలు నేర్చుకున్నానని లైయన్ వ్యాఖ్యానించాడు. అశ్విన్ అద్భుతమైన బౌలర్ అని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అతడి గణాంకాలే చెబుతాయి. నా కెరీర్లో ఎక్కువగా అతడితో తలపడ్డా. పడుతూనే ఉన్నా. అశ్విన్ నుంచి చాలా విషయాలను నేర్చుకున్నా. పరిస్థితులకు త్వరగా ఎలా అలవాటుపడాలనేది అతడిని చూసే తెలుసుకున్నా. ప్రపంచంలోనే అత్యుత్తమ బౌలర్లలో అతడూ ఒకడు. ఓ గురువుగా నాకు ఎన్నో విషయాలు చెప్పాడు. అశ్విన్ బౌలింగ్ ఫుటేజీలను చూస్తూ ఉండేవాడిని. మరోసారి ఇరు జట్ల మధ్య సిరీస్ రసవత్తరంగా మారుతుందని భావిస్తున్నా. ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్కు వెళ్లాలంటే ఈ సిరీస్ అత్యంత కీలకం అని లైయన్ తెలిపాడు.

అశ్విన్ను ఆడించాలి: గంగూలీ

పెర్త్ వేదికగా జరగబోయే తొలి టెస్టులో కనీసం నలుగురు పేసర్లు ఉండేలా భారత జట్టు చూసుకోనుంది. ఇద్దరు స్పిన్ ఆల్రౌండర్లలో ఒకరికి మాత్రమే అవకాశం దక్కనుందని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. ఈక్రమంలో అశ్విన్ను తుదిజట్టులోకి తీసుకోవాలని భారత మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ వ్యాఖ్యానించాడు. ఇందులో ఎలాంటి చర్చకు ఆ ఆస్కారం లేదు. అశ్విన్ తప్పకుండా తుది జట్టులో ఉండాల్సిందే. అత్యుత్తమ స్పిన్నర్ను పక్కన పెట్టలేం. టెస్టు క్రికెట్లో స్పెషలిస్ట్ క్రికెటర్లనే బరిలోకి దించాలి. ఆస్ట్రేలియా జట్టులో ఎక్కువమంది ఎడమ చేతివాటం బ్యాటర్లు ఉన్నారు. అశ్విన్ అయితేనే వారిపై ప్రభావం చూపించగలడు అని గంగూలీ వెల్లడించాడు.

ఇంట్రాస్క్వాడ్ మ్యాచ్ ఎందుకు?: మైకెల్ వాన్

ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్ కోసం సన్నద్ధమవుతున్న భారత జట్టుపై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకెల్ వాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఆస్ట్రేలియా తో సీనియర్ జట్టు వార్మప్ మ్యాచ్ ఆడితే ఫలితం బాగుండేదని.. ఇంట్రాస్క్వాడ్తో ఆడటం వల్ల పెద్దగా ఫలితం ఉండదని వ్యాఖ్యానించాడు. భారత్ వంటి జట్టు గురించి ఆలోచించలేకపోతున్నా. ఇంట్రాస్క్వాడ్ గేమ్ ఆడాలని ఎందుకు అనుకుందో అర్థం కావడం లేదు. ఆసీస్తో టెస్టు సిరీస్ నేపథ్యంలో అక్కడి దేశవాళీ జట్టుతో వార్మప్ ఆడుంటే బాగుండేది. కనీసం ఒక్క మ్యాచ్లోనైనా ఆడాలని అనుకోకపోవడం ఆశ్చర్యమేసింది అని మైకెల్ వాన్ తెలిపాడు.

సూర్య
cinema@suryaa.com
హైదరాబాద్
మంగళవారం
19 నవంబర్ 2024



# సూర్య సినిమా

## నవంబర్ 21న తండేల్




యువ సామ్రాట్ నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా నటిస్తున్న లవ్ అండ్ యాక్షన్ డ్రామా 'తండేల్' షూటింగ్ చివరి దశలో ఉంది. చందూ మొండేటి దర్శకత్వంలో అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాస్ నిర్మిస్తున్న ఈ మూవీ మ్యూజిక్ కి మంచి స్కోప్ ఉంది. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ తన స్కోర్‌తో టీజర్, ఇతర ప్రమోషనల్ కంటెంట్‌తో మెస్మరైజ్ చేసారు. ఈ సినిమా మ్యూజిక్ జర్నీ ప్రారంభం కానుంది. తండేల్ ఫస్ట్ సింగిల్ బుజ్జి తల్లి నవంబర్ 21న రిలీజ్ కానుంది. సాంగ్ పోస్టర్‌లో లీడ్ పెయిర్ నాగ చైతన్య, సాయి పల్లవి మధ్య లవ్ అండ్ అఫెక్షన్ ని అందంగా చూపించారు. నాగచైతన్య గడ్డంతో రగ్గడ్ చార్మ్‌గా కనిపించగా, సాయి పల్లవి హాఫ్ శారీలో అందంగా ఉంది. వారి స్వచ్ఛమైన ఎక్స్ ప్రెషన్స్ హ్యాపీనెస్, సినిమాలో వారి బ్యూటీఫుల్ ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీని ప్రజెంట్ చేస్తున్నాయి.

## 'తెలుసు కదా' అంటున్న సిద్ధు జొన్నలగడ్డ



స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ తన అప్‌కమింగ్ మూవీ 'తెలుసు కదా' లో కంప్లీట్ న్యూ అండ్ స్టైలిష్ బెస్ట్ అవతార్‌లో కనిపించనున్నారు. ప్రముఖ స్టైలిస్ట్ నీరజ కోన ఈ మూవీతో డైరెక్టర్ గా డెబ్యు చేస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా మేకర్స్ మహారాష్ట్ర లో 24 రోజుల లాంగ్ షెడ్యూల్ ప్రారభించారు. సిద్దు జొన్నలగడ్డ, శ్రీనిధి శెట్టి పై చిత్రీకరిస్తున్న సాంగ్‌తో ఈ షెడ్యూల్ మొదలైయింది. ఈ షెడ్యూల్‌లో సాంగ్‌తో పాటు క్రూషియల్ టాకీ పార్ట్‌ని షూట్ చేయనున్నారు. లీడ్ యాక్టర్స్‌తో పాటు సినిమాలోని కీలక నటీనటులు పాల్గొంటున్నారు. హై బడ్జెట్, టాప్ ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సెన్సేషనల్ కంపోజర్ థమన్ ఎస్ మ్యూజిక్ అందిస్తున్నారు. జ్ఞాన శేఖర్ బాబా డీవోపీ కాగా, నేషనల్ అవార్డ్ విన్నింగ్ ప్రొఫెషనల్ నవీన్ నూలి ఎడిటింగ్ హ్యాండిల్ చేస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్, శీతల్ శర్మ కాస్ట్యూమ్ డిజైనర్.

## డివైన్ థ్రిల్లర్ తో పరిచయం కావడం నా అదృష్టం

సూపర్ స్టార్ కృష్ణ మనవడు, సూపర్ స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా తన సెకండ్ మూవీ 'దేవకి నందన వాసుదేవ'తో అలరించడానికి సిద్ధంగా వున్నారు. ఈ చిత్రానికి గుణ 369తో హిట్ కొట్టిన అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహిస్తున్నారు. ప్రశాంత్ వర్మ కథ అందించారు. మానస వారణాసి హీరోయిన్ గా నటిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పణలో లలితాంబిక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సోమినేని బాలకృష్ణ నిర్మించారు. ఇప్పటికే టీజర్, ట్రైలర్, సాంగ్స్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. నవంబర్ 22 ఈ సినిమా థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ మానస వారణాసి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.



మీ నేపథ్యం గురించి చెప్పండి?

నేను హైదరాబాదులోనే పుట్టాను. టెన్త్ క్లాస్ వరకు మలేషియాలో చదువుకున్నాను. హైదరాబాదులో ఇంజనీరింగ్ చేశాను. కార్పొరేట్లో జాబ్ చేశాను. తర్వాత మిస్ ఇండియా పోటీల్లో పాల్గొన్నాను. మిస్ ఇండియా టైటిల్ గెలిచాను. మిస్ వరల్డ్ పోటీల్లో ఇండియా ని రిప్రజెంట్ చేశాను. తర్వాత జాబ్ చేసుకోవాలా? ఈ అవకాశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలా? అని ఆలోచిస్తున్నపుడు మూవీ వర్క్ షాప్స్ కి వెళ్లాను. అక్కడ సినిమా మీద పాషన్ పుట్టింది. అక్కడే యాక్టింగ్ పై కాన్ఫిడెన్స్ వచ్చింది. కొన్ని అడిషన్స్ ఇచ్చాను. సినిమా గురించి నేర్చుకుంటున్నాను. ఇది నాకు కొత్త ప్రపంచం.

దేవకి నందన వాసుదేవ లాంటి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడం చాలా ఆనందంగా ఉంది. ఇది కమర్షియల్ డివైన్ థ్రిల్లర్. ఒక డెబ్యు యాక్టర్‌గా ఈ యూనిట్‌తో పనిచేయడం చాలా అదృష్టం. ఈ సినిమా కోసం చాలా ఎక్సయిటెడ్‌గా ఎదురుచూస్తున్నాను.

ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతోంది?

నా క్యారెక్టర్ పేరు సత్యభామ. తను విజయనగరం అమ్మాయి. ఈ సినిమా విజయనగరం బ్యాక్ డ్రాప్ లో ఉంటుంది. సత్యభామ వెరీ ప్లే ఫుల్, లవ్ బుల్, మిస్టీరియస్ గర్ల్. ఎలాంటి కష్టం వచ్చినా ధైర్యంతో నిలబడే అమ్మాయి. ఇది పర్సనల్ గా నాకు చాలా నచ్చిన క్యారెక్టర్. కథలో నా పాత్ర వెరీ స్ట్రాంగ్ గా వుంటుంది. కథలో నాది వెరీ కీ రోల్.

ఇది మీ ఫస్ట్ సినిమా కదా.. ఎందులో మీరెదురుకున్న ఛాలెంజెస్ ఏమిటి?

ఫస్ట్ మూవీ ఎప్పుడూ ఛాలెంజ్ గానే వుంటుంది. సెట్స్ లో వాడే పదాలు, డైరెక్టర్ వాడే పదాలు, సినిమా లాంగ్వేజ్ వీటన్నిటినీ అన్ స్పాట్ నేర్చుకోవాలి. స్పాంటేనియస్ గా ఉండాలి. అలాగే సత్య భామ పల్లెటూరి అమ్మాయి. ఆ బాడీ లాంగ్వేజ్, స్లాంగ్ ని వోన్ చేసుకోవడం కూడా ఛాలెంజింగ్ గా అనిపించింది. ఈ ప్రాసెస్ ని చాలా ఎంజాయ్ చేశాను. ఇది రోలర్ కోస్టర్ లాంటి రైడ్. నాకు బిగ్ లెర్నింగ్ ఎక్స్ పీరియన్స్. చాలా విషయాలు నేర్చుకున్నాను.

# పాట్నాలో పుష్పా-2



మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై సుకుమార్ దర్శకత్వంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తూ ప్రేక్షకులు ముందుకు రాబోతున్న చిత్రం పుష్ప 2. పుష్ప 1కు సీక్వెల్ గా ఈ చిత్రం రాబోతుంది. సుమారు పార్ట్ 1 వచ్చిన రెండు సంవత్సరాల తర్వాత ఈ చిత్రం రావడం విశేషం. దేవిశ్రీ ప్రసాద్ సంగీత దర్శకుడిగా నవీన్ నూలి ఎడిటర్ గా ఈ చిత్రానికి పనిచేయడం మరింత విశేషం. సునీల్, ఫాహద్ ఫాజిల్, అనసూయ భరద్వాజ్, రావు రమేష్, జగపతిబాబు తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. బీహార్ రాజధాని పాట్నాలో ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ చేయడం జరిగింది. దేశంలోనే అతిపెద్ద సినిమా అయిన పుష్ప 2 ట్రైలర్ లాంచ్ కూడా దేశంలోని అతిపెద్ద ఈవెంట్ కావడం మరింత విశేషం. దేశంలోనే ఎన్నడూ లేనివిధంగా సుమారు మూడు లక్షల మందికి పైగా ఓ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరగడం ఎంతో ఆశ్చర్యాన్ని కలిగించింది. ఇది పాట్నా చరిత్రలో ఎన్నడు జరగని పెద్ద ఈవెంట్ గా కొత్త రికార్డు సృష్టించింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా బీహార్ డిప్యూటీ సీఎం విజయ్ సేన సాహెబ్ హాజరు కావడం జరిగింది. సుమారు 900 మంది పోలీసులు, 300 మంది ప్రైవేట్ సెక్యూరిటీ వ్యక్తుల మధ్య ఈ ఈవెంట్ జరగటం విశేషం. ఈ సందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడుతూ... "బీహార్ అందిస్తున్న ప్రేమను నేను తట్టుకోలేకపోతున్నాను. నేను ఇదే తొలిసారిగా బీహార్ రావడం. పుష్ప ఎవరి దగ్గర తగ్గడు, కానీ మొదటిసారి మీ ప్రేమానురాగాలు ముందు తగ్గుతున్నాడు. పుష్పం అంటే ఫ్లవర్ అనుకుంటున్నారా, ఇప్పుడు వైల్డ్ ఫైర్. నా అభిమానులు ఈ ఈవెంట్లో ఏమైనా చిన్నపాటి తప్పులు చేసి ఉంటే దయచేసి క్షమించండి. పుష్ప 1కు మీ ప్రేమను అందించిన ప్రతి ఒక్కరికి నా ధన్యవాదాలు. గత కొద్ది సంవత్సరాలుగా దేశంలోనే ఎంతగా ఎదురు చూస్తున్నా సినిమాగా పుష్ప 2 ఉండటం, ఆ చిత్రంలో నేను ఒక భాగం కావడం నాకు ఎంతో సంతోషంగా అనిపిస్తుంది. దానికి కారణమైన ప్రతి ఒక్కరికి నా ధన్యవాదాలు. ఈ చిత్రం ఇంతటి విజయం కావడానికి ముఖ్య కారణం ప్రేక్షకులే. ప్రేక్షకులు అందరికీ పుష్ప చిత్ర బృందం తరపున ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. ఇక్కడికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిప్యూటీ సీఎం విజయ్ సేన సాహెబ్ కు, బీహార్ పోలీసులకు, అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు. పుష్ప 2 ట్రైలర్ కార్యక్రమం పాట్నాలో జరగడం నాకు ఎంతో గర్వకారణంగానూ, ఆనందంగా ఉంది ఈ చిత్రం డిసెంబర్ 5వ తేదీన మీ ముందుకు రాబోతుంది" అన్నారు.

## 'మెకానిక్ రాకీ'
### ఐదు నిముషాలు కూడా బోర్ కొట్టదు




మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మెకానిక్ రాకీ' ఫస్ట్ గేర్, ట్రైలర్ 1.0 సాంగ్స్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. డెబ్యుటెంట్ రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహిస్తున్న చిత్రంలో మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈ మూవీని ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ తాళ్లూరి నిర్మించారు. ఈ చిత్రం నవంబర్ 22న విడుదల కానుంది. ఈ సందర్భంగా వరంగర్‌లో 'మెకానిక్ రాకీ' ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. భారీగా హాజరైన అభిమానుల సమక్షంలో ప్రీరిలీజ్ ఈవెంట్ గ్రాండ్ గా జరిగింది. ఈ ఈవెంట్ లో 'మెకానిక్ రాకీ' ట్రైలర్ 2.0 లాంచ్ చేశారు. ఈ వేడుకలో ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిధులు పాల్గొన్నారు. విశ్వక్ సేన్ మాట్లాడుతూ... ఇంత గ్రాండ్ వెల్కమ్ ఇచ్చిన వరంగల్ ఫ్యాన్స్ అందరికీ థాంక్యూ సో మచ్. ఈ వేడుకకు అతిధులుగా వచ్చిన కావ్యకి, ఎమ్మెల్యేకి థాంక్యూ సో మచ్. మేము చాలా కష్టపడి సినిమా చేస్తున్నాము. ఎంతో హార్డ్ వర్క్ చేసి మా సినిమాని ప్రమోట్ చేసుకుంటున్నాము. క్రిటిక్స్, రివ్యూవర్స్ సినిమా గురించి ఏం రాసిన ఏం కామెంట్ చేసినా పర్వాలేదు. కానీ పర్సనల్ లెవెల్ లో ఎటాక్ చేయకూడదని కోరుతున్నాను. క్రిటిక్స్ రివ్యూస్ మాకు మంచి సినిమా చేయడానికి ఒక మోటివేషన్. పర్సనల్ ఒపీనియన్ చెప్పినప్పుడు ఆ పర్సనల్ ఒపీనియన్ పై మాట్లాడే ఫ్రీడమ్ అఫ్ స్పీచ్ మాకు ఉంది. ఈ సినిమా తర్వాత రివ్యూస్ గురించి క్రిటిక్స్ గురించి నేను మాట్లాడను. మీరు స్వేచ్ఛగా రాసుకోవచ్చు. మిమ్మల్ని ఇంప్రెస్ చేయడం మా పని. మీరు కూడా ఒక సినిమా గురించి రాస్తున్నప్పుడు బాధ్యతగా ఉండాలని కోరుతున్నాను. మొన్ననే మెకానిక్ రాకీ సినిమా చూశాను. ఈ సినిమా హిట్ అయినా ఫ్లాప్ అయిన మళ్ళీ సినిమా తీస్తాను. మాకు తెలిసిందంట ఒకటే సినిమా సినిమా సినిమా. అంతే ప్రాణం పెట్టి ఈ సినిమా తీశాం. ఈ స్థాయిలో ఉండడానికి కారణం అభిమానులు, ప్రేక్షకులే. నాకు ఇంత మంచి లైఫ్ ఇచ్చినందుకు థాంక్యూ సో మచ్. ప్రైడ్ ఆఫ్ ఇండియన్ సినిమా పుష్ప ట్రైలర్ వచ్చింది. అదిరిపోయింది. రేపు ఉదయం 11 గంటలకి మా ట్రైలర్ రిలీజ్ చేస్తాం. రేపు మా ట్రైలర్ చూడండి. డైరెక్టర్ రవితేజ తెలుగులో చాలా పెద్ద డైరెక్టర్ అవుతాడు. మీనాక్షి శ్రద్ధ ఇద్దరు కూడా చాలా అద్భుతంగా పెమ్ చేశారు. నిర్మత రామ్ గారు నాకు పెద్ద సపోర్ట్ సిస్టం. ఆయన లేకపోతే ఈ సినిమా ఇంపాజిబుల్. తప్పకుండా ఆయన కాలర్ ఎగరేసుకునేలా చేస్తా. చాలా మంచి సినిమా తీశాం. నవంబర్ 21న పెయిడ్ ప్రీమియర్స్ ఉంటాయి. 21 న పెయిడ్ ప్రీమియర్ కి రండి. నేను చేసిన పది సినిమాల ఎక్స్‌పీరియన్స్‌తో చెబుతున్నాను అన్నారు.

## 'హారుడు'గా శ్రీహరి



మైత్రీ బాక్సాఫీస్, మైత్రీ ఆర్ట్స్ బ్యానర్స్‌పై డాక్టర్ లక్ష్మణరావు డిక్కల, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి నిర్మిస్తున్న చిత్రం 'హారుడు'. శ్రీహరి, హెబ్బా పటేల్,వెంకట్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. రాజ్ తాళ్లూరి దర్శకత్వం వహిస్తున్నారు. షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనులు చురుగ్గా సాగుతున్న ఈ చిత్రం నుంచి తాజాగా ఈ సినిమాలో లీడ్ రోల్ చేస్తున్న శ్రీహరి ఫస్ట్ లుక్ పోస్టర్, గ్లింప్సను డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ విడుదల చేసి టీమ్‌కు ఆల్ ద బెస్ట్ చెప్పారు. ఈ పోస్టర్‌లో శ్రీహరి ఇంటెన్స్ లుక్‌లో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ 'మైత్రీ బాక్సాఫీస్, మైత్రీ ఆర్ట్స్ బ్యానర్స్‌లో వచ్చిన సినిమా ఇది. మా ఫస్ట్ పోస్టర్, టీజర్ ఆర్జీవీ గారి చేతులమీదుగా రిలీజ్ చేయడం చాలా సంతోషంగా ఉంది. ప్రొడ్యూసర్ లక్ష్మణరావు గారు ఈ సినిమాని ప్యాషనేట్‌గా నిర్మించారు. అవుట్‌పుట్ బాగా వచ్చింది. అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉంది' అని అన్నారు. నిర్మాత లక్ష్మణరావు మాట్లాడుతూ 'సినీ నిర్మాణరంగంలోకి శ్రీహరి గారి ప్రొద్బలంతో అడుగుపెట్టాం. మా బ్యానర్ విజయవంతంగా సాగాలని ఆశిస్తున్నా. మా పోస్టర్ రిలీజ్ చేసినందుకు ఆర్జీవీ గారికి థ్యాంక్యూ' అని చెప్పారు.

## కోర్టు డ్రామాలో 'ఉద్వేగం'




కళా సృష్టి ఇంటర్నేషనల్, మణిదీప్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్లపై మహిపాల్ రెడ్డి దర్శకత్వంలో జి శంకర్, ఎల్ మధు నిర్మాతలుగా ప్రేక్షకులు ముందుకు రాబోతున్న చిత్రం ఉద్వేగం. ఈ చిత్రానికి అజయ్ సినిమాటోగ్రాఫర్‌గా పని చేయగా కార్తీక్ కొడగండ్ల సంగీతాన్ని అందించారు. త్రిగున్ ముఖ్యపాత్రలో నటించినున్న ఈ చిత్రంలో దీప్సిక కథానాయికగా నటించగా శ్రీకాంత్ భరత్, సురేష్ నాయుడు, పరుచూరి గోపాల కృష్ణ, శివకృష్ణ, అంజలి తదితరులు కీలకపాత్రలు పోషించారు. ఈ చిత్రం టీజర్ సెన్సేషనల్ డైరెక్టర్ ఆర్జీవి చేతుల మీదగా విడుదల కావడం జరిగింది. చిత్రం టీజర్ చూస్తుంటే ఎంతో కష్టపడి తీశారని, అలాగే యాక్టర్ త్రిగున్ కు 25వ చిత్రం కావడం విశేషమని ఆర్జీవి అన్నారు. అంతేకాక కోర్టు రూములో వచ్చే చిత్రాలు చాల తక్కువ అని, ఈ చిత్రం మంచి సక్సెస్ కావాలని తన కోరుకుంటున్నట్లు ఆర్జీవి అన్నారు. కాగా ఇప్పటికే ఈ చిత్రం టీజర్ ఏంతో ప్రేక్షక ఆదరణ పొందింది. 2021లో పవన్ కళ్యాణ్ వకీల్ సాబ్ తర్వాత కోర్టు నేపథ్యంలో మరో సినిమా ఇదే కావడం విశేషం. ఈ నెల 22వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం విడుదల కానుంది అని చిత్ర బృందం వెల్లడించింది.

### కొంకణ్ జానపద గొప్పతనమే
## 'కాంతార చాప్టర్ 1'



రిషభ్ శెట్టి లీడ్ రోల్ లో నటిస్తోన్న హైలీ యాంటిసిపేటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'కాంతార చాప్టర్ 1'. ఇండియన్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ 'కాంతార' సినిమాకు ప్రీక్వెల్‌గా ఈ సినిమా సిద్ధమవుతోంది. రిషభ్ స్వీయ దర్శకత్వంలో హొంబలే ఫిలిమ్స్ బ్యానర్‌పై విజయ్ కిరగందూర్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజాగా మేకర్స్ రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు. 2025 అక్టోబర్ 2న 'కాంతార చాప్టర్ 1'వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఇండియాలో దసరా బిగ్గెస్ట్ సీజన్. దేశవ్యాప్తంగా ప్రేక్ష కులు ఎదురుచూస్తున్న 'కాంతార చాప్టర్ 1' రిలీజ్ కు ఇది పర్ఫెక్ట్ టైమ్. రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ లో రిషభ్ శెట్టి ఫెరోషియస్ అవతార్ లో కనిపించారు. ఒక చేతిలో త్రిశూలం మరో చేతిలో గొడ్డలి పట్టుకొని లెజెండ్ గా కనిపించిన పోస్టర్ అదిరిపోయింది. హొంబాలే ఫిల్మ్స్ హై-క్యాలిబర్, బిగ్గెస్ట్ ప్రాజెక్ట్స్‌తో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. భార తీయ ప్రేక్షకులకు అద్భుతమైన మూవీస్ అందించాలనే విజన్‌తో సినిమాని నిర్మిస్తున్న నిర్మాణ హొంబాలే ఫిల్మ్స్ లో వచ్చిన కాంతార వరల్డ్ వైడ్ బిగ్గెస్ట్ హిట్ అయ్యింది. తెలుగులో ఈ సినిమా ప్రభంజనం సృష్టిం చింది. రిషభ్ శెట్టి ఈ చిత్రానికి గాను ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డ్ అందుకున్నారు. రిషబ్ శెట్టి తన పాత్ర కోసం ప్రత్యేకంగా సిద్ధమయ్యారు. కేరళ నుండి ఉద్భవించిన పురాతన యుద్ధ కళలలో ఒకటైన కలరిపయ ట్టులో రిషబ్ కఠినమైన శిక్షణ పొందారు.

## 'జీబ్రా' కమర్షియల్ ఎలిమెంట్స్ మాస్ డ్రామా

టాలెంటెడ్ హీరో సత్య దేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ హైలీ యాంటిసిపేటెడ్ మల్టీ స్టారర్ జీబ్రా. ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్ఎన్ రెడ్డి, ఎస్ పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్నారు. ప్రియా భవానీ శంకర్, జెన్నిఫర్ పిషినాటో హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ హ్యూజ్ క్రియేట్ చేశాయి. జీబ్రా నవంబర్ 22న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ ఈశ్వర్ కార్తీక్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.



జీబ్రా కథలో ఎక్సయిటింగ్ ఎలిమెంట్స్ ఏమిటి ?

జీబ్రా కొత్త వరల్డ్. కమర్షియల్ ఎలిమెంట్స్ తో పాటు ఆర్టిస్టిక్ ఎలిమెంట్స్ ని బ్లెండ్ చేయడం కొన్ని కథలకే కుదురుతుంది. జీబ్రాలో అది కుదిరింది. ఇందులో అన్ని ఎమోషన్స్ ఆర్గానిక్‌గా బ్లెండ్ అయ్యాయి. మాస్ ఎలి మెంట్స్, బ్యాంకింగ్ జోనర్, మనీ లాండరింగ్, కామెడీ, లవ్, ఫ్రెండ్షిప్, యాక్షన్ ఇవన్నీ బాగా బ్లెండ్ అయ్యాయి. సినిమా అద్భుతంగా వచ్చింది. నా దగ్గర వున్న స్టోరీ ఐడియాస్ కొత్త కాన్సెప్ట్‌తో వుంటాయి. ఒక కథ చేయాలంటే ముందు నేను కన్విన్స్ అవ్వాలి. బ్యాంకింగ్ వరల్డ్ లో కొన్ని మిస్టేక్స్ జరుగుతుంటాయి. అవి లైమ్ లైట్‌లో పెట్టి ఆడియన్స్‌కి చూపించాలనే ఆలోచన వచ్చింది. బ్యాంకింగ్, మనీ లాండరింగ్ ఇలా రెండు వరల్డ్స్ బ్లెండ్ చేసి ఈ కథ రాశాను. జీబ్రా స్క్రీన్ ప్లే ఇంటెల్జెంట్ గా వుంటుంది. కానీ రైటింగ్ సింపుల్ అండ్ బ్యూటీఫుల్ గా వుంటుంది. ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అవుతుంది.

జీబ్రా కథ విన్న తర్వాత సత్యదేవ్ రియాక్షన్ ఏమిటి ?

జీబ్రా బౌండ్ స్క్రిప్ట్ పంపించాను. ఆయన రెండు రోజుల్లో చదివేశారు. తర్వాత ఇద్దరం కలిశాం. కొన్ని డౌట్స్ అడిగారు. వాటికి అన్సర్ చెప్పగానే వెంటనే ఈ సినిమా చేద్దామని అన్నారు.

జీబ్రా టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి ?

ఫైనాన్సియల్ క్రైమ్ చుట్టూ వుండే కథ ఇది. బ్లాండ్ అండ్ వైట్ సూచించే యానిమల్ గా 'జీబ్రా' టైటిల్ ని పెట్టడం జరిగింది. కొన్ని ట్రూ ఇన్సిడెంట్స్ బేస్ చేసుకొని ఈ కథ రాశాను. జీబ్రా మాస్ డ్రామా. డిజిటల్ క్రైమ్ ని లైమ్ లో పెట్టి సినిమా చేయడం జరిగింది.

బ్యాంక్ క్రైమ్ మీద ఎలా పట్టుసాదించారు ?

నేను ఇంజనీర్ గ్రాడియేట్ ని. దాదాపు ముప్ఫై రెండు కంపెనీల్లో పని చేశాను. కానీ ఏదీ నచ్చలేదు.(నవ్వుతూ) నా లాస్ట్ జాబ్ బ్యాంక్ లో చేశాను. అప్పుడు అక్కడ జరిగే మిస్టేక్స్ ని గమనించాను. ఈ కథలో నా వ్యక్తిగత అనుభవాలు, క్యారెక్టరైజేన్స్ కూడా వున్నాయి. ఈ కథ ఒక కామన్ మ్యాన్ పాయింట్ అఫ్ వ్యూ నుంచి మొదలౌతుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044